
వాయిస్ ఆఫ్
# తెలంగాణ టీచర్

సంపుటి : 7 సంచిక : 9 తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార మాసపత్రిక సెప్టెంబర్ 2020 వెల: రూ . 15/-

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు



# REJECT
# NEP

**SAY NO TO
CENTRALISATION
COMMUNALISATION AND
COMMERCIALISATION OF INDIAN EDUCATION**

**SCHOOL TEACHERS' FEDERATION OF INDIA**

# రాష్ట్ర వ్యాప్త "సేవ్ ఇండియా" ఆందోళన దృశ్యాలు



హైదరాబాద్



నల్లగొండ


సూర్యాపేట


యాదాద్రిభువనగిరి



ఖమ్మం



మహబూబ్‌నగర్



వనపర్తి


జోగులాంబ గద్వాల



సంగారెడ్డి



సిద్దిపేట



కుమురంభీం ఆసిఫాబాద్


కరీంనగర్

# వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్

విద్యా విషయక మాసపత్రిక

సెప్టెంబర్ - 2020

సంపుటి - 07 సంచిక : 9



## సంపాదక వర్గం

పాపన్నగారి మాణిక్‌రెడ్డి
ప్రధాన సంపాదకులు

చావ రవి
ఎ. నర్సిరెడ్డి
డా॥ ఎ. విద్యాదేవి
జి.వందన
ఎస్.వి.రామకృష్ణ
యం. శ్రీధర్


లోపలి పేజీల్లో...


| | |
|---|---|
| జాతీయం - అంతర్జాతీయం........ | - 4 |
| ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం... | - 5 |
| జాతీయ విద్యావిధానము ముఖ్యాంశాలు..... | - 7 |
| ఇదంతా పాత చింతకాయ పచ్చడే.... | - 9 |
| ఆర్భాటానికి ఎక్కువ ఆచరణకు తక్కువ... | - 12 |
| జాతీయ విద్యావిధానము ఊహాజనితమే.... | - 15 |
| జాతీయ విద్యావిధానము దారెటు?..... | -17 |
| ప్రశ్నోత్తరాలు.... | -20 |
| ఎవర్రా నన్ను పొరుడిని కాదంది?.... | -21 |
| ఉద్యమవార్తలు....... | - 23 |
| ప్రభుత్వ ఉత్తర్వులు .... | - 30 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా : | రు. | 1300-00 |
| 5 సం॥ చందా : | రు. | 700-00 |
| సం॥ చందా : | రు. | 150-00 |

SBI Domalaguda Online
A/C No. 62414086738
IFSC Code : SBIN0021216



వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్
గగన్‌మహల్ రోడ్ నం. 7
దోమల్‌గూడ, హైదరాబాద్-29
MobileNo. : 9490300573
Website: www. tsutf.org
E-mail: ttvoice2014@gmail.com
utftelangana2014@gmail.com


## బోధనలో గూగుల్, ఆన్‌లైన్‌లు గురువుకు ప్రత్యామ్నాయం కావు.

ఉపాధ్యాయుడు గడచిన కాలాన్ని వర్తమానంతో అన్వయించి భవిష్యత్తుతో కలిపే వారధి. ఆచార్యుడు, గురువు ఏ పేరుతో పిలిచినా, ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యున్నతమైనదిగా భావించబడుతున్నది. బాలబాలికల స్వతంత్ర ఆలోచనలకు, సృజనాత్మక నైపుణ్యానికి పునాదులు వేసేది ఉపాధ్యాయుడే. బోధన కేవలం వృత్తిగా కాకుండా భావిపౌరుల భవిష్యత్‌నే తీర్చిదిద్దే కళగా, ఉపాధ్యాయుడిని రూపశిల్పిగా భావించే నేపథ్యం మూలంగానే జాతీయ, అంతర్జాతీయ ఉపాధ్యాయదినోత్సవాలు జరుపుకోబడుతున్నాయి. ప్రపంచ వ్యాప్త కరోనా విలయం మూలంగా ప్రతిష్టాత్మక ఉపాధ్యాయ దినోత్సవాలు సైతం ఈ ఏడాది సాధారణంగా జరుపుకోలేని పరిస్థితి. అంతేకాదు విశ్వవ్యాప్తంగా ఆరుమాసాలకు పైబడి పాఠశాలలు, కళాశాలలు మూతబడి విద్యారంగం కొత్త సవాళ్ళను ఎదుర్కొంటున్నది. ఒకవైపు విద్యాసంవత్సరం నష్టపోతామేమోననే ఆందోళనలు కలుగుతుండగా మరోవైపు ప్రత్యామ్నాయబోధన గురించిన ఆలోచనలు, చర్చలు ముందుకొచ్చినాయి. యునెస్కో ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ లాంటి సంస్థలు, విశ్లేషకులు నివేదికలు విడుదల చేస్తున్నారు. విద్యార్థికి తాను ఉన్న చోటనే ఆన్‌లైన్ లేదా డిజిటల్ సాధనాల ద్వారా బోధించే అంశం వైపు అందరిదృష్టి మళ్ళింది. ఆన్‌లైన్‌లో విద్యావ్యాపారంలో ఆరితేరిన సంస్థలు సైతం అంగీకరించే విషయమేమంటే ఇవేవీ ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయం కావని.

విద్యార్థికి ప్రపంచాన్ని అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంపొందింప చేయడంలో ఏ సాంకేతిక పరికరం ఉపాధ్యాయుడి స్థానాన్ని పూరించలేదు. అవసరమైన సామర్థ్యాన్ని ఉపయోగించే క్రమంలో మెళకువలు, నూతన ప్రపంచ వ్యాప్త విధానాలను అవలంబించేందుకు ఉపరికరిస్తాయనేది మాత్రం అంగీకరించే అంశం. విద్యార్థిలో సృజనాత్మకతను నింపడం, మానవతా విలువలు, జీవన నైపుణ్యాలను నేర్పేది తరగతిగది. ప్రణాళికలు ఎన్నున్నా బోధనా ప్రక్రియను ప్రభావితం చేసేది ఉపాధ్యాయుడు -విద్యార్థికి మధ్య ఉన్న మానసికబంధం. ఉపాధ్యాయుడి హావభావాలు, సంభాషణలు, సంబోధనా ప్రశంసలు తరగతి గదిలో మాత్రమే ద్యోదకమవుతాయి, తప్ప ఏ ఆన్‌లైన్‌లోనూ, డిజిటల్ విధానములోనూ సాధ్యం కాదు. సమాజాలు, సిద్ధాంతాలు, మారినా ఉపాధ్యాయునికి సమాజంతో ఉన్న సంబంధం, విద్యార్థి ఉపాధ్యాయ బాంధవ్యం శాశ్వతమైనవి. యుగాలు మారినా ఉపాధ్యాయుడి స్థానం శాశ్వతమైంది. ఆన్‌లైన్ అయినా గూగుల్ అయినా గురువుకు, అధ్యాపకుడికి ఆల్టర్‌నేటివ్ కాదనేది వాస్తవం. ఈ ప్రాధాన్యత కరోనా విలయంలో మరోసారి ఋజువైంది. కోవిడ్ కాలంలో వివిధ రంగాలు ఢక్కామొక్కీలతో యథాలాపంగా కార్యక్రమాలలో నిమగ్నమవుతున్నా విద్యారంగం మాత్రం చదువులు ఆన్‌లైన్‌లో అసాంతం పూర్తవుతాయా? అనే సందిగ్ధంలో నుంచి ఆలస్యంగా తేరుకోవడానికి కారణమిదే.

సామాజిక బాధ్యత కల్గిన ఉపాధ్యాయుడు అనధికార శాసనకర్త. తాను మారుతున్నకాలానికనుగుణంగా నూతన సాంకేతికనైపుణ్యాన్ని సైతం అందిపుచ్చుకోవాలి. నిరంతర అధ్యయన కారిగా విద్యార్థుల్నిసైతం జీవితకాల అభ్యాసకులుగా మార్చాలి. అందుకు ఉపాధ్యాయవర్గం ఆలోచనలకు రాజకీయ సంకల్పంతో కూడిన పాలకుల ప్రాధాన్యతతోడు కావాలి. విద్యారంగ, ఉపాధ్యాయవర్గ సమస్యలపై సాచివేతధోరణి మారాలి. ఎప్పటికప్పుడు సానుకూల ధోరణితో కూడిన పరిష్కారం అవసరం. ఆదిశగా సాగినపుడు విద్యారంగవికాసాన్ని ఆశించిన స్థాయిలో సాధించగలుగుతాం. ☯

## కోవిడ్ రక్షణకై చేయుత ఆస్ట్రేలియన్ ఎడ్యుకేషన్ యూనియన్

కోవిడ్ బారిని పడిన నిస్సహాయ దేశాలకు చేయూత నందించాలని ప్రతివ్యక్తి కోవిడ్ నుండి బయట పడినపుడే ప్రపంచం కోవిడ్ నుండి జయించినట్లుగా భావించాలని, ఆస్ట్రేలియన్ ఎడ్యుకేషన్ యూనియన్ (ఏ.ఈ.యు) పిలుపునిచ్చింది. గ్లోబల్ ఇన్స్టిట్యూట్స్ భాగస్వామ్యంతో, ప్రభుత్వేతర సంస్థలు, స్థానిక సంస్థల, వ్యక్తుల ఆర్థిక సహకారం తీసుకోవాలని ఆస్ట్రేలియన్ ప్రభుత్వాన్ని కోరింది. పిల్లలను కోవిడ్ నుండి రక్షించాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాలదేనని ప్రజలలో చైతన్యాన్ని తేవాలని ఏఈయు ఫెడరల్ సెక్రటరీ మరియు ఎడ్యుకేషనల్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సుసాన్ హోప్ గుడ్ చెప్పారు. కోవిడ్ బారిన పడిన నిస్సహాయులకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను బలపర్చాలని, అత్యవసర వైద్య ఏర్పాట్లు చేయాలని, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ భవిష్యత్‌పై భద్రత కల్పించాలని యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇప్పటివరకు 2.6 మిలియన్ పౌండ్స్ విలువైన కోవిడ్ రక్షణ సామాగ్రిని 23 దేశాలకు పంపింది. పసిఫిక్ దేశాలకు 100 మిలియన్ పౌండ్ల విలువైన సహకారాన్ని సాధారణ అవసరాల కోసం, 181 మిలియన్ పౌండ్లను ఇండో పసిఫిక్ దేశాలకు వ్యాక్సిన్ తయారీ తోడ్పాటుకై అందించింది.

## మహిళల ఉపాధిపై కరోనా దెబ్బ

ఆర్థిక మాంద్యానికి తోడు కరోనా మహమ్మారి దెబ్బకు వర్ధమాన దేశాల ఆర్థిక వ్యవస్థలన్నీ కుదేలయ్యాయి. నిరుద్యోగం విలయతాండవం చేస్తున్నది. అసంఘటిత రంగంలోని కార్మికులు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఈ మాంద్యానికి మొదట బలవుతున్నది మహిళలే అని( ఐ. ఎల్.ఓ) అంతర్జాతీయ కార్మిక సంఘం తెలిపింది. ఐ.ఎల్.ఓ 2020 నివేదిక ప్రకారం భారతదేశంలో 11.8 కోట్ల మంది సాధారణ కార్మికులు కాగా 24.6 కోట్ల మంది స్వయం ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. వీరిలో మహిళలే అధికంగా వున్నారు. ప్రపంచ బ్యాంకు నివేదిక 2019 ప్రకారం కార్మికశక్తి లో మహిళల ప్రాతినిధ్యం భూటాన్‌లో -58.3శాతం, నేపాల్- 81.6 చైనాలో 60.63, బంగ్లాదేశ్‌లో 36.14, మయన్మార్ - 47.54, శ్రీలంకలో 34.75 శాతం ఉ ండగా భారత్‌లో మాత్రం 23.41శాతానికి పరిమితమైంది. పాకిస్తాన్ లాంటి దేశాల్లో సైతం మహిళా కార్మిక శక్తి క్రమంగా పెరుగుతోందని నివేదిక తెలిపింది. లింగ అసమానతలు, మహిళల ఉపాధి సమస్య ప్రధానంగా ముందుకొచ్చిన పరిస్థితుల్లో కూడ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక ఉద్దీపన ప్యాకేజీ ఏ మాత్రం వీరిని ఆదుకోలేకపోయింది.

## వాషింగ్టన్ "కమిట్‌మెంట్ మార్చ్"లో వేలాది ఉపాధ్యాయులు

"మా మెడపై నుండి మీ మోకాళ్ళను తీయండి" పేరుతో వాషింగ్టన్ డిసిలో ఆగస్టు 28న జరిగిన "కమిట్‌మెంట్ మార్చ్" భారీప్రదర్శనలో వేలాది మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నల్లజాతీయుల పట్ల ఉన్న వర్ణ వివక్ష కి వ్యతిరేకంగా జరిగిన ఈ ప్రదర్శన అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ (ఏ.ఎఫ్.టి), కార్మిక, పౌరహక్కుల, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. జాత్యహంకారం, న్యాయ, పోలీసు చట్టాలలో మార్పులు, ఓటు హక్కు ప్రధాన డిమాండ్లుగా ప్రభుత్వం ముందుంచారు. పౌరహక్కుల నాయకుడు రెవరెండ్ అల్ షార్ప్టన్ మాట్లాడుతూ నేషనల్ యాక్షన్ నెట్వర్క్( ఎన్ఏఎన్) అనే సంస్థని జార్జ్ ఫ్రాయిడ్ అంత్యక్రియల ప్రదర్శనలో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్మిక ప్రదర్శనకి నాయకత్వం వహించిన యునైటెడ్ ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ (యు ఎఫ్ టీ) ప్రతినిధి బేయార్డ్ రసిన్ ప్రసంగిస్తూ 57 సంవత్సరాల క్రితం 1963లో ఇదే వాషింగ్టన్ డిసి ఎదురుగా ఉద్యోగాలు, స్వేచ్ఛ కోరుతూ ఉమ్మడిగా ఉద్యమించిన ఘటనలను గుర్తు చేస్తూ నాటి స్ఫూర్తితో ముందుకెళదామన్నారు.

## ప్రపంచ విద్యారంగం విలవిల

కోవిడ్ 19 ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా 160 పైగా దేశాల్లో పాఠశాలలు మూతపడ్డాయని 160 కోట్ల మందికి పైగా విద్యార్థులకు విద్యావకాశాలు దెబ్బతిన్నాయని ఐక్యరాజ్యసమితి చీఫ్ గుటెరస్ చెప్పారు. ఈ ప్రభావం వివిధ దేశాల్లోని విద్యార్థుల పై పడిందని, విద్యారంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నదని ఆయన అన్నారు. విద్యను కొనసాగించలేక 2.38 కోట్ల మంది పిల్లలు, యువత డ్రాప్ అవుట్ అయ్యే అవకాశం ఉందన్నారు. ఆరోగ్య, ఆర్థిక సంక్షోభాల వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని 'ఎడ్యుకేషన్-19' అనే అంశంపై ఆగస్ట్ 4 న జరిగిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన తెలిపారు. ప్రభుత్వాలు విశాల దృక్పథంతో అడుగులు వేయాల్సి ఉంటుందని, నాణ్యమైన విద్య కోసం చర్యలు చేపట్టాలని, రేడియో, టెలివిజన్, ఆన్లైన్ తరగతుల వల్ల తల్లిదండ్రుల పై ఒత్తిడి మరింత పెరిగిందని పేర్కొన్నారు. వికలాంగులు విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయని దీనిని నివారించేందుకు, సహాయ సహకారాలు అందించేందుకు ఐరాస సిద్ధంగా ఉందని తెలిపారు. కరోనా బారిన పడకుండా పిల్లల్ని చదివించుకునేందుకు ప్రపంచ దేశాలు కొత్తమార్గాలు వెతకాలని గుటెరస్ అభిప్రాయపడ్డారు.

# ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం ఆవిష్కరించబడునా?

అలుగుబెల్లి నర్సిరెడ్డి,
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

సెప్టెంబర్ 5 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవము. "దేశ భవిష్యత్తు తరగతిలో రూపొందించబడుతుంద"ని చెప్పిన డా॥ కొఠారి మాటలు అక్షర సత్యాలు. ఆ తరగతి గదిని ఏలేది ఉపాధ్యాయులే. దేశ భవిష్యత్తు నిర్ణాయక శక్తిమంతులు ఆ ఉపాధ్యాయులే. ఇది సార్వజనీనమైన వాస్తవము. బోధనలో ఉపయోగించుటకు ఎన్ని మాధ్యమాలు వచ్చినా, అవి అనుబంధకాలుగానే ఉపయోగపడుతాయి తప్ప, ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కావు. కోవిడ్ మహమ్మారి వ్యాపించిన పరిస్థితులలో విద్యను అందించడానికి ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయమున్నదా? అనే చర్చ కొంత పెరిగింది. 2020 సెప్టెంబర్ ఒకటిన టి.సాట్ విద్యా ఛానల్‌లో హైదరాబాదు నగరము గురించి ప్రసారం చేశారు. "హైదరాబాదులో అతిపెద్ద మెట్రోరైలు ప్రాజెక్ట్ నిర్మాణములో ఉన్నది. ఇప్పటికి నాగోల్ నుండి మియాపూర్ వరకు మెట్రో రైలు మార్గం పూర్తైనది. ఇంకనూ రెండు మార్గాలు పూర్తి కావాలని" ప్రసారమైంది. ఈ అంశాన్ని రెండు సంవత్సరాల క్రితం రికార్డు చేసినందున, తాజాగా మెట్రో మూడు మార్గాలు పూర్తైన అంశాన్ని ప్రసారం చేయలేకపోయారు. భౌతికంగా ఉపాధ్యాయులు బోధన చేస్తున్నప్పుడు, అప్పటికప్పుడు జరుగుచున్న అంశాలను పరిగణలోకి తీసుకొని విషయాన్ని తాజా పర్చుకుంటారు. అయినా, విద్య గరపటమంటే విషయాన్ని విద్యార్థులకు అందజేయటం మాత్రమే కాదు. అందుకే బోధనలో ముందుగా విద్యార్థుల్ని పాఠ్యాంశము నేర్చుకొనుటకు సమాయత్తం చేయాలి. విద్యార్థుల్ని సమాయత్తం చేయడమనేది ఒక అంశానికి ఒకే పద్ధతిలో ఉండదు. గణిత ఉపాధ్యాయులు సహజ సంఖ్యలు బోధించిన ప్రతిసారీ విద్యార్థులను సమాయత్తము చేసే పద్ధతి ఒకే రకంగా ఉండదు. ఒకే విషయ బోధనైనా విద్యార్థులు మారుతున్నప్పుడు సమాయత్తము చేసే పద్ధతి భిన్నంగా ఉంటుంది. భౌతికంగా తరగతి గదిలో ఉన్న పరిస్థితిని బట్టి బోధించే విధానము మారుతుంది. ఆన్‌లైన్ ద్వారా చేసే బోధనలో ఈ అవకాశముండదు. ఈ కరోనా కాలంలో రకరకాల పేర్లతో ఆన్‌లైన్ విద్యకు సంబంధించిన ఆప్‌లు ఉనికిలోకి వచ్చాయి. ఆన్‌లైన్ విద్యా వ్యాపారము కూడా బాగా వృద్ధి చెందుచున్నట్లు కన్పిస్తున్నది. ఈ ఆప్‌లు ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాగలవా? అంటే, కాలేవనే సమాధానమే వస్తుంది.

21వ శతాబ్దంలో ఐదవ వంతు పూర్తైన సందర్భములో ఉపాధ్యాయుల గురించి గతము, వర్తమానము, భవిష్యత్తు గురించి కొంత చర్చించాలనిపిస్తుంది. సమాజ పరిణామక్రమములో పాలనా వ్యవస్థలు ఏర్పడిన నాటి నుండి ఉపాధ్యాయులే విద్యనందించుటకు కేంద్రంగా ఉన్నారు. కానీ, ఉపాధ్యాయులు సర్వ స్వతంత్రులుగా ఉన్నట్లు కన్పించదు. భుక్తి కొరకు ఇతరులపై ఆధారపడి ఉన్నందున, భుక్తినిచ్చే వారి భావాలకనుగుణంగానే ఉపాధ్యాయులు పనిచేస్తూ వచ్చారు. భిన్నంగా వ్యవహరించిన సందర్భాలలో ఉపాధ్యాయులను మార్చుకున్నారు. క్రీస్తు పూర్వము మరియు క్రీస్తు శకము మొదటి శతాబ్దాలలో ఉపాధ్యాయులు మరియు పాలకవర్గము ఒకటిగానే కొనసాగిన కాలమైనందున ఈ రెండు వర్గాల మధ్య వైరుధ్యాలు చరిత్రలో కన్పించుటలేవు. భూస్వామ్య వ్యవస్థ (రాచరికము) కొనసాగినంతకాలము ఉపాధ్యాయ వర్గము, పాలకవర్గము ఒకటిగానే లేదా ఉమ్మడి లక్ష్యాలతోనే పనిచేశారు. ఆ వర్గ ప్రయోజనాలకు అవసరమైనటువంటి మరియు అవసరమైన వారికి మాత్రమే విద్యను అందించారు. చాణక్యుడు - చంద్రగుప్తుడు -మౌర్యసామ్రాజ్యము -చరిత్రలో కన్పించే వాస్తవాలు. పాలకవర్గము పరిధి దాటి ఉపాధ్యాయులు చదువు చెప్పిన సంఘటనలు చాలా తక్కువ. ఆంగ్లేయుల వలస పాలన మొదలైన తర్వాతనే ఉపాధ్యాయులు కొంత మేరకు స్వతంత్ర ఆలోచన చేయగలిగారు. ఆ కోవలోనే జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలేలను చూడవచ్చును. పాలకవర్గ స్వభావము అంటే ఆంగ్లేయ పాలన పెట్టుబడిదారీ వ్యవస్థకు ప్రతినిధులైనందున మార్పుకు అవకాశము కలిగింది. స్థానిక భూస్వామ్య లక్షణము పూలే దంపతులకు ప్రతిబంధకంగా మారింది. పూలే దంపతులు భుక్తి కొరకు ఉపాధ్యాయ వృత్తిపై ఆధారపడలేదు. ప్రగతిశీలంగా ముందుకు కదలగలిగారు. పెట్టుబడిదారి పాలకవర్గము అందరికీ చదువు చెప్పాలనే లక్ష్యాలను పెట్టుకొన్నప్పటికీ చాలా పరిమితులతోనే విద్యనందించారు. 1917లో రష్యాలో విప్లవం విజయవంతమైన తర్వాత, సోవియట్ యూనియన్‌లో విద్యలో సమూలమైన మార్పులతో, సార్వత్రిక విద్య అమలు చేసిన తర్వాతనే పెట్టుబడిదారి దేశాలలో కూడా విద్యలో మార్పు సంభవించింది. సోషలిస్టు వ్యవస్థ ద్వారానే నిజమైన ఉపాధ్యాయ వర్గము ఆవిష్కరించబడింది. తద్వారానే ఉపాధ్యాయులకు గుర్తింపు లభించింది. ఆ కాలంలోనే మన దేశంలో స్వాతంత్ర్యోద్యమము కొనసాగుచున్నందున, విద్యారంగము, ఉపాధ్యాయులు కూడా

స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాలలో భాగమైనాయి. ఆంగ్లేయుల ప్రత్యక్ష పాలనలో గల మలబారు (కేరళ రాష్ట్రము) ప్రాంతములో స్వాతంత్ర్యోద్యమ కాలములోనే ఉపాధ్యాయులు సమ్మెచేశారు. మద్రాసు రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతములో 1944లో ఎలిమెంటరీ టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేశారు. నిజాం సంస్థానములో రాజుగారే ఉపాధ్యాయ సంఘము ఏర్పాటుకు ప్రోత్సాహం అందించారు. రాజు సంఘము ఏర్పాటుకు ప్రోత్సాహము అందించటమేమిటి? అనే సందేహము కలుగుతుంది. అప్పటికే ' ఆంధ్ర మహాసభ ' ఏర్పడి కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఉపాధ్యాయ వర్గము ఆంధ్ర మహాసభ వైపు ఆకర్షితులు కారాదనేది నిజాం రాజు ఆలోచన. కానీ, తదనంతరము ఆంధ్రమహాసభకు అనుకూలంగానే "నిజాం స్టేట్ ఉపాధ్యాయ సంఘము" పనిచేసింది.

ఏకాలంలోనైనా ఉపాధ్యాయ వర్గము అభ్యుదయ వర్గంగానే ఉన్నది. పాలకవర్గము ఉపాధ్యాయ వర్గాన్ని తమ చెప్పుచేతల్లోనే ఉంచుకోవాలని చూస్తుంది. స్వాతంత్ర్యానంతరము దేశంలో అందరికీ చదువు చెప్పాలనే రాజ్యాంగ లక్ష్యం ప్రకారం కొత్త బడులు ప్రారంభించి, ఉపాధ్యాయులను నియామకము చేసింది. ఆచరణలో భూస్వామ్య లక్షణాలు బలంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలలో 70వ దశకము వరకు చదువులు కొనసాగనివ్వలేదు. కొందరు ఉపాధ్యాయులు భూస్వాములను ఒప్పించి చదువు చెప్పారు. ఇంకొందరు భూస్వాములతోనే కాలక్షేపము చేశారు. మెజారిటీ ఉపాధ్యాయులు అభ్యుదయ ఉద్యమాలలో భాగస్వాములైనారు. సమాజంలో ఉపాధ్యాయుల గౌరవాన్ని ఇనుమడింపజేశారు. ప్రజలతో ఉపాధ్యాయులు మమేకమైన తీరును గమనించిన ప్రముఖ రచయిత ఒలివర్ గోల్డ్ స్మిత్ రాసిన "దవిలేజ్ స్కూల్ మాస్టర్" గేయంలో మనకది గోచరిస్తుంది. సమాజానికి ఉపాధ్యాయులు ఎన్ని విధాలుగా సేవ చేస్తారో, చేయగలరో ఆ గేయం స్పష్టం చేసింది. 50 వ దశకం నుండి 90 వ దశకం వరకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల నుండి యూనివర్సిటీ ఉపాధ్యాయుల వరకు పెద్ద ఎత్తున అభ్యుదయ, ప్రగతిశీల ఉద్యమాలలో పాల్గొన్నారు. ప్రజల సంక్షేమం కొరకు తమ వంతు కృషిసల్పారు. ఆ క్రమములోనే తమ ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుకున్నారు.

1991 నుండి నూతన ఆర్థిక విధానాలు ప్రారంభించిన తర్వాత విద్యారంగములో కూడా పెద్ద ఎత్తున ప్రైవేటీకరణ ప్రారంభమైంది. ఉపాధ్యాయుని ప్రాశస్త్యాన్ని మసక బార్చారు. ప్రైవేటు విద్యా సంస్థలో ఎంత గొప్పగా ఉపాధ్యాయులు బోధన చేసినప్పటికీ వారి పేరు బయటికి రాదు. ఆ సంస్థ పేరు మాత్రమే బయటికి వస్తుంది. ఉపాధ్యాయుల సేవల ద్వారా ప్రైవేటు విద్యా సంస్థలు పెద్ద ఎత్తున సంపాదిస్తున్నప్పటికీ, ఉపాధ్యాయుల జీవితాలు మాత్రము అంతంత మాత్రంగానే ఉంటున్నవి. రెండవ వైపు ప్రభుత్వ సంస్థలలో తాత్కాలిక ఉపాధ్యాయుల నియామకాల పేరిట కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, గెస్ట్ ఉపాధ్యాయులు, పార్ట్‌టైం ఉపాధ్యాయులు, విద్యావాలంటీర్లు ఇన్ని రకాల పేర్లతో నియామకాలు చేస్తున్నారు. విద్యా సంస్థల్లోని స్టాఫ్ రూమ్‌లో ఉపాధ్యాయులు/అధ్యాపకులు సమానస్థాయి అనుభవించలేని దుస్థితి నెలకొన్నది. ఈ పరిస్థితులలో రెగ్యులర్ వారు సిపిఎస్ రద్దు, పిఆర్‌సి అమలు గురించి మాట్లాడుతారు. కాంట్రాక్ట్ వారు సమాన పనికి సమాన వేతనము ఇవ్వాలని, గెస్టు, పార్ట్ టైం, విద్యావాలంటీర్లు మాత్రము ఇచ్చే పారితోషికము పన్నెండు నెలలకు ఇవ్వాలనే దగ్గరనే ఆగిపోవలసి వస్తుంది. ఇక ప్రైవేటులోనైతే యాజమాన్య దయాదాక్షిణ్యముపై మాత్రమే ఉపాధ్యాయుల జీవితాలు ఆధారపడి వున్నాయి.

ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 5 గురుపూజోత్సవము వచ్చి పోతూనే వుంటుంది. ప్రభుత్వ గురుపూజోత్సవములో ఉపాధ్యాయులుగా గుర్తించబడేవారెందరు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో బోధన చేసే వారందరూ ఉపాధ్యాయులే కదా! కానీ, కొందరిని మాత్రమే పరిగణలోకి తీసుకొని ఉత్తమ ఉపాధ్యాయులని సన్మానము చేయుట సమంజసమేనా? ఇక కోవిడ్ మహమ్మారి వ్యాపించిన తరుణంలో ' ఆన్‌లైన్ విద్య ' అత్యవసరమైంది. ఆన్‌లైన్ విద్యా వ్యాపారము చాలా వేగంగా విస్తరిస్తున్నది. ఆన్‌లైన్ విద్యనందించే రకరకాల సంస్థలు ప్రింటు ఎలక్ట్రానిక్ మీడియాలు పెద్ద ఎత్తున ప్రకటనలు జారీ చేస్తున్నాయి. ఉపాధ్యాయునికి ప్రత్యామ్నాయం లేదనేది నిగ్గుతేలిన వాస్తవం. ఆన్‌లైన్ విద్యకు కూడా ఆధారం ఉపాధ్యాయులే. కానీ, విద్యార్థితో ప్రత్యక్ష సంబంధముండదు.

ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య ప్రత్యక్ష సంబంధాల ద్వారానే విద్యలో నాణ్యత పెరుగుతుంది. విద్యార్థులు రాటుదేలుతారు. చదువంటే సబ్జెక్ట్ కాంటెంటు మాత్రమే కాదు. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయ, విద్యార్థి ప్రత్యక్ష సంబంధము ద్వారా అనేక అంశాలు జోడించబడుతాయి." No-Teacher-No-Education," "ఉస్తాద్ నహీ–తాలీం నహీ," "ఉపాధ్యాయుడుంటేనే – చదువుకొనసాగుతుంది." అనే నినాదాల నడుమ నేటి ఉపాధ్యాయులు దిశానిర్దేశము చేసుకోవాలి. బోధనలో ఉన్న ఉపాధ్యాయులందరి గరిష్ఠ ఐక్యత ద్వారా మాత్రమే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించబడుతాయి. విద్యారంగము ప్రగతి పథంలో పయనించగలుగుతుంది. ☯

# జాతీయవిద్యావిధానము-2020: ముఖ్యాంశాలు

యంఎకె. దత్, కన్వీనర్
టియస్‌యుటిఎఫ్
అకడమిక్ విభాగం

*(జాతీయ విద్యావిధానం-2020 కేంద్ర మంత్రి మండలి 29 జులై 2020న ఆమోదించింది. అమలులోకి వచ్చినట్లు ప్రకటిస్తూ 'జాతీయ పాఠ్యప్రణాళిక చట్రం (నేషనల్ కరిక్యులమ్ ఫ్రేంవర్క్)-2021' 'ప్రోగాం ఆఫ్ యాక్షన్'ల రూపకల్పనకు దేశంలోని అందరు (ప్రభుత్వ, ప్రైవేట్) ఉపాధ్యాయులు తమ అనుభవాల నుండి సూచనలు ఇవ్వాలని సుదీర్ఘ (102 ప్రశ్నలు) ప్రశ్నావళి రూపొందించి వెబ్‌సైట్‌లో పెట్టి అభిప్రాయాలు, సూచనలు కేంద్ర విద్యాశాఖ కోరింది. ఈ నేపథ్యంలో జాతీయ విద్యావిధానం-2020లోని ముఖ్య అంశాలను ప్రాథమికంగా పాఠశాల విద్యకు సంబంధించిన అంశాలను ఉపాధ్యాయులకు అందించాలని టియస్‌యుటిఎఫ్ నిర్ణయించింది. ఈ సంచికనుండి యన్ఈపి-2020 ముఖ్యాంశాలు ధారవాహికంగా ప్రచురించబడతాయి- సంపాదకవర్గం.)*

&&&

జాతీయ విద్యావిధానం-2020 విధాన పత్రం 4 భాగాలుగా విభజింప బడింది. (1) పాఠశాల విద్య (2) ఉన్నత విద్య (3) ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిన అంశాలు (4) పాలసీ అమలు. పాఠశాల విద్యను 8 అంశాలుగా విభజించారు. అవి (1) ప్రారంభ బాల్య సంరక్షణ మరియు విద్య (ECCE)-ది ఫౌండేషన్ ఆఫ్ లెర్నింగ్ (2) ప్రాథమిక స్థాయి భాష మరియు గణితము An urgent & Necessary Prerequisite to learning (3) డ్రాపౌట్స్ తగ్గించుట మరియు అన్ని స్థాయిలలో సార్వత్రిక విద్యను అందుబాటులోకి తీసుకురావటం (4) పాఠశాలల్లో విద్యాప్రణాళిక మరియు బోధనా శాస్త్రం (5) ఉపాధ్యాయులు అభ్యసనము సంపూర్ణమైన, సమగ్రమైన, ఆనందించేదిగా, ఆకర్షనీయంగా ఉండాలి. (6) సమానత్వ మరియు సమ్మిళిత విద్య అందరికీ విద్య (7) స్కూలు కాంప్లెక్సులు/క్లస్టర్ల ద్వారా సమర్థవంతమైన వనరుల పంపిణీ మరియు సమర్థవంతమైన పాలన (8) పాఠశాల విద్య-ప్రామాణికాలు, గుర్తింపు.

**1. ప్రారంభ బాల్య సంరక్షణ మరియు విద్య (ECCE)**

సాంఘికంగా-ఆర్థికంగా వెనుకబడిన జిల్లాలకు ప్రాధాన్యతనిస్తూ దేశవ్యాప్తంగా ECCEను దశలవారీగా అందరికీ అందుబాటులో తెస్తారు. దీనికొరకు యన్‌సిఈఆర్‌టి బాల్యారంభదశ విద్య పాఠ్యప్రణాళిక బోధనా చట్రాన్ని (**NCCF ECCE**) రూపొందిస్తుంది. బాల్యారంభ విద్య (1) స్వతంత్ర అంగన్‌వాడీలు (2) ప్రాథమిక పాఠశాలలతో కలిసి ఉన్న అంగన్వాడీలు (3) ప్రాథమిక పాఠశాలల్లో కలిసి ఉండి, 5-6సం॥ బాలబాలికలకు బోధిస్తున్న ప్రీప్రైమరీ స్కూళ్ళు/సెక్షన్లు (4) ప్రీ-స్కూల్సులో నూ అందిస్తారు. ఈసిసిఈ బోధనలో ప్రత్యేక శిక్షణ పొందిన వర్కర్లు/టీచర్లను నియమిస్తారు. అంగన్వాడీలను ప్రాథమిక పాఠశాలలుగా మార్చటానికి కృషి చేస్తారు. అంగన్‌వాడీలను స్కూలు కాంప్లెక్సు/ క్లస్టర్లలో విలీనం చేస్తారు. మధ్యాహ్నభోజన పథకం ప్రాథమిక పాఠశాలల్లోని ప్రిపరేటరీ తరగతులకు విస్తృత పరుస్తారు. ప్రస్తుత అంగన్‌వాడీ వర్కర్లు/ ఉపాధ్యాయులకు యన్‌సిఈఆర్‌టి అభివృద్ధి చేసిన పాఠ్య/బోధనా చట్రానికి అనుగుణంగా ఒక క్రమమైన ప్రయత్నం ద్వారా శిక్షణ ఇస్తారు. కాల క్రమేణా బాల్య సంరక్షణ మరియు విద్యకోసం వృత్తి పరమైన అర్హతలుగల ఉపాధ్యాయుల కేడర్లను రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధం చేస్తాయి. గిరిజన ప్రాబల్యం ఉన్న ప్రాంతాలలో ఆశ్రమ పాఠశాలల్లో కూడ ఈసిసిఈ ప్రవేశపెట్టబడుతుంది. ఈసిసిఈ అమలు మానవ వనరులు, మహిళలు మరియు శిశు సంరక్షణ, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమము మరియు గిరిజన సంక్షేమం మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తాయి. దీని కొరకు ప్రత్యేక ఉమ్మడి టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయబడుతుంది.

**2. ప్రాథమిక స్థాయి భాష మరియు గణితము:**

దేశంలో ప్రాథమిక స్థాయి భాష మరియు గణితంలో మౌలిక నైపుణ్యాలైన చదవటం, పాఠ్యాంశం అవగాహన చేసుకోవటం, కూడికలు, తీసివేతలు చెయ్యటంలో వెనుక బడి ఉన్న 5 కోట్ల మంది పిల్లలకు 2025 నాటికి ప్రాథమిక పాఠశాలల్లో సార్వత్రికంగా ప్రాథమిక స్థాయి భాష మరియు గణితము సాధించటానికి మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ "National Mission on Foundational Literacy and Numeracy"ఏర్పాటు చేస్తుంది. దీనికోసం వీలైనంత త్వరగా ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేస్తారు. దీనిలో వెనుకబడినప్రాంతాలు, విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి అధికంగా ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యత నిస్తారు. ప్రతి పాఠశాలలోని విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి 30.1 గాను, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు అధికంగా ఉన్నచోట 25:1గాను ఉంటుంది.

భాష మరియు గణితముపై ఉత్తమ నాణ్యతగల వనరులతో ప్రత్యేక విభాగం **''DIKSHA''** అందరికీ అందుబాటులోకి తీసుకురా బడుతుంది. ఉపాధ్యాయులకు

సహకరించటానికి **Peer Tutoring** (విద్యార్థులు తోటి విద్యార్థులకు బోధించటం), స్థానికంగా ఉన్న లేదా బయటనుండి శిక్షణ పొందిన వలెంటీర్లను ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములను చేస్తారు.

పాఠశాల వ్యవస్థలో మంచి శిక్షణ పొందిన సామాజిక కార్యకర్తలు, కౌన్సిలర్లు, సమాజము ప్రమేయంతో తేలికపాటి పౌష్టిక బ్రేక్‌ఫాస్ట్ ఇస్తారు. పాఠశాల విద్యార్థులందరికీ క్రమంతప్పకుండా ఆరోగ్య పరీక్షలు ముఖంగా 100% రోగ నిరోధకత కోసం నిర్వహించబడతాయి. ఆరోగ్య కార్డులు జారీ చేయబడతాయి.

**3. డ్రాపౌట్ రేటును తగ్గించటం మరియు అన్ని స్థాయిల్లో సార్వత్రిక విద్యను అందుబాటులోకి తేవటం:**

"సమగ్రశిక్ష" వంటి కార్యక్రమాలు మరియు విద్యాహక్కుచట్టం వలన ఈ మధ్యకాలంలో ప్రాథమిక విద్యలో సార్వత్రిక నమోదు గణనీయంగా పెరిగింది. అయితే తర్వాత తరగతుల్లో పిల్లలను బడిలో నిలబెట్టటం సమస్యగా ఉంది. ఇది 8వ తరగతి తర్వాత మరింత ఎక్కువగా ఉంది. 2017-18లో **NSSO** నిర్వహించిన 75వ గృహ సర్వేప్రకారం దేశంలో 3.22 కోట్ల 6-17 సంవత్సరాల వయసుగల పిల్లలు బడిబయట ఉన్నారు. వీరందరినీ తిరిగి ప్రధాన స్రవంతిలోకి తీసుకువచ్చి 2030 నాటికి ప్రీస్కూలు నుండి సెకండరీ స్థాయివరకూ 100% **GER**సాధించాలి. దీనికొరకు రెండు రకాల కార్యక్రమాలు చేపట్టబడతారు.

(ఎ) పాఠశాలల్లో మంచి మౌలిక వసతులు,సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చి అన్ని స్థాయిలలో (స్టేజి) శిక్షణ పొందిన రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించటంతో పాటు ప్రభుత్వ పాఠశాలల విశ్వసనీయతను పునరుద్ధరించటానికి ప్రస్తుతం ఉన్న పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయటం, లేదా విస్తృతం చేయాలి. పాఠశాలలు లేని ప్రాంతాల్లో అదనంగా నాణ్యమైన పాఠశాలలను ప్రారంభించాలి. సురక్షితమైన ఆచరణాత్మకమైన ప్రయాణ సౌకర్యాలను హాస్టళ్ళను సమకూర్చటం ద్వారా పిల్లలందరూ ముఖ్యంగా ఆడపిల్లలు నాణ్యమైన పాఠశాలల్లో చేరి తగినస్థాయిలో విద్య నేర్చుకొనే అవకాశం కల్పించాలి. వలస కార్మికుల పిల్లలు, వివిధ పరిస్థితుల కారణంగా డ్రాపౌట్ అవుతున్న ఇతర పిల్లలను తిరిగి ప్రధాన స్రవంతి విద్యలోకి తీసుకురావటానికి పౌరసమాజ సహకారంతో ప్రత్యామ్నాయ మరియు వినూత్న విద్యాకేంద్రాలను ఏర్పాటు చేస్తారు.

(బి) పాఠశాలలు/స్కూలు కాంప్లెక్సులను అనుసంధానింపబడిన కౌన్సిలర్లు లేదా శిక్షణ పొందిన సామాజిక కార్యకర్తలు మరియు టీచర్లు రెగ్యులర్‌గా పిల్లలు, వారి తల్లిదండ్రులను కలిసి (గ్రామాల్లో తిరిగి) బడి ఈడు గల పిల్లలందరూ పాఠశాలకు హాజరై చదువుకొనేటట్లు చూడాలి. అధిక డ్రాపౌట్లు ఉన్న ప్రాంతాల్లో పాఠ్యాంశాలను ఆకర్షణీయంగా బోధించటానికి, ఉపయుక్తంగా మార్చటానికి స్థానిక భాషాపరిజ్ఞానంగల ఉపాధ్యాయులు పని చేసేందుకు ప్రోత్సాహకాలు కల్పించాలి.

విద్యార్థులందరి అభ్యసన అవసరాలను తీర్చటానికి, సామాజికంగా, ఆర్థికంగా వెనుక బడిన సమూహాలకు (యస్ఈడిజి) ప్రత్యేకప్రాధాన్యత నిస్తూ నియంత, అనియత విద్యావిధానాలను విస్తృతపరచాలి. పాఠశాలలకు హాజరుకాలేని వారికి **State Open Schools** విస్తరించి బలోపేతం చేస్తారు. ఈ పాఠశాలలు 3,5,8 తరగతులకు సమానమైన ఏ,బి,సి స్థాయి, 10, 12 తరగతుల సమానమైన సెకండరీ స్థాయికి విద్యను, వృత్తి విద్యాకోర్సులను అందిస్తాయి. ప్రాంతీయ భాషల్లో ఈ కార్యక్రమాలు అందించటానికి రాష్ట్ర ఓపెన్ స్కూల్సును ఏర్పాటు చేయటానికి , ప్రస్తుతం ఉన్న వాటిని బలోపేతం చేయటానికి రాష్ట్రాలను ప్రోత్సహిస్తారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు,మరియు ప్రభుత్వేతర ధార్మిక సంస్థలు పాఠశాలలు స్థాపించటానికి, జనాభాను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ విధానాలను అనుమతించటానికి అవకాశం కల్పిస్తూ నిబంధనలను సరళీకృతం చేస్తారు. పాఠశాల స్థాపించటానికి కల్పించాల్సిన సౌకర్యాలు, బోధన (**Inputs**) కన్నా ఉత్పాదకతకు (**Out puts** ) అభ్యసనానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. ప్రభుత్వం-ధార్మిక సంస్థల భాగస్వామ్యంలో పాఠశాలల నిర్వహణకు నమూనాలను ప్రోత్సహించవచ్చు.

సమాజము, పూర్వ విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని పాఠశాలల్లో అభ్యసనాన్ని పెంపొందించే ప్రయత్నాలు చెయ్యాలి. వీరు ప్రతి ఒకరూ ఒక విద్యార్థికి బోధించటం, అక్షరాశ్యత పెంపొందించటం, అదనపు తరగతులు నిర్వహించటం ఉపాధ్యాయులకు బోధనలో సహకారము, మార్గదర్శకం అందించటం వంటి కార్యక్రమాలు చేస్తారు. దీనికొరకు సీనియర్ సిటిజన్సు, పాఠశాల పూర్వవిద్యార్థులు, స్థానిక సంఘాల సభ్యుల సహకారం తీసుకోవాలి. వారి డేటా బేస్ తయారు చేయాలి.

# ఇదంతా పాత చింతకాయ పచ్చడే

ప్రొ॥ కృష్ణకుమార్
NCERT మాజీ డైరెక్టర్

**నూ**తన విద్యావిధానం (ఎన్ఇపి) కోవిడ్–19 పర్యవసానాలను గుర్తించినట్టు లేదు. ప్రస్తుత పరిస్థితిలో ఈ పత్రాన్ని అమలు జరపడం సాధ్యపడుతుందంటారా?

అదే ఆశ్చర్యంగా ఉంది. ఒకటి, రెండు చోట్ల యథాలాపంగా "మహమ్మారి" అన్న పదాన్ని వాడారే తప్ప కోవిడ్–19 వలన ఉత్పన్నమైన వాస్తవ పరిస్థితులు, సవాళ్ళు ఈ పత్రంలో ఎక్కడా చర్చకు రాలేదు. పలు అంతర్జాతీయ సంస్థలు విద్యారంగం పైన, విద్యార్థుల పైన రాబోయే సంవత్సరాల్లో కోవిడ్–19 ప్రభావం ఏవిధంగా పడనుందో తెలియజేస్తూ ఇచ్చిన సూచనలను ఈ పత్రం పట్టించుకోలేదు. కోవిడ్–19 ప్రభావం వలన విద్యా సంస్థలను నూతన పరిస్థితులకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరించాల్సి ఉంటుంది. అందుకు అదనంగా ఆర్థిక వనరులు కూడా అవసరం.

ఈ పత్రం జిడిపి లో 6 శాతం కేటాయింపు గురించి చెప్పింది. ఇది ఎప్పుడూ చెప్తున్నదే. అసలు జిడిపియే తగ్గిపోతున్నదని ఒక పక్క అంచనా వేస్తూ మళ్ళీ అందులో 6 శాతం విద్యకు కేటాయించాలి అంటే విద్యకు కేటాయింపులు తగ్గుతాయనే కదా దానర్థం? నిజానికి ఈ సంక్షోభం వలన కలిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి ప్రత్యేకంగా అదనపు కేటాయింపులుండాలి. ఉదాహరణకు మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకోండి. స్కూళ్ళలో వండిన భోజనాన్ని ఈ కాలంలో పిల్లలకు అందించలేకపోతున్నారు. దానికి బదులు ధాన్యాన్ని, లేదా డబ్బును పంపిణీ చేశారు. ఈ విధంగా పిల్లలకు పౌష్టికాహారం అందకుండా దీర్ఘకాలం ఆకలితో ఉండడం వలన వివిధ వయస్సులలో వారి ఆరోగ్యాలపై ఎటువంటి దుష్ప్రభావాలు పడతాయో అంచనావేసి దానిని సరిచేయడానికి అవసరమైన కార్యక్రమాన్ని రూపొందించాలి. చిన్న పిల్లల స్థాయి నుంచి కౌమార దశలో ఉన్నవారి దాకా ఎటువంటి హానికర ప్రభావాలు ఉంటాయో ఇప్పటికిప్పుడే ఎవరూ చెప్పగలిగిన పరిస్థితి లేదు. పిల్లలతోబాటు వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. కొన్ని చేతివృత్తుల కుటుంబాలను పరిశీలించినప్పుడు వారు ఈ కోవిడ్ సంక్షోభాన్ని తట్టుకుని బైటపడగలరా, తమ వృత్తులను కాపాడుకోగలరా అనే సందేహాలు వస్తున్నాయి. అటువంటి కుటుంబాల లోని పిల్లల చదువులు కూడా ఆగిపోయే ప్రమాదం ఉంటుంది. అందువలన ఈ సంక్షోభం కలిగించే పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. వాటిని మదింపు చేసి విద్యారంగాన్ని పరిరక్షించడానికి అవసరమైనఅదనపు నిధులను కేటాయించాల్సి వుంటుంది.

3 నుంచి 6 సంవత్సరాల మధ్య పిల్లలకు ఎన్ఇపి ఒక కొత్త చట్రం రూపొందించింది. ఇది ఏమేరకు ఆచరణలో సాధ్యపడుతుంది? విద్యా హక్కు చట్టానికి ఇది అతిక్రమణ కాదా? ఇది చాలా ఆందోళన కలిగించే విషయం. విద్యా హక్కు చట్టం ప్రాధాన్యతను ఈ పత్రం గుర్తించినట్టు లేదు. ఒక దశాబ్దం క్రితం అది చట్టంగా వచ్చినప్పుడు ఆ స్ఫూర్తితో ప్రాథమిక స్థాయి విద్యను బలోపేతం చేయడానికి ప్రయత్నం జరిగింది. ప్రాథమిక దశలో పిల్లలు బోధనాపరంగా తప్పనిసరిగా నేర్చుకోవలసిన అంశాలతోబాటు వారి మానసిక ఎదుగుదలకు అవసరమైన శిక్షణను శాస్త్రీయ పద్ధతిలో రూపొందించింది. ఈ దిశగా సాధిస్తున్న అభివృద్ధి కాస్తా ఇప్పుడు మరొక దొంతర ప్రవేశ పెట్టడంతో దెబ్బతినే ప్రమాదం ఉంది. ప్రాథమిక దశ లోని మొదటి రెండు సంవత్సరాలను మూడేళ్ళ నర్సరీ తో కలగలుపుతున్నారు. దీనివలన ఇప్పుడు నర్సరీ స్థాయి కూడా తప్పనిసరి (ఫార్మల్) చదువులో భాగం అవుతుంది. ఇలా తప్పనిసరి చేయడం దురదృష్టకరం. ప్రైవేటు రంగంలో ఇప్పటికే ఈ పద్ధతి అమలులో ఉంది.

ఇక దీనికి సంబంధించిన వ్యవస్థాపరమైన ఏర్పాట్లు కూడా సమస్యే. ఎన్ఇపి అటు అంగన్వాడీలను, ఇటు నర్సరీలను ఒకే గాటన కట్టేసింది. అంగన్వాడీ అనేది ఒక చిన్నపిల్లల సంరక్షణ వ్యవస్థ. ఆ అంగన్వాడీలు ఇప్పటికే తమను ఉద్యోగులుగా గుర్తించాలని, గౌరవప్రదమైన, సహేతుకమైన వేతనాలు చెల్లించాలని పోరాడుతున్నారు. ఈ కొత్త 5 ప్లస్ 3 పద్ధతిలో వారికి కొత్త వేతనాలు ప్రవేశపెట్టనున్నారో లేదో ఎన్ఇపి స్పష్టం చేయలేదు. ఈ అంగన్వాడీలుగాక లక్షల సంఖ్యలో ప్రైవేటు నర్సరీలు నడుస్తున్నాయి. వీటిలో ఎటువంటి గుర్తింపూ లేని టీచర్లు పని చేస్తున్నారు. వారంతా చాలా పెద్దఎత్తున దోపిడీకి గురవుతున్నారు. ఎన్ఇపి ఈ కొత్త పద్ధతికి తగినట్టు బోధనాంశాలను రూపొందించనున్నట్టు తెలిపింది. అయితే కేవలం బోధనాంశాలను ఖరారు చేసినంత మాత్రాన ఈ కొత్త పద్ధతి సృష్టించే గందరగోళం సర్దుబాటు కాదు. ఇదికాక ఈ ఎన్ఇపి పూర్వం ఉండిన అనియత విద్యాబోధన పద్ధతిని తిరిగి ముందుకు

తెచ్చింది. ఈ పద్ధతిలో పిల్లలకు స్థానిక వలంటీర్లు శిక్షణ ఇస్తారు. బోధనాంశాలూ పరిమితం చేయబడతాయి. పర్యవసానంగా విద్యా ప్రమాణాలు దెబ్బ తింటాయి. బోధనాంశాలను పరిమితం చేయాలనే భావన కడుపేద తరగతులవారినే ఎక్కువగా దెబ్బ తీస్తుంది. అంకెల పరిజ్ఞానం, అక్షరజ్ఞానం ఉంటే చాలుననే పాత భావనకు ఇది దారితీస్తుంది. విద్యా హక్కు చట్టం ఇటువంటి కాలంచెల్లిన భావనలకు ముగింపు పలికి స్పష్టమైన ప్రమాణాలతో పిల్లల సమగ్ర వికాసానికి దోహదపడే కొలబద్దలను రూపొందించింది. అవి అందరు పిల్లలకూ వర్తించేలా చేసింది. ఇప్పుడీ ఎన్ఇపి చూస్తుంటే ఆ ఆశ నెరవేరేలా లేదు. ప్రస్తుతం విద్యా హక్కు చట్టం మరో సవాలుని కూడా ఎదుర్కుంటోంది. పదుల లక్షల సంఖ్యలో వలస కార్మికుల పిల్లలు తమ తల్లిదండ్రులతోబాటు ఈ వేసవిలో తమ స్వగ్రామాలకు తరలిపోయారు. ఇన్నాళ్ళూ వారు వేరువేరు ప్రాంతాల్లో, వేరువేరు మాధ్యమాల్లో చదువుకుంటూ వచ్చారు. ఇప్పుడు వారిని స్థానిక పాఠశాలల్లో చేర్పించే ప్రయత్నాలకు ప్రభుత్వం చొరవ చూపకపోతే వారిలో చాలామంది చదువుకు దూరమౌతారు. వారి బోధనా మాధ్యమం సమస్యకు కూడా ప్రభుత్వం పరిష్కారం చూపాలి. వారి తల్లిదండ్రులు జీవనోపాధి కోసం తంటాలు పడుతూండడంతో పిల్లల చదువు కొనసాగడం ప్రశ్నార్థకం అవుతుంది. వారిలో చాలామంది బాలకార్మికులుగా అవతారాలు ఎత్తే ప్రమాదం ఉంది. ఇటువంటి ముఖ్యమైన సమస్యలను ఎన్ఇపి పట్టించుకోకపోవడం నిరాశ కలిగిస్తోంది. ప్రత్యేకించి ఉత్తర భారతంలో విద్యా హక్కు అమలు సమస్యాత్మకంగా మారింది. తల్లిదండ్రులు ఎక్కువ ఫీజులు చెల్లించగలిగే పరిస్థితి లేదు. తక్కువ ఫీజులతో ప్రైవేటు స్కూళ్ళు నడవడం సాధ్యం కావడం లేదు. ప్రభుత్వం కొత్త స్కూళ్ళు తెరవడంలేదు. ఇప్పుడు మరింత ఎక్కువ మందికి ఉపాధి పోవడంతో ఈ సమస్య ఇంకా జటిలం అయింది. ఈ అంశాలన్నీ ఎన్ఇపి పట్టించుకోలేదు.

ఇంతవరకూ వృత్తి విద్యా శిక్షణ 11వ తరగతి నుండి చేపడుతున్నారు. ఇప్పుడు ఎన్ఇపి 6వ తరగతి నుండే వృత్తి విద్య గరపాలని ప్రతిపాదిస్తోంది కదా!

విద్యా హక్కు చట్టం అందరికీ 8 సంవత్సరాల చదువును తప్పనిసరి చేసింది. బోధనాంశాలలో భాష, గణితం మాత్రమే కాకుండా సైన్సు, ఆరోగ్యం, సామాజిక అంశాలు కూడా భాగంగా ఉన్నాయి. కాని ఎన్ఇపి నైపుణ్య ప్రధాన అనుభవం అప్పర్ ప్రైమరీ స్థాయి నుండి ఉండాలని నిర్దేశిస్తోంది. విద్యార్జనతోబాటు నైపుణ్యం కూడా పొందడమనేది కొత్త భావన ఏమీ కాదు. అయితే కొఠారి కమిషన్ నుండి ఇప్పటిదాకా రూపొందిన విధాన పత్రాలు వృత్తి నైపుణ్య శిక్షణ పొందే ముందు ఒక స్థాయి వరకు అన్ని సామాజిక తరగతుల పిల్లలకూ సమగ్రంగా విద్య గరపాలని, అంతవరకూ వృత్తి నైపుణ్య శిక్షణను వాయిదా వేయాలని సూచించాయి.

మన దేశ సామాజిక వ్యవస్థలో ఉన్న సామాజిక అంతరాలు, కొన్ని తరగతుల ఆధిపత్యం కొనసాగడం...విజ్ఞానం వేరు, నైపుణ్యం వేరు అన్న పరిస్థితికి కారణమైనాయి. ఇది మన కుల వ్యవస్థ చట్రంలో ఒక భాగంగా ఉంది. కులవ్యవస్థ ప్రభావాన్ని విస్మరించడం వలన ఏ ప్రయోజనమూ ఉండదు. ఇప్పుడు 6వ తరగతి నుండీ వృత్తి విద్య గరపడం అనేది మొదలైతే అది తిరిగి కొన్ని సామాజిక తరగతులు విద్యా వ్యవస్థ మీద ఆధిపత్యాన్ని తిరిగి చెలాయించడానికే దారితీస్తుంది. అసలే నిరుద్యోగం చాలా తీవ్రంగా ఉంది. సాంప్రదాయ వృత్తులన్నింటికీ మనుగడ ప్రశ్నార్థకమైంది. ఈ పరిస్థితిలో అనాలోచితంగా కొత్త టెక్నాలజీని చేసట్టడం వలన నిజానికి అనేకులు నైపుణ్య రహితంగా తయారౌతారు.

ఇన్నాళ్ళుగా రూపకల్పన దశలో ఉండిన ఎన్ఇపి రేకెత్తించిన ఆశలను అది రూపుదాల్చిన తర్వాత నెరవేర్చిందా? 1990 దశకం నుండీ విద్యా ప్రణాళికా రూపకర్తలకు అటు సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని సాధించాల్సిన కర్తవ్యాన్ని, ఇటు ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించడాన్ని సమన్వయం చేయాల్సిన అవసరం వచ్చింది. దీని పర్యవసానాలు చాలా తీవ్రంగా, ప్రాంతం ప్రాంతానికీ వేరువేరుగాఉన్నాయి. క్రమంగా విద్యా మార్కెట్టు అస్తవ్యస్తంగా మారింది. ఇప్పుడీ ఎన్ఇపి కూడా అటు ప్రభుత్వ పెట్టుబడిని, ఇటు ప్రైవేటు పెట్టుబడిని ఏవిధంగా సమన్వయం చేయాలా అన్న ధోరణితోనే ఉంది. ఇందులో ఉదాత్తమైన కోరికలు, సుదూర లక్ష్యాలు తప్ప చేజారిపోతున్న వాస్తవ పరిస్థితులను గుర్తించి తీవ్రమైన సంస్కరణల ద్వారా చక్కదిద్దే ప్రయత్నమేదీ లేదు.

కేంద్ర-రాష్ట్ర సంబంధాలు విద్యా రంగంలో చాలా ఒత్తిడికి గురవుతున్నాయి. ఉమ్మడి జాబితాలో విద్య ఉన్నప్పటికీ అంతకంతకూ కేంద్రీకరణ పెరిగి ఆయా రాష్ట్రాల ప్రత్యేకతలను, ప్రత్యేక అవసరాలను పట్టించుకోకపోవడమే ఇందుకు కారణం. ఇప్పుడు ఎన్ఇపి ఆ ఘర్షణను మరింత పెంచుతోంది. త్రిభాషా సూత్రాన్ని మళ్ళీ ముందుకు తెచ్చింది. ఇప్పుడున్న పరీక్షా విధానం ఆయా ప్రాంతాల ప్రత్యేకతలతో నిమిత్తం లేకుండా, సామాజిక

అంతరాలను పట్టించుకోకుండా కేవలం మెరిట్ మాత్రమే కొలబద్ద అన్నట్టు నడుస్తోంది. బోధనా విధానంలో తీసుకురావలసిన లనేక మార్పులకు ఈ పద్ధతి అవరోధంగా ఉంది. చాలా రాష్ట్రాలు దీని పర్యవసానంగా వెనక బడుతున్నాయి. అయినా ఎన్ఇపి ఆ విధానాన్నే కొనసాగించాలని ప్రతిపాదించింది. బోధ నాంశాలను మరింత పరిమితం చేయడానికి ఎన్ఇపి మొగ్గు చూపుతోంది. ఇప్పుడు కోవిడ్-19 పేరుతో సిలబస్ ను కుదిస్తున్నారు. ఆ తర్వాత కూడా సామర్థ్యం పెరగాలంటే సిలబస్ తగ్గాలన్న ఎన్ఇపి విధానం కొనసాగుతుంది. ఇటువంటివి విద్యా రంగ నాణ్యతను దెబ్బతీస్తాయి.

డిగ్రీ, పి.జి కోర్సుల మధ్యలో చదువు ఆపేసిన వారికి సర్టిఫికెట్లు, డిప్లమాలు ఇవ్వడం అనే ప్రతిపాదన, ఎం.ఫిల్ రద్దు వంటివి సృజనాత్మకమైన కొత్త చర్యలు అని కొందరంటున్నారు. తద్వారా డ్రాపౌట్లు బాగా తగ్గుతాయంటున్నారు. కాని వాస్తవానికి డ్రాపౌట్లు మరింత పెరిగే ప్రమాదం లేదా?

ఎన్ఇపి ఒకవైపు సర్దుబాటుకు వీలుండే విధానం కావాలంటోంది. ఎంచుకునే వీలు విద్యార్థులకు ఉండాలంటోంది. అవసరమైతే మధ్యలో మానుకొనేందుకు కూడా అవకాశం ఉండాలంటోంది. అటువంటప్పుడు రిసెర్చి ప్రోగ్రాం నుండి మధ్యలో తప్పుకునేవారికిచ్చే ఎం.ఫిల్ ను ఎందుకు రద్దు చేయాలంటోందో నాకు ఆశ్చర్యంగా ఉంది. ఇక డిగ్రీ విషయంలో ఎన్ఇపి అమెరికా నమూనాను ఎక్కువగా స్వీకరిస్తోంది. ఇంతకుముందు చాలా కాలం బ్రిటిష్ నమూనాను అనుసరించాం. ఇప్పుడు దాని స్థానంలో అమెరికన్ నమూనాను తీసుకురావాలని ప్రయత్నించడం అంత ఉపయోగపడదు. గతంలో ఢిల్లీ యూనివర్సిటీలో అనుభవం చూస్తే ఇది ఇప్పటికే విఫలమైన ప్రయోగం. దానినే ఇప్పుడు దేశం మొత్తానికి వర్తింపజేయాలనుకోవడం వెనుక ఔచిత్యమేమీ కనపడదు. స్పెషల్ ఎడ్యుకేషన్ జోన్లు, పాఠశాల నాణ్యతను అంచనా వేసి గుర్తింపునిచ్చే యంత్రాంగం, సమగ్రాభివృద్ధి కోసం విజ్ఞానాన్ని సమీక్షించి విశ్లేషించడం (పారఖ్), నేషనల్ కరిక్యులర్ అండ్ పెడగాగికల్ ఫ్రేంవర్క్ ఫర్ ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిపిఎఫ్ఇసిసిఇ)-ఇలా కొన్ని కొత్త వ్యవస్థలను ఎన్ఇపి ప్రతిపాదిస్తోంది. ఇప్పటికే ఉన్న వివిధ వ్యవస్థలతో ఇవి అనుసంధానం చేసుకోగలవా?

ఇటువంటి నియంత్రణా వ్యవస్థలు తీసుకురావడం అనేది ఒక ధోరణిగా కొంతకాలం నుండీ ఉంది. మన విద్యా వ్యవస్థ ఎదుర్కుంటున్న సమస్యల తీవ్రతను ఇవి సూచిస్తాయి. చారిత్రికంగా రూపొందిన మన విద్యా వ్యవస్థ ఏ మార్పునైనా తొందరగా స్వీకరించదు, ప్రతిఘటిస్తుంది. 19వ శతాబ్దంలో విద్యావ్యవస్థ రూపొందిన నాటి నుండీ అయా ప్రాంతాల వైవిధ్యానికి, ఆకాంక్షలకు అనుగుణంగా పరిణామం చెందుతూ వచ్చింది. ఆ తర్వాత ఒక కేంద్రీకృత చట్రాన్ని తీసుకువచ్చారు. ఈ రెండింటి మధ్య తలెత్తే ఘర్షణను నివారించడం అనేది విధానంలో ఒక కీలకాంశంగా ఉంది.


ప్రైవేటు విద్య రంగంలోకి వచ్చాక ప్రమాణాల పాటింపు కోసం అధికార యంత్రాంగం ముందుకొచ్చింది. ఈ యంత్రాంగం ఎంత సమర్థవంతంగా వ్యవహరించగలుగుతోందనేది ప్రశ్న. కాపిటేషన్ ఫీజు మొదలు ఏకీకృత ప్రవేశ పరీక్షల వరకు పలు సందర్భాలలో ఈ యంత్రాంగం బలహీనతలు బైటపడ్డాయి. ప్రొఫెషనల్ విద్యకు సంబంధించి పెరిగిపోతున్న అవినీతి జాడ్యం గురించి న్యాయ వ్యవస్థ పలు మార్లు ఆవేదనతో వ్యాఖ్యలు చేసింది. ఇప్పుడు ఎన్ఇపి ఆ దిశ లోనే మరికొన్ని వ్యవస్థలను తోడు చేస్తోంది. ఇందులో కొత్తదనం ఏమీ కనిపించడంలేదు. ఒక వైపు స్వదేశీ వనరులను వినియోగించుకోవాలని చెప్తూ మరోవైపు విదేశీ యూనివర్సిటీలను అనుమతించడం వింతగా ఉంది. ఇవి మన నియంత్రణకు అంత తేలికగా లోబడవు. బహుశా ప్రభుత్వ వ్యవస్థ సామాజిక న్యాయం సంగతి చూసుకోడానికి, ప్రైవేటు రంగం లాభాలు పోగేసుకోడానికి వీలుగా పని విభజన చేసుకున్నట్టు ఈ ఎన్ఇపి ని చూస్తే భావించాల్సి వస్తుంది.

ఇక ఉన్నత విద్య చూస్తే కేంద్ర ప్రభుత్వానికి జవాబుదారీగా ఉండే గవర్నింగ్ బోర్డుకు అధిక ప్రాధాన్యతనిచ్చారు. యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి గురించి పెద్దగా పట్టించుకున్నట్టు లేదు. టీచర్ల గురించి ప్రస్తావించడమే తప్ప వారి సమస్యలను పట్టించుకున్నట్టు కనపడదు. ఉన్నత విద్యా రంగంలో అధ్యాపకుల పోస్టులు చాలా భర్తీ కాకుండా ఉన్నాయి. వాటిని నింపకపోగా అడ్‌హక్ నియామకాలు చేశారు. పర్యవసానంగా బోధనా రంగం లోకి ప్రవేశించకుండా చాలామంది సామర్థ్యం కలవారు దూరంగా ఉన్నారు. ఎన్ఇపి ఈ సమస్యకు ఎటువంటి పరిష్కారమూ చూపలేదు. ప్రైవేటు సంస్థల్లో చాలా భాగం నిర్దేశించిన వేతనాలను చెల్లించడం లేదు. ప్రభుత్వ కళాశాలలు నిరంతరం సిబ్బంది కొరతతో బాధ పడుతున్నాయి. బోధనతో బాటు పరిశోధనలు కూడా బాగా దెబ్బ తిన్నాయి. బైట ప్రపంచానికి ఇవేమీ కనిపించవు.

# ఆర్భాటానికి ఎక్కువ ఆచరణకు తక్కువ

నాగటి నారాయణ
విద్యావిశ్లేషకులు

**నూ**తన జాతీయ విద్యా విధానం 2020 జులై 29 నుండి అమల్లోకి వచ్చింది. 73 ఏళ్ల స్వతంత్ర పరిపాలనలో వచ్చిన మూడవ విద్యా విధానం యిది. మొదటి విద్యా విధానం 1968 లో, రెండవది 1986 (1992 లో మోడిఫై చేయబడింది) లో వచ్చిన విషయం తెలిసిందే. ఈ మూడో విధానం తయారు కావడానికి ఆరు సంవత్సరాలు పట్టింది. ఇద్దరు చైర్మన్ లు (టి.ఎస్.ఆర్. సుబ్రహ్మణ్యం, కస్తూరిరంగన్) మరియు ముగ్గురు కేంద్ర విద్యా మంత్రులు పని చేశారు. 33 థీమ్స్ పైన పంచాయితీ నుండి పార్లమెంట్ దాకా అభిప్రాయాలు, 2.27 లక్షల సూచనలు, 484 పేజీల విస్తార నివేదిక, 54 పేజీల డ్రాఫ్ట్ పాలసీ, 66 పేజీల అప్రూవ్డ్ పాలసీగా ఫైనల్ అయింది. అంత ఎక్కువ సమయం, తీవ్రమైన కసరత్తుతో పాటు ఎన్నో మల్లగుల్లాలు పడుతూ వచ్చినందున గొప్పగా వుందా చప్పగా వుందా అనే ఆసక్తి సహజం.




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దగ్గర నుండి కేంద్ర మంత్రులు, ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పెద్దలు, ఫిక్కీ వంటి పారిశ్రామిక ప్రతినిధులు, విశ్వవిద్యాలయాల ఉప కులపతులు మరియు అధికార పార్టీ భక్తగణం నూతన విద్యా విధానాన్ని ప్రమోట్ చేస్తున్న ప్రచార ఆర్భాటం చూస్తుంటే ఆశ్చర్యం గొలుపుతుంది. 34 సంవత్సరాల తర్వాత రివైజ్ అయిన ఈ విధానంతో దేశ విద్యారంగం రూపురేఖలు మారిపోయి అప్రతిహతంగా పురోగమిస్తుందని, 21వ శతాబ్దపు నైపుణ్యాలను అందుకుంటుందని కమిటీ చైర్మన్ డాక్టర్ క్రిష్ణస్వామి కస్తూరిరంగన్ చెప్పారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన సరికొత్త విద్యా విధానంతో విద్యార్థులు ఒకవైపు భారతీయ సంస్కృతి మూలాలతో మమేకం అవుతారని, మరోవైపు ప్రపంచ పౌరులుగా ఎదుగుతారని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రశంసించారు. తాజా విధానంతో విద్యారంగంలో భారీ మార్పులు సంభవిస్తాయని, భారతీయ విద్య పూర్వ వైభవం పునరుద్ధరించ బడుతుందని కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేష్ పోఖ్రియాల్ 'నిశాంక్' చెప్పుకొచ్చారు. కానీ, విధాన పత్రంలోని విషయాలను లోతుగా పరిశీలిస్తే సానుకూల అంశాల కంటే ప్రతికూల అంశాలే ఎక్కువ వున్నట్లు మరియు చాలా విషయాలు అమలు జరిగే అవకాశమే లేదని తెలుస్తోంది.

**ప్రీప్రైమరీ: పాలసీలో స్కూల్ ఎడ్యుకేషన్, ప్రాక్టీసులో అంగన్వాడీల్లో**

3-8 సంవత్సరాల ఎదిగే లేత వయసు ఎంతో విలువైనదని, 85% మెదడు వికశించేది ఆ వయసులోనని, ఆ దశలో పిల్లల శారీరక, భావోద్వేగ అభివృద్ధికి ఇచ్చే తర్ఫీదు భవిష్యత్ విద్యాభివృద్ధికి మరియు జీవిత సాఫల్యానికి తోడ్పడుతుంది అనే విషయాన్ని విధానపరంగా అంగీకరించడం జరిగింది. కానీ దానిని అమలు చేసే విషయంలో మసిపూసి మారేడు కాయను చేసింది. 3-18 సంవత్సరాల వయసు పిల్లలకు పాఠశాల విద్యను విస్తరించినట్లుగా ప్రకటించి, ఆచరణలో మాత్రం 3-6 సంవత్సరాల వయసు బాలలను అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉంచాలని చెప్పింది. కాకపోతే అంగన్వాడీ కేంద్రాలు పాఠశాలల సమీపంలో ఉండాలని సూచించింది. ప్రీప్రైమరీ టీచర్ ట్రైనింగ్ పొందిన వారిని ప్రత్యేకంగా ఉపాధ్యాయులుగా నియమించకుండా అంగన్వాడీ వర్కర్సుకే స్వల్పకాలిక శిక్షణ యిచ్చి శిశువిద్య చెప్పించాలని సలహా యిచ్చింది. దానితో అంగన్వాడీ కేంద్రాల్లో వుండే బడుగు బలహీన వర్గాల బాలలకు పౌష్టికాహారం పేరుతో ఎప్పటి లాగే ఇంత బువ్వ దక్కుతుందే తప్ప శిశు విద్య అందే అవకాశం లేదు. అభ్యసన సామర్థ్యాలలో ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల వెనుకబాటుతనంకు శిశు విద్య లేకపోవడం ముఖ్యమైన కారణం. ఆ బలహీనతను అధిగమించే అవకాశం నూతన విధానంలో లేదు. 3, 5, 8 తరగతులకు వార్షిక పరీక్షలు పెట్టి ఫెయిలైన విద్యార్థులను డిటైన్ చేసే పద్ధతి వలన నష్టపోయే వారిలో అత్యధికులు ప్రభుత్వ పాఠశాలల్లోని పేద కుటుంబాల పిల్లలే అనే విషయం తెలిసిందే. సిలబస్ భారం, సాంఘిక సాంస్కృతిక వెనుకబాటుతనం వలన బడిలో చెప్పే చదువుతోనే చాలామంది పాస్ కాలేరు. ఇంట్లో తల్లిదండ్రుల సపోర్ట్ ఉండాలి, లేదా ట్యూషన్స్ చెప్పించాలి. అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులకు అవసరమైన అదనపు తర్ఫీదును పాఠశాలలోనే ఇవ్వకుండా పరీక్షల పేరుతో డిటైన్ చేయడం బడుగు బిడ్డల చదువును బలి చేయడమే కాగలదు.

**మీడియం విషయంలో చేతులెత్తేసిన విధానం**

సాధ్యమైన మేరకు 5వ తరగతి వరకు, యింకా 8వ తరగతి దాకా ఆపైన కూడా ఇంటిభాష/మాతృభాష/స్థానిక భాష/ప్రాంతీయ భాష లో చదువు చెప్పాలని పేరా 4.11 లో చెప్పబడింది. దాని ప్రకారం ఏ మీడియంలో విద్యాబోధన కావాలనేది ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మరియు విద్యార్థులు (తల్లిదండ్రులు) నిర్ణయించుకోవాల్సిందే. ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారు, భాషాభిమాన సంఘాలు ప్రచారం చేస్తున్న మాతృభాషలో విద్యాబోధన విషయం మాండేటరీ కాదని ఈ విధానం వదిలేసింది. అందువలన ప్రైవేట్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం, ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం కొనసాగే అసమాన పరిస్థితే కొనసాగుతుంది. తెలుగు మీడియం గానీ ఇంగ్లీష్ మీడియం గానీ ఏ మేరకు సాధ్యమనేది రాష్ట్ర ప్రభుత్వాలు లేదా ప్రైవేట్ యాజమాన్యాలు నిర్ణయించుకోవాల్సిందే. ప్రస్తుతం ఇంగ్లీష్ మీడియం కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో నిరభ్యంతరంగా కొనసాగించుకోవచ్చు. పేరెంట్స్ కోరిక మేరకు ఎన్ని పాఠశాలల్లో అయినా ఇంగ్లీష్ మీడియం పెట్టవచ్చు. తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియంను సమాంతర మీడియాగా కూడా నడపుకోవచ్చు.

**హిందీ పట్ల మౌనం, ఇంగ్లీష్ పట్ల అసహనం**

పేరా 4.13 లో త్రిభాషా సూత్రం కొనసాగుతుంది అని చెప్పారు. కానీ యథాతథంగా కాదు. మొదటి భాష, రెండవ భాష ఏవి కావాలో రాష్ట్రాలు లేదా విద్యార్థుల యిష్టం. కానీ మూడవ భాషగా సంస్కృత భాషను నేర్పాలి. ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ నేపథ్యంలో భాష అవసరం పెరుగుతున్న తరుణంలో ఇంగ్లీష్ భాషను విస్మరించడం మాత్రం దుస్సాహసమే కాగలదు. కాగా, అతి తక్కువ మందికి సంబంధిన సంస్కృత భాషను దేశంలోని అన్ని పాఠశాలల్లోనూ బోధించాలని (పేరా 4.17) నిర్ణయించడం అత్యంత అప్రజాస్వామికం, నియంతృత్వం. 2011 సెన్సెస్ డేటా ప్రకారం దేశవ్యాప్తంగా సంస్కృత భాషలో మాట్లాడేవారు 24,821 (0.00198%) మంది మాత్రమే. అంతటి మైనార్టీ భాషను విద్యార్థులు అందరూ ఎందుకు నేర్చుకోవాలి? అది కమ్యూనికేటివ్ లాంగ్వేజ్ కాదు, ఉద్యోగాల సాధనకు తోడ్పడేదీ కాదు.

**ఒకేషనల్, మల్టిడిసిప్లైన్, డిటెన్షన్ విధానం**

ఆరవ తరగతి నుండి ఒకేషనల్ కోర్సులకు మరియు తొమ్మిదో తరగతి నుండి మల్టిడిసిప్లైన్ (బహుళ సబ్జెక్టులు) కోర్సులకు అవకాశం కల్పించాలని మరియు కరిక్యులర్–కోకరిక్యులర్ – ఎక్స్ట్రా కరిక్యులర్ సబ్జెక్టులు అన్నింటినీ సమానంగా పరిగణించాలని చెప్పడం ఈ విధానంలోని మరో కొత్తదనం. ఆటలు,పాటలు, సంగీతం, సాహిత్యం, నాట్యం, శిల్పం, చిత్ర లేఖనం, పప్పెట్రీ, బొమ్మల తయారీ మున్నగు వాటితో పాటు 64 లలిత కళలను కూడా నేర్చుకోవచ్చు. సైన్స్ – సాహిత్యం – భారత నాట్యం – యోగా కాంబినేషన్ మరియు మ్యాస్ – క్రికెట్ – ఫ్యాషన్ డిజైన్ – ఎలక్ట్రీషియన్ కాంబినేషన్ వంటివి కూడా ఎంచులోవచ్చు. సదరు మల్టిడిసిప్లైన్ కోర్సులు కేంద్రీయ విద్యాలయాల్లోనే సరిగా అమలు కావడం లేదు. అందుకే ఆ పాఠాలు చెప్పేందుకు ఆయా రంగాల్లో అనుభవం గలవారిని పార్ట్ టైమ్ టీచర్లుగా వినియోగించాలని చెప్పారు. ఇక 3, 5, 8 తరగతులకు వార్షిక పరీక్షలు పెట్టి డిటెన్షన్ విధానాన్ని పాటించాలి. డిటెన్షన్ విధానానికి బలయ్యేది ప్రభుత్వ పాఠశాలల్లోని బడుగు బలహీన వర్గాల విద్యార్థులే అనేది తెలిసిందే. తొమ్మిదో తరగతి నుండి సెమిస్టర్ సిస్టమ్ పెట్టాలని, ప్రతి ఏటా రెండు సార్లు పరీక్షలు పెట్టాలని కూడా వుంది.

**ఉపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్సులు**

పాఠశాల విద్యలో క్వాలిటీ లేకపోవడానికి ప్రధాన కారణం క్వాలిటీ టీచర్స్ లేకపోవడమే అనే ప్రచారాన్ని ఈ పాలసీ మేకర్స్ బలంగా నమ్మినట్టు వున్నారు. అందుకే టీచర్ ఎడ్యుకేషన్, నియామకాలు, ప్రమోషన్లు గురించి చాలా ఎక్కువగా చెప్పారు. నాలుగు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీఈడీ కోర్సు చేసిన వారే టీచర్ జాబుకి అర్హులని నిర్ణయించారు. దానితో పాటు టెట్ క్వాలిఫై కావాలి, క్లాస్ రూమ్ డిమానుస్ట్రేషనులో మరియు ఇంటర్వ్యూలో కూడా నెగ్గితేనే ఉపాధ్యాయ ఉద్యోగానికి సెలెక్ట్ కాగలరు. డిస్ట్రిక్ట్ లెవెల్లో రిక్రూట్మెంట్, కాంప్లెక్స్ లెవెల్ కి డిప్లాయిమెంట్. జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయి స్కూల్ కాంప్లెక్సుకి కేటయించబడిన ఉపాధ్యాయుల సర్వీసులను వినియోగించే అధికారం కాంప్లెక్స్ ప్రిన్సిపాలుదే. ప్రత్యేక కారణాలున్న వారికి పరిమిత బదిలీలు తప్ప సాధారణ బదిలీలు వుండవు. కాంప్లెక్స్ హెడ్, సిఆర్పీ హెడ్, బిఆర్పీ హెడ్ వంటి పరిమితమైన వర్టికల్ ప్రమోషన్స్ తప్ప హారిజెంటల్ ప్రమోషన్స్ వుండవు. 5+3+3+4 స్కూల్ స్ట్రక్చరులో ఏ లెవల్లోని ఉపాధ్యాయులకైనా ఒకే విద్యార్హతలు వుండాలని చెప్పడం వలన ఒక లెవెల్ నుండి యింకో లెవెల్ కి మొబిలిటీ అవకాశాలు కూడా లేకపోవచ్చు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ వారికి రాయితీలు, రిజర్వేషన్లు గురించి ఏమీ లేదు. పాఠశాల విద్య పరిపాలనలో స్కూల్ కాంప్లెక్స్ ప్రైమరీ యూనిటుగా ఉంటుంది. కాంప్లెక్సులోని 12/15 పాఠశాలలకు గల సదుపాయాలు, సాధనాలు, సాంకేతిక పరికరాలు, ఉపాధ్యాయులను అవసమైన పాఠశాలలకు షేర్ చేసుకోవాల్సి వుంటుంది.

**ఉన్నత విద్యలోనూ భారీ మార్పులే!**

ఉన్నత విద్యా సంస్థలను కుదించడం, ఆన్లైన్ అభ్యసనను విస్తరించడం, డిగ్రీ కోర్సులను 4/5 సంవత్సరాలకు పెంచడం, మల్టిపుల్ ఎగ్జిట్ ఎంట్రీ విధానం, ఎం.ఫిల్ విధానాన్ని రద్దు చేయడం వంటి భారీ మార్పులే జరుగుతాయి. ఉన్నత విద్యలో స్థూల నమోదు అనేక దేశాలకంటే చాలా తక్కువగా (26.3% మాత్రమే) వున్నదని విచారం వ్యక్తం చేసి దానిని 2035 నాటికి 50% కి పెంచాలనే లక్ష్యం నిర్ణయించబడింది. కానీ ప్రతిపాదించిన రీస్ట్రక్చర్ మరియు కార్యాచరణ మాత్రం అందుకు పూర్తి విరుద్ధంగా వుంది. దేశవ్యాప్తంగా ఇప్పుడున్న 40 వేలు పైగా ఉన్నత విద్యా సంస్థల్లో అత్యధికం సరైన నాణ్యతా ప్రమాణాలు లేనివని, అందువలన వాటిని కుదించాలని/మూసివేయాలని ముసాయిదా విధాన పత్రంలోనే గట్టిగా చెప్పింది. అందుకనుగుణంగానే, మూడు వేల మంది పైగా విద్యార్థులతో

మల్టిడిసిప్లినరీ కోర్సులతో నడిచే యూనివర్సిటీ లేదా అటానమస్ డిగ్రీ గ్రాంటింగ్ కాలేజి జిల్లాకి ఒకటున్నా చాలని, అవి ప్రైవేట్ రంగంలో అయినా ఫర్వాలేదని చెప్పడం జరిగింది. అవకాశం (అధిక ఫీజులు చెల్లించగల స్తోమతు) ఉన్నవారు క్యాంపసులో చదువుకోవచ్చు, లేనివారు ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్ (ఒడిఎల్) మరియు ఆన్లైన్ ద్వారా నేర్చుకోవాలని చెప్పింది. దాని ప్రకారం క్యాంపస్ విద్య పేద, మధ్య తరగతి కుటుంబాలు అందుకోలేనంత ఖరీదవుతుంది. క్యాంపస్ విద్యే ఉన్నత విద్యగా మరియు ఓపెన్ డిస్టెన్స్ లెర్నింగ్ విద్య ఉత్తుత్తి విద్యగా మారిపోతుంది. స్కాలర్షిప్స్ అనే మాట వున్నా అవి కొద్దిమంది ప్రతిభ గలవారికే తప్ప అందరికి అందేవి కావు.

మూడేళ్ళ డిగ్రీ కోర్సులు 2030 తర్వాత 4/5 సంవత్సరాల కోర్సులుగా మారతాయి. కంటిన్యూగా అన్ని సంవత్సరాల పాటు చదవలేకపోతే అవసరమైతే మధ్యలో మానుకోవచ్చు (ఎగ్జిట్), తర్వాత కావాలంటే మళ్లీ చేరవచ్చు (ఎంట్రీ). ఈ విధానం అమెరికాలో ఉందని, అది మంచిదేనని కొందరు పెద్దలు కితాబులిస్తున్నారు. కానీ భారతదేశం అమెరికా కంటే ఎంతో వెనుకబడి ఉందనే వాస్తవాన్ని గుర్తించాలి. నేల విడిచి సాము చేస్తే ఏమవుతుందో అందరికీ తెలిసిన విషయమే. చదువుకోవడానికి సరిపడా డబ్బులేనివారు, కుటుంబ పరిస్థితులు బాగులేనివారే కోర్సు మధ్యలో మానేయాల్సి వస్తుంది. అలాంటివారు కొంతకాలం ఏదో ఒక ఉద్యోగం చేసి డబ్బు సంపాదించి మళ్ళీ చదువుకునే అవకాశం అమెరికాలో ఉండవచ్చు. కానీ మన దేశంలో ఆ విధంగా చేయాలనుకున్నా వెంటనే ఉద్యోగాలు దొరికే పరిస్థితి లేదు. ఉన్నత విద్యలో ఒకసారి చదువు మానివేస్తే బలహీన వర్గాల విద్యార్థులు మళ్ళీ చదువుకోలేరు. అలాంటి వారు 4/5 సంవత్సరాల పాటు క్యాంపసులో వుండి చదువుకునే అవకాశం నూతన విద్యా విధానంలో లేదు. ప్రపంచంలోని టాప్ 100 యూనివర్సిటీలు భారతదేశానికి రావాలని ఈ విధానం స్వాగతం పలుకుతోంది. తద్వారా ప్రపంచ స్థాయి ఉన్నత విద్య కోసం మన విద్యార్థులు విదేశాలకు పోవాల్సిన అవసరం వుండదని, చాలా ఖర్చు తగ్గుతుందని, స్వదేశంలోనే విదేశీ విద్యను నేర్చుకోవచ్చని చెబుతోంది. కానైతే ఉన్నత విద్యాభివృద్ధి పేరుతో ఏర్పాటు చేసే ప్రైవేట్ యూనివర్సిటీలు, అటానమస్ డిగ్రీ కాలేజీలు మరియు విదేశీ విశ్వవిద్యాలయాల్లో విద్య పెద్ద ఖరీదై పోతుంది. వాటిలో రిజర్వేషన్లు ఉండవు గనుక అలాంటి ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సి, ఎస్టీ, మైనార్టీ తరగతుల్లోని పేదలకు చదువుకునే అవకాశం లేదు. యూజీసీ, ఏఐటీయూసీ సంస్థలను ఎత్తేసి హయ్యర్ ఎడ్యుకేషన్ కమీషన్ ఆఫ్ ఇండియా మరియు నేషనల్ రెగ్యులేటరీ ఆథారిటీలను ఏర్పాటు చేసి ఉన్నత విద్యను పూర్తిగా కేంద్రమే నడిపించబోతోంది.

**ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ, కేంద్రీకరణ, కాషాయికరణ**

మన దేశ విద్యారంగాన్ని పీడిస్తున్న ఈ నాలుగు "కరణ"లు ఎన్ఈపీ 2020 తో మరింత బలపడతాయి. ఈ విధాన పత్రంలోని 27 చాప్టర్లలోనూ ఆ నాలుగు జాఢ్యాలు పూసల్లో దారాల్లాగా పెనవేసుకుని వుంటాయి. మీడియం విషయంలో, ప్రైవేట్ స్కూళ్లపై విద్యాశాఖ పర్యవేక్షణను తొలగించడం, "లైట్ బట్ టైట్" పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థలపై నియంత్రణను నీరుగార్చడం, ఫిలాన్త్రోపిక్స్ పేరుతో ప్రైవేట్ శక్తులను ఎగదోయడం, విదేశీ విశ్వవిద్యాలయాలకు రెడ్ కార్పెట్ పరవడం వంటివి ప్రైవేటీకరణ, వ్యాపారీకరణను పెంచి పోషించడానికే. జాతీయ స్థాయిలో పాఠ్య పుస్తకాల తయారీ, పరీక్షల నిర్వహణ, నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ, రెగ్యులేషన్ అథారిటీ వంటి వాటితో అన్ని విషయాలు కేంద్రం చేతుల్లోకే పోతున్నవి. ముఖ్యంగా ఉన్నత విద్యపై రాష్ట్రాల అధికారాలు హరించుకు పోతున్నవి. సంస్కృత భాష, యోగా, ప్రాచీన సంస్కృతి పేరుతో కులవ్యవస్థకు సమర్థన, స్పెషల్ ఎడ్యుకేషన్ జోన్సులో వాలంటీర్స్, ట్యూటర్స్ కోసం స్వచ్ఛంద సంస్థల చొరబాటుకు తలుపులు తెరవడం మున్నగునవి కాషాయికరణ కోసమే. అవరమైన వాటికంటే అనవసరమైన సిఫార్సులను విస్తారంగా చేసిన ఈ విధానంలో నిధుల విషయంలో మాత్రం నీళ్ళే నమిలింది. ఇందులో పేర్కొన్న మార్పులను అమలు చేయాలంటే జీడీపీలో 10% పైగా నిధులు వెచ్చించాల్సి వుంటుంది. కానీ 52 సంవత్సరాల క్రితం కొఠారి కమీషన్ సిఫార్సు చేసిన జీడీపీలో 6% నిధులు కేటాయిస్తే చాలని ఈ విధానం చల్లగా చెప్పింది. ఏ విధంగా చూసినా ఈ సరికొత్త విధానంతో మన విద్యారంగానికి ఒరిగేదేమీ లేదు. ఆచరణకు యోగ్యం కాని విధానం అనవసరం.

# జాతీయ విద్యావిధానం ఊహాజనితమే!

**కామన్ స్కూల్ విధానం కనీస ప్రస్తావన లేదు**

**బహుళజాతి కంపెనీలకే ప్రయోజనం**

***'కేంద్ర ప్రభుత్వ నూతన జాతీయ విద్యావిధానం కేవలం ఉ హాజనిత పత్రమే...బహుళజాతి కంపెనీలకే పనికొస్తుంది..కామన్‌స్కూల్ విధానంపై కనీస ప్రస్తావన చేయలేదు..ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆన్‌లైన్ క్లాసులను స్వాగతిస్తున్నాం.అవి తరగతికి ప్రత్యామ్నాయం కాదు..తాత్కాలిక ఏర్పాటే..60 లక్షల మంది విద్యార్థులుంటే కేవలం నాలుగు లక్షల మందికే గురుకుల విద్య అందుతున్నది..టీచర్లు వృత్తి గౌరవాన్ని కాపాడాలి..వారికి ఉ పాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు' అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవం నేపథ్యంలో వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ.***

**ప్రశ్న: కేంద్ర ప్రభుత్వ నూతన విద్యావిధానంపై మీ వైఖరేంటి ? మీరు చేసే సూచనలు ఏమైనా ఉన్నాయా ?**

జవాబు:జాతీయ విద్యావిధానం (ఎన్‌ఈపి-2020)ని విధాన పత్రం అనేకంటే ఊహాజనిత పత్రం అంటే సమంజసంగా ఉ ంటుంది. అస్పష్టమైన, ఆచరణ సాధ్యం కాని ఎన్నో అంశాలను డాక్యుమెంటులో పొందుపరిచారు. ఇంకా వాటి అమలుకోసం సరిపడా నిధుల కెటాయింపును విస్మరించారు. శాస్త్ర సాంకేతిక పరిశోధనలను ప్రోత్సహించటం, పెంపొందించటం కాకుండా నైపుణ్యం కలిగిన పనివారిని తక్కువ వేతనాలతో బహుళజాతి కంపనీలకు అందించేందుకు సాధనంగా నూతన విద్యావిధానం ఉన్నది. విద్యారంగం ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను గుర్తించి పరిష్కరించటానికి బదులు సామాజిక అంతరాలను మరింత పెంచేదిగా ఎన్‌ఈపి ఉన్నది. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యపై ఫెడరల్ స్వభావానికి విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను హరించి కేంద్ర ఆధిపత్యాన్ని పెంపొందించేలా కేంద్రీకరణకు పూనుకున్నది. కామన్ స్కూల్ విధానంపై కనీస ప్రస్థావన లేక పోవటం, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలను సమాన దృష్టితో చూడాలనీ, ఆదాయ వ్యయాల స్వచ్ఛంద ప్రకటన, లైట్, బట్, టైట్ విధానాన్ని అమలు చేయాలని చెప్పటం విద్య విశంఖల వ్యాపారీకరణకు దారితీస్తుంది.

**ప్రశ్న: కేంద్ర ప్రభుత్వ విధానంతో ప్రయోజనం లేదంటారా ?**

జ: అవును. ఎలాంటి ప్రయోజనం లేదు. కాగా రాజ్యాంగస్ఫూర్తిని దెబ్బతిస్తున్నది. విద్యాసంస్థల ఏర్పాటుకు ఔత్సాహికులు, ధార్మిక సంస్థలను ప్రోత్సహించాలనటం, రాజ్యాంగ మౌలిక లక్ష్యాలైన ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం, శాస్త్రీయ ఆలోచన వంటి అంశాలను పూర్తిగా విస్మరించటం, కేవలం 28 వేలమంది మాత్రమే మాట్లాడే సంస్కృతాన్ని అన్ని స్థాయిల్లో నేర్పాలనుకోవటం కేంద్ర పాలకుల కాషాయీకరణ కుట్రలో భాగమని అభిప్రాయపడుతున్నాం. అందుకే ఎన్‌ఈపి ని తిరస్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.

**ప్రశ్న:ఆన్‌లైన్ క్లాసులు ప్రారంభమయ్యాయి కదా..క్షేత్రస్థాయిలో వాటి అమలుతీరు ఎలా ఉంది ?**

జ: ఆన్లైన్ క్లాసులు కావు డిజిటల్ క్లాసులు మాత్రమే ప్రారంభమైనాయి. ఆలస్యంగానైనా చేపట్టినందుకు స్వాగతిస్తున్నాం. విద్యార్థులు టీవీ పాఠాలు వినేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో కషి చేస్తున్నారు. దూరదర్శన్ యాదగిరి, టి-శాట్ ఛానెళ్ల ద్వారా ప్రసారం చేస్తున్న తరగతులు పాక్షికంగానే అందుబాటులోకి వచ్చాయి. యాదగిరి అందరికీ అందుబాటులో ఉంటుంది కానీ అందులో కొన్ని క్లాసులకు లేదా సబ్జక్టులు మాత్రమే ప్రసారం చేస్తున్నారు. టిశాట్ ఛానల్ స్మార్ట్ ఫోన్, కేబుల్, ఎయిర్ టెల్ డిటిహెచ్ కనెక్షన్ ఉన్నవారు మాత్రమే చూడగలుగుతున్నారు. సన్ డైరెక్ట్, టాటాస్కై తదితర డిటిహెచ్ నెట్వర్క్ ల్లో కూడా ప్రసారం అయితే మరింత ఉపయోగకరంగా ఉంటుంది. ఇంకా కేవలం తెలుగు మీడియం పాఠాలు మాత్రమే ప్రసారమవుతున్నాయి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ఇంగ్లీషు మీడియం, ఉర్దూ మీడియం విద్యార్థులకు కూడా డిజిటల్ క్లాసులు అందుబాటులోకి తీసుకు రావాలి.

**ప్రశ్న:భవిష్యత్ అంతా ఆన్‌లైన్ విద్యదే అని పాలకులు పదే పదే చెబుతున్నారు, దీనిపై టీఎస్ యూటీఎఫ్ అభిప్రాయమేంటి ?**

జ: విద్యపట్ల తమ బాధ్యతను తగ్గించుకోవటానికే పాలకులు ఈ తరహా ప్రచారం చేస్తున్నారు. ఆన్లైన్ లేదా డిజిటల్ క్లాసులు తరగతిగదిలో ప్రత్యక్ష బోధనకు సహాయకారులే కానీ ఎన్నటికీ ప్రత్యామ్నాయం కాదు. కోవిడ్ కష్ట కాలంలో పిల్లలు ఇంట్లో టీవీ పాఠాలు వినేలా చేయటానికి కూడా ఉపాధ్యాయులే అవసరమయ్యారని గుర్తించాలి.

**ప్రశ్న: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వానికి మీరిచ్చే సలహాలేంటి ?**

జ: రాష్ట్రం ఏర్పడి ఆరేండ్లు పూర్తైనా ప్రభుత్వ విద్యారంగం అభివద్ధికి విధానపరమైన నిర్ణయం ఒకటి కూడా తీసుకోకపోవటం విచారకరం. కేజీ టు పీజీ పథకంలో కలెక్టర్ కొడుకైనా, బంట్రోతు కూతురైనా విద్యార్థులు అందరికీ ఒకే రకమైన నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రారంభంలో గొప్పగా చెప్పిన ప్రభుత్వం, ఎక్కువ మంది విద్యార్థులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను అభివద్ధి చేయకుండా కొత్తగా 547 గురుకుల విద్యాసంస్థల ఏర్పాటుతో సరిపెట్టింది. అరవై లక్షలమంది బడివయసు పిల్లలు ఉండగా గురుకులాల ద్వారా కేవలం నాలుగు లక్షల మందికే నాణ్యమైన విద్యను అందిస్తే సరిపోదు. అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఆ స్థాయిలో అభివద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.

ప్రాథమిక పాఠశాలల్లో కేజీ తరగతులు ప్రారంభించాలి. తరగతికొక ఉపాధ్యాయుడు, గది ఉండేలా చూడాలి. తల్లిదండ్రుల కోరిక మేరకు సమాంతరంగా ఇంగ్లీష్ మీడియం ప్రారంభించాలి. విద్యార్థులకు ఉదయం అల్పాహారం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి.

**ప్రశ్న: విద్యారంగంలో భారీ ఖాళీలు ఉన్నాయి కదా ?**

జ: అవును. విద్యాశాఖలో 20 వేలకు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉపాధ్యాయ ఖాళీలను పదోన్నతులు, ప్రత్యక్ష నియామకాల ద్వారా వెంటనే భర్తీ చేయాలి. పర్యవేక్షణా వ్యవస్థను పటిష్టం చేయాలి. రెగ్యులర్ డిఈఓ, డిప్యూటి ఈఓ, ఎంఈఓలను నియమించాలి. ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని పెంపొందించేలా కషి చేయాలి. ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థల ప్రచారార్భాటాన్ని నియంత్రించాలి.

**ప్రశ్న: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకోసం ఎలాంటి పోరాటాలు చేయబోతున్నారు ?**

జ: సర్వీసు నిబంధనల వివాదం వలన 15 సంవత్సరాలుగా ఎంఈఓ, డిప్యూటీ ఈఓ పోస్టులకు పదోన్నతులు ఇవ్వటంలేదు. గత ఐదేండ్లుగా ఉపాధ్యాయులు . .జీహెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ వంటి పదోన్నతులు కూడా పొందకుండానే రిటైర్ అవుతున్నారు. ఎనిమిదేండ్లుగా అంతర్జిల్లా బదిలీలు లేక భార్యాభర్తలు వేర్వేరు జిల్లాల్లో పనిచేస్తూ అవస్థలు పడుతున్నారు. మోడల్ స్కూళ్లు ఏర్పాటై ఏడేండ్లయినా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టలేదు. కేజీబీవీలు మహిళా ఉద్యోగులతో విద్యాబోధనలో మంచి ఫలితాలు సాధిస్తున్నా పనికి తగ్గ వేతనాలు లేవు, రెగ్యులరైజేషన్ హామీ అమలు కాలేదు. గురుకుల పాఠశాలల్లో ఒత్తిడితోపాటు, బోధనేతర పనులభారం అధికంగా ఉంటున్నది. వీటికి తోడు సీపీఎస్ రద్దు, కొత పెట్టిన మూడు నెలల వేతనం తిరిగి చెల్లింపు, 2018 జులై నుంచి పిఆర్సీ అమలు, 2019 జులై, 2020 జనవరి డీఏ వాయిదాల విడుదల వంటి సమస్యలు రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ ఎదుర్కొంటున్నవి ఉన్నాయి.

**ప్రశ్న: టీచర్ల సమస్యల పరిష్కారానికి మార్గమేంటి ?**

జ: పోరాటమే మార్గం. బలమైన ఐక్య ఉద్యమాలు అవసరం. స్నేహపూర్వక ప్రభుత్వం అనే భ్రమలు ఉద్యోగుల్లో తొలగిపోయాయి. దయాదాక్షిణ్యాలతో కాకుండా పోరాటాల ద్వారా మాత్రమే హక్కులు సాధించుకున్న చరిత్ర ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, పబ్లిక్ సెక్టార్ కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహించే సంఘాలన్నీ కలిసి విశాల ఐక్య వేదికగా ఏర్పడి ఉద్యోగుల సమస్యల సాధనకోసం పోరాటాల్లోకి రావాలి. టీఎస్‌యూటీఎఫ్ స్వతంత్ర ఉద్యమాల నిర్వహణతోపాటు, యూఎస్‌పీసీ, యుయస్‌పిసి & జాక్టో ఐక్యకార్యాచరణ, ఐక్యవేదిక నిర్మాణంలోనూ, పోరాటాల్లోనూ టీఎస్‌యూటీఎఫ్ క్రియాశీలక భాగస్వామ్యం ఉన్నది. ఇకముందు కూడా అన్ని సంఘాల ఐక్యకార్యాచరణకోసం టీఎస్‌యూటీఎఫ్ కషి కొనసాగుతుంది.

**ప్రశ్న: ఉపాధ్యాయ దినోత్సవం నేపథ్యంలో సమాజానికి మీరిచ్చే సందేశం ?**

జ: ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. సమాజాభివద్ధిలో ఉపాధ్యాయుని పాత్ర విశిష్టమైనది. దేశ భవిష్యత్తుకు రూపశిల్పులు ఉపాధ్యాయులు. అన్ని రంగాల అభివద్ధికి మూలం ఉపాధ్యాయ వత్తి. ఆవత్తి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత సమాజంపై ఉన్నది. అయితే కేవలం ఉపాధ్యాయ దినోత్సవం రోజున మాత్రమే కొందరిని అవార్డులతో సత్కరించటం తరువాత విద్య గురించి, ఉపాధ్యాయుల సంక్షేమం గురించి విస్మరించటం ప్రస్తుతం పాలకుల నైజంగా మారింది. ఉపాధ్యాయులు కూడా అవార్డులకోసమో, యాంత్రికంగానో కాకుండా సామాజిక బాధ్యత తో విధినిర్వహణకు అంకితం కావాలి. సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్య యుతంగా పోరాడుతూనే, రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా బోధన చేసి విద్యార్థులను నైతిక, ప్రజాస్వామిక విలువలు కలిగిన దేశభక్తి కలిగిన పౌరులుగా తయారు చేయటానికి కృషి చేయాలి.

# జాతీయ విద్యావిధానం దారెటు?

కె. జంగయ్య
టియస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

భారతదేశం భౌగోళికంగా, మానసిక ఆలోచనల రీత్యా సువిశాలమై, భిన్న మతాలు, భాషలు, సంస్కృతులకు నిలయమైయున్నది. ప్రపంచవ్యాప్తంగా పేరుప్రఖ్యాతులున్నా, ఆర్థిక, సామాజిక అసమానతలు ఇంకా రూపుమాప బడలేదు. ఇలాంటి పరిస్థితులలో దేశానికి దిశానిర్దేశం చేసే విధానమంటూ కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యావిధానాన్ని ప్రకటించింది. ఇందులో నేటి పాలకులు దశాబ్దాలుగా కంటున్న కలలు సాకారం చేసుకోవాలనే తాపత్రయమే ఎక్కువగా కనిపిస్తున్నది.

గత ఏ విధాన పత్రములో లేని పదజాలము ఈ విధాన పత్రములో చేర్చడంలో ఉద్దేశ్యము, పెట్టుబడిదారీ వ్యవస్థ కవసరమైన, ప్రశ్నించలేని, పోరాట తత్వాన్ని కోల్పోయి, చాలీచాలని బ్రతుకును అంగీకరించే మనస్తత్వాన్ని కలిగి ఉండే కార్మికున్ని తయారు చేసి, పెట్టు బడుల మనుగడ సాగడానికి, ప్రతిఘటించలేని పరిస్థితులను నెలకొల్పాలనేదే పత్రం ఉద్దేశ్యంగా తోస్తున్నది.

**విద్యావిధాన పత్ర పరిచయం:**

"పురాతన మరియు శాశ్వత భారతీయ జ్ఞానము, ఆలోచన యొక్క గొప్ప వారసత్వం ఈ విధానానికి మార్గదర్శక కాంతి" అని డాక్యుమెంటు ప్రారంభములో చెప్పబడింది. పాఠ్యాంశాల్లో ప్రస్తుతం లేని విషయాలు కళలు, చేతి వృత్తులు, మానవీయ శాస్త్రాలు, భారతీయ భాషలు (సంస్కృతం, పాళి, పార్శి, ప్రాకృత, ఒరియా), సంప్రదాయాలు, సంస్కృతులను అభివృద్ధి చేయాలి. పిల్లలు నీతి, మానవ విలువలు, తాదాత్మ్యం, పరిశుభ్రత, మర్యాద, సేవాస్ఫూర్తి కలిగి ఉండాలి అని మరికొన్ని వాక్యాలు, పదాలు రాయబడినాయి.

పేరా 4.28 నందు విద్యార్థులు చిన్న వయస్సులోనే సంప్రదాయ భారతీయ విలువలు మరియు అన్ని ప్రాథమిక, మానవ మరియు రాజ్యాంగ విలువలైన-నిష్కామకర్మ, సేవ, అహింస, సత్యం, స్వచ్ఛత, త్యాగం, సహనం, ధర్మబద్ధమైన ప్రవర్తన, సహనం, క్షమ, కరుణ, తాదాత్మ్యం, దేశభక్తి, సోదర భావం మరియు పంచతంత్ర, జాతక హితోపదేశ కథలు నేర్చుకుంటారు. అని చెప్పారు. నిష్కామకర్మలో దాగి ఉన్న భావము పని చేసి ఫలితాన్ని ఆశించకూడదు. కోరికలు ఉండకూడదని అర్థం అంటే నవయువతను నోరులేని బానిసలుగా తయారు చేయడమా దీనర్థం? పని చేయడానికే పుట్టామనే కర్మసిద్ధాంతాన్ని చెప్ప పూనుకున్నారు.

ఆయుర్వేద వైద్యుడైన-చరకుడు, సంస్కృత పండితుడైన-పాణిని, యోగా గురువుడైన- పతంజలి, శంకర్‌దేవ్-సాధువు, ప్రాచీన భారతీయ తత్వవేత్తలు మైత్రేయ, గార్గి, తిరువళువార్ వీరి వారసత్వాన్ని కొనసాగించి, సంరక్షించాలి. ప్రాచుర్యములో ఉండి, గ్లోబల్ పౌరున్ని తయారు చేసే ఆంగ్లాన్ని అప్రాధాన్యతలోకి నెట్టారు. డాక్యుమెంటులో పేర్కొన్న ఉనికిలో లేని పై అంశాలను చదువుతుంటే భిన్నమతాల మధ్య భారత దేశములో సమైక్యతను పెంపొందించే దిశగా కన్పించదు. వాటిని సిపారసుల్లో చేర్చారు.

6వ తరగతి నుండి వృత్తి విద్యను ప్రవేశపెట్టటం వలన వృత్తికే పరిమితమై డ్రాపవుట్‌గా మిగిలిపోవడంతో కుల జాడ్యం, వర్ణాశ్రమ ధర్మంలాంటివి వారి మస్తిష్కములోకి జొరబడే ప్రమాదమున్నది.

భారతీయ సంస్కృతిలోని 64 విద్యల(కళలు) లో ప్రారంభ కళలు వేదములు, వేదాంగములు, ఇతిహాసములు, ఆగమ శాస్త్రములు, జూదము, గుఱ్ఱము, ఏనుగుల గురించి జ్ఞానము, చెక్కపని, తోళ్ళపని, లోహపని నేర్చుకోవాలని కళలయొక్క అంతస్సారము. ఈ కళలను నేర్చుకున్న యువత నడక చీకట్లోకి తప్ప వెలుతురు గురించి ఆలోచించరు.

**కొఠారి ప్రతిపాదనలు-కొన్ని సూచనలు:**

భారత స్వాతంత్ర్యానంతర విద్యా కమీషన్లన్నింటిలో కొఠారి కమీషన్ ఈనాటికి ఉన్నతమైనదిగా, విస్తృతమైనదిగా భావించబడుతున్నది. దేశ అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి, దేశసమైక్యత, కామన్ స్కూలువిధానము, బాలికా విద్యకు ప్రోత్సాహం, విద్యారంగానికి మహిళా ఉపాధ్యాయుల అవసరాన్ని ఆ కమీషన్ చెప్పింది. బలహీన వర్గాలకు మధ్యాహ్నభోజనం, ఉచితాలు అవసరమని సూచించింది. ప్రాథమిక విద్యను నిర్బంధం చేయాలన్నది.అప్పటి ఆర్థిక స్థితికి జిడిపిలో 6శాతం విద్యకు కేటాయించాలన్నది. ప్రస్తుతం అమలవుతున్న విధానాలు కూడా ఎక్కువ కొఠారి సూచించినవే. అందుకే కొఠారి కమీషన్‌ను ప్రత్యేకంగా చెప్పుకుంటాం. 2020 విధాన పత్రములో చెప్పుకోదగిన అలాంటి గొప్ప అంశాలు లేకపోగా, పేదలకు చదువును మరింత దూరం చేసే విధానాలు కనిపిస్తున్నవి. మేడిపండును విప్పితే పురుగులు బయటికొచ్చినట్లు, డాక్యుమెంటు చదివే కొద్దీ ఆందోళన కల్గించే అంశాలు, సందేహాలు పొడచూపుతున్నాయి.

**విద్యాసంబంధ సంగతులు:**

3,5,8వ తరగతులకు డిటెన్షన్ విధానము అమలుతో

ఉత్తీర్ణత పొందని పసి విద్యార్థి ఇంటి దగ్గర ఉండిపోతాడు. డ్రాపవుట్స్ పెరిగి బాలకార్మికులుగా మారిపోతారు. 5వ తరగతి, ఆపైన మాతృ భాషలో బోధన నేర్పమన్నారు, కానీ నిర్బంధమని చెప్పలేదు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేస్తామని కూడ చెప్పకుండా అమ్మ బడి ఎలా సాధ్యమవుతుంది. వారానికి ఒక రోజు బ్యాగ్‌లెస్ స్కూల్ అన్నారు. ప్రతి విద్యార్థి 6,7,8వ తరగతులలో వృత్తి నైపుణ్యాలను నేర్చుకుంటారు. చదువు ఒంట పట్టవలసిన వయస్సులో వృత్తులు పరిచయం చేస్తే, విషయజ్ఞానంపై ఆసక్తికన్నా, వృత్తిపైన మమకారం పెంచుకుంటాడు. గ్రామీణ వాతావరణం కూడ అదే ఉంటుంది. కాబట్టి అక్షర జ్ఞానము తప్ప విషయ జ్ఞానము కొరవడుతుంది. ఉన్నత విద్యలో మల్టీ డిసిప్లినరీ డిగ్రీ మరియు మల్టీ డిసిప్లినరీ విశ్వ విద్యాలయాల వలన పేద విద్యార్థులు వృత్తి పరమైన అంశాలను ఎంచుకొని ఒక సంవత్సరం వృత్తి చదువుతో సర్టిఫికెట్ పొందుతారు. రెండవ సంవత్సరం డిప్లొమా సర్టిఫికెట్‌తో, 3వ సంవత్సరం డిగ్రీ సర్టిఫికేట్, 4వ సంవత్సరం రీసెర్చ్ స్కాలర్‌గా పట్టా సర్టిఫికేట్ ఇస్తారు. కానీ ఏ స్థాయిలోనైనా మానుకునే అవకాశం ఇవ్వడం మూలాన ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యార్థులు ఏదో ఒక వృత్తి సర్టిఫికేట్ చేతపట్టి బయటికి వెళ్తారు. కార్మికుడిగా మారుతాడు. అంతేకాకుండా మల్టీడిసిప్లినరి విశ్వవిద్యాలయాల వలన కళాశాలల కుదింపు చేసే ప్రమాదమున్నది. దీంతో గ్రామీణ విద్యార్థులకు కళాశాలలో చేరే అవకాశాలు తగ్గుతాయి.

**ఉపాధ్యాయుల నియామకాలు, ప్రమోషన్లు, బదిలీలు:**

అంగన్ వాడీ వర్కర్ విద్యార్హతను బట్టి 6 నెలలు, 1 లేదా 2 సంవత్సరాలు ట్రైనింగ్ ఇచ్చి ప్రీప్రైమరికి టీచర్‌గా కొనసాగిస్తారు. విధాన పత్రం ప్రకారం ఉపాధ్యాయ నియామకాలు రాత మరియు ఇంటర్వ్యూ/ డెమో ద్వారా ఉంటాయి. మెరిట్ ఆధారంగా జరుగుతాయి. మెరిట్ బేస్‌డ్‌గానే ప్రమోషన్లు ఉంటాయి. ఒక పాఠశాలలో నియామకమైన ఉపాధ్యాయుడికి బదిలీలు దాదాపుగా ఉండే అవకాశం లేదు. తప్పని సరి పరిస్థితుల్లో మాత్రమే బదిలీలు ఉంటాయి. కాంప్లెక్స్ స్థాయిలో ఉన్న షేరింగ్ టీచర్లను ఏ పాఠశాలకు అవసరమైతే ఆ పాఠశాలకు పంపిస్తారు. ఈ విధానం వలన ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతుంది. నియామకాలు తగ్గుతాయి. పని సామర్థ్యం సమీక్షించిన తర్వాతనే ఉపాధ్యాయుల వేతనాలపెంపు, పదోన్నతులు తదితర అంశాలను పరిశీలిస్తారు. ఉపాధ్యాయుల అనుభవానికి పాతర వేస్తారు.

**ప్రభుత్వ విద్యలోకి ప్రైవేటు పరంపర:**

షేరింగ్ టీచర్లు, స్పెషల్ ఇన్‌స్ట్రక్టర్లు, ప్రముఖులు, నూతన సంస్థల స్థాపకులు విద్యాబోధన చేస్తారు. పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల స్థానంలో ఏ శిక్షణ లేని వారిచేత బోధన గరపడం అంటే అది విద్యకోసం కాకుండా వృత్తి మరియు ఒక స్వంత భావజాలాన్ని కౌమార దశలో ఎక్కించడమే. పీర్ ట్యూటరింగ్, శిక్షణ పొందిన వాలంటీర్లు, స్థానిక సమాజం, సంఘం, పూర్వ విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్ లాంటి ఏర్పాట్ల కారణంగా ప్రభుత్వ నియామకాలు ఉండవు. ఇదంతా విద్యకు నిధులు తగ్గించడం-ప్రభుత్వం బాధ్యతనుండి తప్పుకోవడమే నన్నమాట.

వినూత్న విద్యాకేంద్రాలు, వన్ ఆన్ వన్, పాఠ్యపుస్తకాల ముద్రణ కొరకు ఎక్కువ మంది దాతల, పబ్లిక్ & క్రౌడ్ సోర్సింగ్ నుంచి నిధుల సేకరణ, సామాజిక గ్రంథాలయాలు ఉంటాయి. ప్రయివేటు వ్యక్తుల, సామాజిక కార్యకర్తల ప్రమేయం, జోక్యం పెరగడం ఉపాధ్యాయవర్గంపై పెత్తనానికి దారితీస్తుంది.

**రాజ్యాంగ విరుద్ధ విధానం:**

డాక్యుమెంటులో సామ్యవాదం, లౌకిక తత్వం, సామాజిక అసమానతల గురించి ప్రస్తావించకపోవడం ప్రత్యేకంగా గమనించాల్సిన అంశం. నియామకాలు, ప్రమోషన్లలో ఎక్కడా రిజర్వేషన్ గురించి లేదు. ఆడపిల్లల వివక్ష గురించి చర్చించిన కమిటీ సామాజిక అసమానతలు, వివక్షపై సిఫారసులో ప్రస్తావన లేదు. ఇది సమాఖ్య విధానానికి వ్యతిరేకం. 2009 విద్యాహక్కు చట్టంలోని ప్రైవేటు సంస్థలలో పేద పిల్లలకు 25% సీట్ల రిజర్వేషన్ ప్రస్తావన కానీ, ఉచిత నిర్బంధవిద్యను 6-14 సం॥ల నుండి 3-18 సం॥లకు మార్పు సవరణ ప్రస్తావన కానీ లేదు.

**విద్య కేంద్రీకరణ:**

1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చారు. 90% విద్య రాష్ట్రాల పరిధిలో కొనసాగుతున్నది. జాతీయ విద్యా విధానం-2020తో ఉమ్మడి జాబితాలో వున్న విద్యపై కేంద్రం ఆధిపత్యం పెరుగుతుంది. సెంట్రల్ అడ్వైజరీ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ (సిఏబిఈ)ను బలోపేతం చేస్తారు. ఏక్‌భారత్, శ్రేష్ట భారత్ కార్యక్రమం "ది లాంగ్వేజిస్ ఆఫ్ ఇండియా" ప్రాజెక్టులో భాగంగా 2 సంవత్సరాలు కనీసం శాస్త్రీయ ( సంస్కృతం), ప్రాచీన భాషను చదవాల్సి ఉంటుంది. ప్రీప్రైమరీ నుండి ఉన్నత విద్య వరకు యంహెచ్ఆర్‌డిఏ, యన్‌సిఈఆర్‌టి, యన్ఈటిఐ పాఠ్యాంశాలు తయారు చేస్తుంది. మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్/యన్ఈటిఎఫ్ పూర్తి జోక్యంతో బోధనాంశాలు తయారు చేస్తారు. రాష్ట్రాల్లోని విద్యాప్రమాణాలు, పాఠ్యాంశాలు, సహ పాఠ్యాంశాలు యన్‌సిఈఆర్‌టిని సంప్రదించి యస్‌సిఈఆర్‌టి తయారు చేసుకోవాలి. ఇది ఫెడరల్ విధానానికి భిన్నమైనది. విద్యకేంద్రీకరణంతో సార్వత్రిక విద్య అసాధ్యం. ఈ విధానం వలన సార్వత్రిక విద్య 2030 నాటికి సాధ్యమెలా

అవుతుందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఆయా రాష్ట్రాల స్థానిక పరిస్థితులకు అనుగుణంగా విద్య రూపొందించుకున్నపుడే సాధ్యమవుతుందన్న విషయాన్ని విస్మరించారనేది స్పష్టం.

**ప్రైవేటుకు పెద్దపీట:**

గత కమీషన్లన్నీ కూడ కామన్ స్కూల్ విధానాన్ని సమర్థించాయి. కానీ 2020 విద్యావిధానం దీనిని తొలగించింది. పభుత్వ పాఠశాలలు బ్రతకాలని కేంద్ర ప్రభుత్వానికి ఇష్టం లేదు. ప్రైవేటును అందలమెక్కించడానికై 100 ర్యాంకు లోపు ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలు భారతదేశ విద్యావ్యవస్థలోకి పెట్టుబడులను ఆహ్వానించ బడుతున్నాయి. ప్రైవేటు, సహపాఠశాలలు మరియు ప్రభుత్వ పాఠశాలల మధ్య సహకారం మరింత పెంచడానికి ఒక ప్రభుత్వ, ఒక ప్రైవేటు పాఠశాలను జత చేస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు స్టాండర్డ్స్ ఒకే రకంగా చూస్తారు. ప్రైవేటు పట్ల "లైట్ బట్ టైట్" అనే వాక్యాన్ని వాడారు. సున్నితత్వముతో ప్రైవేటు సంస్థలను సరిచేయాలి. అంటే చూసి చూడనట్లు ఉండాలి. ఇన్‌పుట్ తక్కువ అవుట్‌పుట్ ఎక్కువ, అంటే తక్కువ సౌకర్యాలతో ప్రైవేటు పాఠశాలలను ఎక్కువ మందికి ఎక్కువ అవకాశాలు ఇవ్వడం. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలకు ఉన్న నిబంధనలు సడలింపు చేస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో మెరిట్‌ను అమలు లోకి తెస్తారు. స్థూలంగా ప్రైవేటు, కార్పొరేటు, విదేశీ గుత్తపెట్టుబడి సంస్థలకు కట్టబెట్టే ప్రణాళికేనని స్పష్టమవుతున్నది. విద్య ఇక పేద విద్యార్థులకు అందని పండుగానే మిగులుతుంది.

**మతం:**

సంస్కృత భాషను ప్రవేశ పెట్టడం, కళలకు ప్రాధాన్యత ఇవ్వడము మానవీయ శాస్త్రాలు అనగా మతము, ప్రాచీన భారతీయ తత్వం, కుల వృత్తులను విద్యలో ప్రవేశ పెట్టటం ఉ ద్దేశం తిరిగి వర్ణాశ్రమ ధర్మాన్ని ముందుకు తేవడమే. సహపాఠశాలలు, సామాజిక కార్యకర్తల ప్రమేయాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? అల్లోపతి వైద్య విద్యార్థులకు యోగ, సిద్ధ, ఆయుర్వేదం అవసరమైనదేనా? ఇలాంటి విద్య దేశాన్ని గ్లోబల్ వైపు నడిపించగలదా! ఈ విద్యావిధానము భారత్ లోని 75% మంది యువతను వెలుతురు నుండి చీకటిలోకి నెట్టి, 25శాతం ఉన్నత తరగతులకు వెలుతురు ఈ డాక్యుమెంట్.

**ముగింపు:**

కామన్ స్కూల్ విధానము వలన ధనిక, పేద భేదము లేకుండా ఒకే పాఠశాలలో పిల్లలందరూ చదువుకుంటారు. కాబట్టి ఈ విధానము అమలు చేయాలి. ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకికతత్వం పిల్లలకు బోధించకుండా విశాలదృకృథం కలిగిన పౌరుల్ని ఎలా తయారు చేస్తాం? మాధ్యమిక స్థాయి ప్రారంభం నుండి వృత్తులు పరిచయం కావడం వలన పేద, దిగువ మధ్యతరగతి వర్గాల పిల్లలు చదువులకు దూరమై స్కిల్ లేబర్‌గా మారే పరిస్థితులు ఏర్పడతాయి. అంగన్‌వాడీ వర్కర్లతో ప్రీప్రైమరీ చదువులు అసాధ్యం. ఈసిసిఈకి ప్రత్యేక బోధకులను కేటాయిస్తేనే శిశువిద్యకు న్యాయం జరుగుతుంది. డిటెన్షన్ విధానము వలన పేద విద్యార్థులు చిన్నపుడే డ్రాపౌట్లుగా మిగిలిపోతారు. ప్రైవేటు పాఠశాలలో ఫీజులు కట్టలేక ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందక పేదలు అరకొర చదువులతోనే సరిపెట్టుకుంటారు.

డిజిటల్, ఆన్‌లైన్ విద్యను ఆహ్వానించాల్సిందే కానీ అందుబాటులో లేని కొండ జాతులు, గ్రామీణ ప్రాంత వాసులు పేద, దిగువమధ్యతరగతి ప్రజలకు అందని విద్యగా మారుతుంది. డాక్యుమెంటులో దీనికి ప్రత్యేక ఏర్పాట్లు లేవు. నైపుణ్యం లోపించిన కార్యకర్తలకు బోధన అప్పచెప్పి నాణ్యతను దిగజార్చే విద్యను పేదలకు అందించడం వారిని చదువుకు మరింత దూరం చేయడమే. పేద, దిగువమధ్యతరగతి యువకులు అక్షరాస్యులైన, నాణ్యత కలిగిన వృత్తి నిపుణులుగా మారుతారు. ప్రశ్నించలేని మానసిక సర్ధుబాటు కలిగివుండే మనిషిని తయారు చేసేందుకు ఈ విద్యావిధాన పత్రము తోడ్పడేదిగా ఉన్నది.

## పేదలు చదువుకు దూరం-ప్రొ॥ అనితారాం

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన విద్యావిధానం పేదలను, బడుగులను విద్యావ్యవస్థ నుంచి దూరం చేసేదిగా ఉన్నదని ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొ॥ అనితారాంపాల్ అన్నారు. గిరిజనులు, ధళితులు, మైనారిటీలు, దివ్యాంగులకు స్థానం కల్పించకుండా సాధికారిత ఎలా సాధ్యమని ఆమె కేంద్రాన్ని ప్రశ్నించారు. విద్య సామాజిక ప్రజాహితం కోసం ఉద్దేశించిందని, వ్యాపారీకరణకోసం కాదని అన్నారు. విద్యను ప్రైవేటీకరణ చేయడం వలన పిల్లలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు దూరం అవుతాయని విద్య సమాజం మొత్తానికి సంబంధించిన సార్వత్రిక హక్కు అని అన్నారు. పార్లమెంటులో చర్చలేకుండా నూతన విద్యావిధానాన్ని తీసుకువచ్చారని, కేవలం కొద్దిమంది అనుయాయులతో చర్చించి మిగతా విద్యారంగ, మేదావులు ప్రముఖుల, నిపుణుల అభిప్రాయాలు తీసికోకపోవడం ప్రజాస్వామ్య విధానమెలా అవుతుందని ఆమె ప్రశ్నించారు. ఆగస్టు 29న హైద్రాబాద్‌లో ''మంథన్'' ఆన్‌లైన్‌లో ''జాతీయ విద్యావిధానం-సమానత్వం, నాణ్యత సాధికారత" అనే అంశంపై నిర్వహించిన చర్చాగోష్టిలో మాట్లాడుతూ ఈ అభిప్రాయాలు తెలిపారు.

# ప్రశ్నోత్తరాలు



**నిర్వహణ : టి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, TSUTF**
**mail : ttvoice2014@gmail.com**

**1. నేను మార్చి 21న పాఠశాల విధులకు హాజరైనాను. ఆగష్టు 27 నుండి తిరిగి పాఠశాల విధులకు ఉపాధ్యాయులందరిని విధులకు హాజరుకావాలని ఆదేశించిన సందర్భంలో నేను అనారోగ్య కారణాలరీత్యా సెప్టెంబర్ 2 వరకు లీవ్‌లో ఉండి, సెప్టెంబర్ 3న విధులకు హాజరైనాను. ప్రారంభ రోజున హాజరుకాకపోయినట్లైతే సెలవు దినాలన్నింటిని కోల్పోవాల్సి ఉంటుందని అంటున్నారు. సమంజసమేనా? తెలుపగలరు?**

**– భాస్కర్, సంగారెడ్డి జిల్లా**

జ: సమంజసము కాదు. తెలంగాణ రాష్ట్ర సెలవు నిబంధనలు 1933 మరియు **C&DSE** ఉత్తర్వులు 815/E1/99 తేది 19.01.99 ప్రకారము వెకేషన్ పీరియడ్ అనంతరము పాఠశాల విధులకు ప్రారంభరోజున హాజరుకాకపోయిన సందర్భంలో ఆరోజునుండి ఎన్ని రోజులైతే సెలవులో ఉంటారో, ఆ కాలానికి అర్హతగల సెలవును మంజూరు చేస్తారు. కాబట్టి ఆగష్టు 27 నుండి సెప్టెంబర్ 2 వరకు 7 రోజులు అర్హతగల సెలవు మంజూరు చేసుకుంటే సరిపోతుంది.

**2. హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తూ టిఆర్‌టి–2019 నందు, యస్ఏ సోషల్‌గా తేది 16.07.2019న నియామకము అయిన ఉపాధ్యాయునికి పేప్రొటెక్షన్ ఇవ్వనైనది. అయితే అతనికి ఇంక్రిమెంట్‌ను నియామకమైన జూలై నెలలో ఇవ్వాలా? లేదా పాత సర్వీసు ఇంక్రిమెంట్ అయిన డిసెంబర్ నెలలో ఇవ్వాలా? తెలుపగలరు?**

**– హెచ్‌యం, జడ్‌పిహెచ్‌యస్ జల్లేపల్లి, ఖమ్మం జిల్లా**

జ: ప్రత్యక్ష నియామక సందర్భంలో**FR22A(iv)** ప్రకారం వేతన రక్షణ పొందినప్పటికీ నియామకపు తేది నుండి సంవత్సరము పూర్తయిన తదుపరి మాత్రమే ఇంక్రిమెంట్ మంజూరు చేయబడుతుంది. కాబట్టి జూలై నెలలోనే ఇంక్రిమెంట్ మంజూరు చెయ్యాలి.

**3. ఎయిడెడ్ ఉపాధ్యాయులు మరణించిన సందర్భంలో అంత్యక్రియలకు కేవలం 10 వేల రూపాయలను మాత్రమే చెల్లిస్తున్నారు. సమంజసమేనా? తెలుపగలరు?**

**–ఎన్. కిష్టయ్య, మహబూబ్‌నగర్ జిల్లా**

జ: సమంజసమే. ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యంఎస్.నెం 122 (యస్.డబ్ల్యు) డిపార్ట్‌మెంట్ తేది 11.04.2016 హెడ్ ఆఫ్ అకౌంట్ 310 మరియు 312 కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు మరణించిన సందర్భంలో అంత్యక్రియల ఖర్చులకు రు. 20 వేలు చెల్లించాలని ఉంది. కానీ ఎయిడెడ్ ఉద్యోగుల ప్రస్తావన లేనందున, జి.ఓ.యంఎస్.నెం.38 (ఎడ్యుకేషన్. డిపార్ట్‌మెంట్) తేది: 28.05.2013 ప్రకారము అంత్యక్రియల ఖర్చు నిమిత్తం ఎయిడెడ్ ఉద్యోగులకు రూ. 10 వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. సంఘంగా అంత్యక్రియల ఖర్చు హెచ్చింపు ఉత్తర్వులు ఎయిడెడ్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఉత్తర్వులు రావాల్సి ఉంది.

**4. 2019 టిఆర్‌టిలో యస్‌జిటి తెలుగు మీడియం, యస్‌జిటి ఇంగ్లీషు మీడియం పోస్టులలో నియామకం అయినందున, వారిని బదిలీలలో మరియు పదోన్నతులలో వేర్వేరుగా పరిగణిస్తారా? లేదా కంబైన్డ్‌గా పరిగణిస్తారా?**

**– టి. యాదగిరి, సిద్ధిపేట జిల్లా**

జ: ప్రభుత్వ బదిలీ నిబంధనలు మరియు సర్వీసు నిబంధనల ప్రకారము బదిలీలు మరియు పదోన్నతులు యూనిట్ వారిగా, కేడర్ వారిగా మరియు మీడియం వారిగా నిర్వహించబడతాయి. కావున వేర్వేరుగా పరిగణిస్తారు.

**5. ఒక ఉపాధ్యాయురాలికి పిల్లలు లేనందున, ఒక పాపను దత్తత తీసుకుంది. ఆ పాప అనారోగ్య కారణాలరీత్యా చైల్డ్‌కేర్ లీవ్ కోసం దరఖాస్తు చేసుకొనగా తిరస్కరించడం జరిగింది. సమంజసమేనా?తెలుపగలరు?**

**– జయసింహారెడ్డి, మేడ్చల్ జిల్లా**

జ: సమంజసము కాదు. తెలంగాణ రాష్ట్ర సెలవు నిబంధనలు 1933, మరియు ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యంఎస్. నెం. 209 (ఎఫ్) తేది 21.11. 2016 ప్రకారము చట్టబద్ధంగా దత్తత తీసుకున్న పిల్లలకు కూడా వారి అనారోగ్యం, బోర్డు పరీక్షలు వంటి మొదలగు సందర్భాలలో చైల్డ్‌కేర్ లీవ్‌ను 18 సం॥రాల వయస్సు వరకు 90 రోజులు వర్తింప జేస్తారు.

**6. నాకు ఆగష్టు 18న, కేన్సర్ వ్యాధికి చికిత్స జరిగింది. ఆగష్టు 27 నుండి పాఠశాలలకు ఆన్‌లైన్ తరగతుల పేరుతో ఉపాధ్యాయులను హాజరుకావాల్సిందిగా ఆదేశాలిచ్చిన నేపథ్యంలో పాఠశాల ప్రారంభ రోజున హాజరు కాకపోయినట్లైతే వేతనంతో కూడిన అర్ధవేతన సెలును మంజూరు చేయదానికి అవకాశం లేదంటున్నారు. సమంజసమేనా? తెలుపగలరు?**

**– శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా**


జ: సమంజసము కాదు. తెలంగాణ రాష్ట్ర సెలవు నిబంధనలు 1933 ప్రకారము వెకేషన్ అనంతరము పాఠశాల విధులకు హాజరు కాకపోయినట్లైతే ఆ కాలానికి అర్హతగల సెలవును మంజూరు చేస్తారు. దీర్ఘకాల వ్యాధుల చికిత్సలో భాగంగా జి.ఓ.యంఎస్.నెం. 268 (ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్) తేది: 29.10.1991 ప్రకారము కేన్సర్ వ్యాధి చికిత్స కోసం అర్హతగల సెలవులో భాగంగా 6 నెలల వరకు పూర్తి వేతనముతో కూడిన అర్ధవేతన సెలవును మంజూరు చేస్తారు.

పుస్తక సమీక్ష

# ఎవడ్రా నన్ను పౌరుడిని కాదంది?

వి.విజయకుమార్
ఖమ్మం

ప్రభుత్వ వ్యవస్థలు దున్నపోతు మీద వానపడ్డ చందంగా సంక్షేమం మాట అటుంచి, ప్రజా కంటకులై, ప్రాథమిక హక్కుల్ని కూడా కాలరాయడానికి కాచుకుని, గోముఖ వ్యాఘ్రాల్లా మాటు వేసి, ఎటువైపు నుంచి దాడి చేస్తున్నారో సాధారణ ప్రజానీకానికి తెలియకుండా, చాప కింద నీరులా చేరి, కాళ్ళ కింద నేలని చుట్టబెడుతుంటే, నిలబడి ప్రశ్నించే నాథుడే లేడనుకుంటున్న తరుణంలో, కొన్ని గళాలు ప్రశ్నిస్తున్నాయ్.. మరికొన్ని అప్రమత్తం చేస్తున్నాయ్..రాబోయే కాలంలో ఏం ముంచుకు రాబోతోందా అని ముందుగానే హెచ్చరిస్తున్నాయి.




ఒక లజపతిరాయ్ స్ఫూర్తితో, ఒక టంగుటూరి ఆవేశంతో, ఒక అల్లూరి ధైర్యంతో సూటిగా తాకే సూది మొనలాంటి చురుకుదనంతో, కన్నెర్ర చేయకపోతే ఈ పాలకుల చెవులకు చక్షువులకు తాకదనే కాబోలు, కాళోజీ అందించిన దార్శనికతతో " ఎవడ్రా నేను పౌరుడిని కాదన్నది ? " అంటూ సింహగర్జన చేశారు ప్రొ॥ మాడభూషి శ్రీధర్.

నిజమే... రాచరికపు పునాదులను పటిష్ఠ పరచుకుంటూ, ప్రజలంటే పదిమంది మాత్రమేనని నమ్మి, నిరంతరం వారి సేవలో తరిస్తూ, పలవరిస్తూ, అధికారమిచ్చి అందలం ఎక్కించిన కోట్ల ప్రజానీకపు ఊసు లేకుండా, పాలకులు వున్న ఆ కాసిని ప్రాథమిక హక్కుల్ని సైతం లాగేసుకునే వ్యూహాలు రచిస్తుంటే, కోటికొక్కరు కూడా అడిగేవారు లేని యీ సమాజంలో ధైర్యంగా ముందుకొచ్చి ప్రశ్నించడం నిజంగా గొప్పవిషయం.

**ఎగిసి పడే గళాలు అణచబడుతున్నాయ్..**
**ఎదిరించిన కలాలు విరచబడుతున్నాయ్...**

నియంతలు సైతం సిగ్గుపడాల్సిన రీతిలో పసిబిడ్డలపై, పండు ముదుసళ్ళ పై రాజద్రోహాలు...
బీదర్ లో ఒక చిన్నపాఠశాల అది!
సిఏఏపై చైతన్యాన్ని రగిలిస్తూ హెడ్ మిస్ట్రెస్ ఒక చిన్న నాటకం రాసి పిల్లల తో ప్రదర్శన చేయించింది! ఒక ఏబీవీపీ కార్యకర్త పుణ్యమా అని రాజద్రోహం కేసు నమోదు...9 ఏళ్ల అమ్మాయి ని ఇంటరా గేట్ చేశారు! ఆ హెడ్ మిస్ట్రెస్ ని అరెస్ట్ చేశారు! అనుమానమా? ఇలాంటివి చాలా జరుగుతూనే ఉన్నాయ్.. అజాంఘడ్‌లో 135 మందిపై రాజ ద్రోహం కేసులు మోపబడ్డాయి.

ఏదో ఉత్పాతం జరుగుతోంది...ఈ దేశంలో...ప్రజలు నిమ్మకు నీరెత్తినట్లు వున్నారు...స్వదేశం లో విదేశీయులు కావడమేమిటి? పనిలేని వాళ్ళు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారు...అనుకుంటూ మిన్నకుంటే, ఈ దేశంలో కడుపులో చల్ల కదలకుండా, అంతా మన వాళ్లే పైన వున్నారని నిశ్చింతగా వుండే వారు రేపు ఎటువంటి ప్రమాదాలు ఎదుర్కోబోతున్నారో తెలుసుకుంటే వెన్నులోంచి వణుకు రావాల్సిందే !

ఇది మైనారిటీల కోసమని కొందరు లోలోపల ఏదో తెలియని గాంభీర్యంతో మాదాకా రాదన్న గుడ్డి నమ్మకంతో వున్నారు. కానీ అది ఎంత తప్పో ఈ పుస్తకం చెబుతోంది. అందరికాళ్ళకిందికీ నీళ్లు చేరుతున్నాయని ఫిన్లాండ్ ప్రధాని ఒక అబద్ధం ఆడినందుకు రాజీనామా చేశారు. కానీ ఇక్కడ హోం శాఖ, ప్రధాని సైతం సిఏఏ, యన్ఆర్‌సిల విషయంలో ఆడిన పది అబద్ధాల గురించి వింటే మీరు స్థిమితంగా ఉండలేరు. స్థిమితంగా ఉన్నారంటే మీకు రా బోయే ప్రమాదం గురించి తెలియదని అర్థం. వాళ్ళు పబ్లిక్ గానే చెబుతున్నారు. అవసరమైతే కౌటిల్యుడినో, మాకియవెల్లీనో, గోబెల్స్ నో అరువు తెచ్చుకోగల సమర్థులు.

తాతలు, తండ్రులు, ముత్తాతలు కూడా ఇక్కడే...నేనేమీ తూర్పు బెంగాల్ నుంచి వచ్చిన వాణ్ణి కాదు,ముస్లిం ని కాదు...నారక్తం అంతా హిందూ అనుకున్నవారికి సైతం అస్సాం లో 3 కోట్ల 30 లక్షల మందిని వడగట్టి 19 లక్షల మందిని పౌరులు కాదని తేల్చి పడేశారన్న విషయం తెలుసుకుంటే మనం అంతా ప్రమాదం అంచున ఉన్నామని అర్థం చేసుకోవాల్సిందే. జుబేదా బేగం కథ యీ విషయాన్ని కనువిప్పు కలిగిస్తుంది. ఓటర్ కార్డులు, తెగ గొప్పలు చెప్పుకున్న ఆధార్ కార్డు, పాస్పోర్ట్ లాంటివి కూడా చెల్ల వని కోర్టులే చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం మాడభూషిగారి ఈ పుస్తకం చదివిన వారికి అర్థం అవుతోంది.

ఎనిమిది భాగాలుగా ఉన్న ఈ పుస్తకంలో ఒక వర్తమాన చారిత్రక అవసరాన్ని ప్రతిభావంతంగా, సామాజిక బాధ్యతగా స్వీకరించి, ప్రజాపక్షాన నిలబడి, చాలా సాహసోపేతంగా రాశారు మాడభూషి శ్రీధర్ గారు. ఇలా రాయబూనడం ప్రస్తుత పరిస్థితుల్లో

ఒకింత సాహసమే అయినా, ఏ మాత్రం వెరువకుండా, సాధారణ పౌరులకే కాదు మేధో వర్గంగా వుంటూ జరగబోతున్న ప్రమాదం పట్ల పట్టింపు లేకుండా వున్న వారిని కూడా జాగరూకుల్ని చేసే విధంగా, అన్ని ప్రభుత్వ డాక్యుమెంట్ లను అనుబంధంలో చేర్చి, అవసరమైన ప్రతి చోటా రెఫరెన్స్ మెటీరియల్స్ ని సమకూర్చి, ఒక సమగ్రమైన సమాచారాన్ని అందించారు రచయిత.

కరోనా ఒక వైపు ఉపరితలం లో ప్రజా జీవితాన్ని భ్రష్టుపట్టిస్తున్న నేపధ్యంలో, పౌరపట్టిక తయారీలు ఒక అడుగు వెనక బడ్డట్టు తోస్తున్నా, మెడ మీద పెట్టిన ఈ కత్తి ఏ క్షణంలో అయినా ముందుకు దూసుకొచ్చే ప్రమాదం లేకపోలేదు!

డిటెన్షన్ కాంపులు అబద్ధమని బాజాప్తాగా చెప్పిన ప్రభుత్వ మాటలే అబద్ధం అని తేలింది.

అస్సాం గొల్పారాలో, బాసు మటారీ లో 22 అడుగుల గోడలు భయోత్పాతం కల్పిస్తున్నాయి. 46 కోట్ల తో ఇక్కడ నిర్మించే భవనాలు 'స్వదేశీ' విదేశీయులకే నన్నది భీతి కొల్పే నిజం.

"పోరడినా ? పౌరుడినా ?" అని నిలేస్తారు కాళోజీ. ఈరోజు ఈ దేశంలో ప్రతిఒక్కడికీ ఈ పరిస్థితి ఎలా వచ్చిందో చెప్పారు రచయిత. దేశమంటే మట్టీ కాదూ, మనిషీ కాదు..దేశమంటే పౌరుడోయ్ అంటూ పాడుకొనే 'పాడు' రోజులు ఎలా రాబోతున్నాయో సోదాహరణంగా వివరించారు.

ఒక ఫ్లో-చార్ట్ తో ప్రారంభించిన పుస్తకం ఆసాంతం జరగబోయే అనర్థాలకు, కావాల్సినన్ని డాక్యుమెంటరీ సాక్ష్యాలతో,రుజువులతో సిఏఏ, యన్‌పిఆర్, యన్‌ఆర్‌సిల త్రిశూల దాడి ఎలా జనజీవనాన్ని చిన్నాభిన్నం చేయబోతుందో చెపుతుంది.

రెండో భాగం లో 1955 పౌరసత్వ చట్టం గురించీ వాటి సవరణల వెనుక ఉన్న దురుద్దేశాలు 2019 సవరణ ఎలా కొంప ముంచబోతుందో సోదాహరణంగా చెప్పారు. మొదటి భాగం లో పౌరహక్కులకు చెందిన 5 నుంచి 11 వరకు గల ఆర్టికల్స్ పరిచయం చదివాక కొత్త హక్కులు తెచ్చుకోవడం అటుంచి ఉన్నవాటిని ఎలా కోల్పోతున్నామో అర్థం అవుతుంది.

ఇందులో ఏలికల పది అబద్ధాలకు సద్గురువులు సైతం ఎలా తమ అబద్ధాలను మద్దతుగా అందించారో అయిదో భాగంలో చెప్పారు.

నేనింకా "నా" నించి "మా" వరకే రాలేదు అంటారు కాళోజీ...ఎంత గొప్పగా అన్నారు! మాడభూషి గారు చేసిన ఈ ప్రయత్నం నిజంగా అలాంటిదే. ఈ పుస్తక పరమార్థం అదే! ఇది తనకోసం కాకుండా మనకోసం రాశారు రచయిత. మనందరికీ, మనలాంటి ఎందరికో అవసరపడే ఈ పుస్తకం చదివినవారంతా రచయిత లా "ఎవడ్రా నేను పౌరుణ్ణి కాదంది?" అని గట్టిగా అరిచి చెప్పాల్సిన తరుణం ఆసన్నమైందని గ్రహించాలి.

" నా పేరు రాసుకో ! నేను భారతీయుణ్ణి!!"అని చెప్పే చైతన్యాన్ని కలిగించే ఈపుస్తకం ఉపాధ్యాయులందరు చదువదగ్గది.

## మాజీ రాష్ట్ర పతి ప్రణభ్ ముఖర్జీ కన్నుమూత



రాజకీయాలలో అపరచాణుక్యుడిగా పేరుగాంచిన భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ (84) అనారోగ్యం కారణంగా ఆగస్టు 31నాడు న్యూఢిల్లీలోని ఆర్మీ రీసెర్చ్ అండ్ రెఫరల్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. మెదడులో రక్తం గడ్డకట్టడంతో ఆగస్టు 10 నాడు ఆసుపత్రిలో చేరిన ఆయనకు శస్త్రచికిత్స అనంతరం కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయింది. ఆ తర్వాత వెంటి లేటర్‌పై ఉంచి చికిత్స అందించినా కోలుకోలేకపోయారు.

భారత దేశ 13వ రాష్ట్రపతిగా 2012 నుండి 2017వరకు పదవినధిష్టించిన ప్రణభ్ ముఖర్జీ నాలుగు సార్లు రాజ్యసభ సభ్యునిగా, రెండు సార్లు లోక్‌సభ సభ్యునిగా ఎన్నికైనారు. దేశరాజకీయాలలో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ప్రధాన భూమిక నిర్వహించారు. కేంద్రంలో వాణిజ్య మంత్రిగా, విదేశీ వ్యవహారాలు, రక్షణ, ఆర్థిక మంత్రిత్వ శాఖలను నిర్వహించిన ఆయన 1991 నుండి 1996 వరకు కేంద్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆర్థిక మంత్రిగా ఉన్న కాలంలో ఆఫ్రికన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, ఆసియాడెవలప్ మెంట్ బ్యాంక్, ఇంటర్నేషనల్ మానిటరీఫండ్ మరియు ప్రపంచ బ్యాంకుల గవర్నింగ్ బాడీలలో బోర్డ్‌మెంబర్‌గా వున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ఓచిన్న గ్రామంలో మిరాటిలో జన్మించిన ఆయన తండ్రి స్వాతంత్ర్య సమరయోధుడు. ప్రణభ్‌ముఖర్జీ సంకీర్ణ ప్రభుత్వాల కాలంలో మిత్రపక్షాలను ఏకంచేయటంలో కీలకంగా వ్యవహరించారు. సిద్ధాంతపరమైన విబేదాలు తప్పితే ప్రతిపక్షాలను కూడ వ్యక్తిగత విమర్శలుకూడా చేయని నాయకుడు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ప్రాథమిక హక్కులకు విలువనిచ్చే వ్యక్తి. "మిణుకుమిణుకుమనే దీపపు బుడ్డ వెలుగులున్న గ్రామంలో పుట్టిపెరిగిన నేను ధగధగలాడే షాండియర్స్ వరకు చేరడమంటే కారణం దేశ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యమే దీనంతటికీ కారణమని" అనేవారు.

ప్రణభ్‌ముఖర్జీ 2019లో దేశం అత్యంత ప్రతిష్టాత్మక "భారతరత్న" పురస్కారం పొందారు. ప్రణభ్‌ముఖర్జీకి కుమారులు అభిజిత్ ముఖర్జీ, ఇంద్రజిత్ ముఖర్జీ, కుమార్తె శర్మిస్టా ఉన్నారు. ప్రణభ్ ముఖర్జీభార్య సుర్వా ముఖర్జీ 2015లో మరణించారు.

ప్రణభ్ ముఖర్జీ మరణం పట్ల రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్, ప్రధాని, ప్రతిపక్ష నాయకురాలు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వారం రోజులు సంతాపదినాలుగా ప్రకటించింది.

# రాష్ట్ర వ్యాప్తంగా యస్‌టిఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం

**జోగులాంబ గద్వాల:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానంలో విద్య కేంద్రీకరణను, వ్యాపారీకరణను ఖండిస్తున్నా మని జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ అన్నారు జిల్లా కార్యాలయం నందు యస్‌టిఎఫ్‌ఐ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 21వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆగస్టు 12న యస్‌టిఎఫ్‌ఐ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ, ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన యన్ఈపి -2020 కార్పోరేట్ సంస్థలకు,విద్య ప్రవేటీకరణకు, కాషాయీకరణ కు దోహదం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చక్రధర్ ,హుసేన్ ,రాఘవులు, రవి, సుదర్శన్, కృపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం బడుగులు పేదలకు విద్యను దూరం చేసిదిగా ఉన్నదని రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు అన్నారు. సూర్యాపేట జిల్లా కార్యాలయం ముందు స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 21వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. కె. సయ్యద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ సోమయ్య, జిల్లా కార్యదర్శులు సిహెచ్ వీరారెడ్డి, మన్నె యాదగిరి, బండ్ల రమేష్, వై లింగయ్య, డి.బాలాజీ మొదలగు వారు పాల్గొన్నారు.

**ఖమ్మం:**

విద్యకేంద్రీకరణ, వ్యాపారీకరణ, కార్పోరేటీకరణ, కాషాయికరణకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు పోరాడాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (యస్టీయఫ్ఐ) 21వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యస్టీయఫ్ఐ పతాకాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లూరి. వీరబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జివి నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, పి.సురేష్, కంభం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**మంచిర్యాల:**

యస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల రాజవేణు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానం రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్ధంగా ఉందని అన్నారు. 3,5,8 తరగతుల విద్యార్థులకు దేశవ్యాప్తంగా సెన్సస్ పరీక్షలు పెట్టడం అంటే పరీక్షా విధానాన్ని కేంద్రీకృతం చేసి రాష్ట్రాల బోర్డ్ పరీక్షల ప్రాధాన్యత ను తగ్గిస్తుందని, గ్రామీణ ప్రాంత బడుగు బలహీన వర్గాల విద్యార్థులు బడికి దూరమయ్యే ప్రమాదమున్నదని అన్నారు. 3-18 సంవత్సరాల నిర్బంధ విద్య అమలు చేయాలంటే విద్యాహక్కు చట్టాన్ని సవరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాథోడ్ దిలీప్,తాండూర్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం సంపత్ పాల్గొన్నారు.

**సిద్ధిపేట:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానంలో విద్యా కేంద్రీకరణ, వ్యాపారీకరణను ఖండిస్తున్నా మని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, యాదగిరిలు అన్నారు. సిద్దిపేట జిల్లా,గజ్వేల్ డివిజన్ కార్యాలయం యందు యస్‌టిఎఫ్ఐ 21వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యస్‌టిఎఫ్ఐ పతాకాన్ని సీనియర్ నాయకులు సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధాకర్, వలీ అహ్మద్, సిఐటియు నాయకులు ఎల్లయ్య, కె.కుమార్, యస్ఎఫ్ఐ నాయకులు రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

**వనపర్తి:**

జిల్లా కార్యాలయంలో యస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి. కృష్ణయ్య గారి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకుడు రాచాల రామన్‌గౌడ్ పతాకావిష్కరణ చేశారు. తదుపరి డి.కృష్ణయ్య మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని సవరించాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా దాదాపు 20 సంఘాల భాగస్వామ్యం తో పది లక్షల మంది ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహిస్తూ విద్యావ్యవస్థ ను పటిష్టం చేసేందుకు యస్‌టిఎఫ్ఐ పోరాటాలు చేస్తున్నదని, సిపియస్ రద్దు చేయాలని దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోరెల్లి వెంకటేష్, శ్రీకాంత్ గౌడ్, సాబేర్, అయోధ్యరాముడు, మధు తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్:**

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 21 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆగస్టు 12 నాడు టీఎస్.యు.టి.ఎఫ్ కార్యాలయంపై రాష్ట్ర కోశాధికారి ఎన్.కిష్టయ్య గారు జెండా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో విద్యారంగ సమస్యలకై కృషి చేస్తున్న సంఘం యస్‌టిఎఫ్ఐ అని, ఒక దేశం ఉన్నత స్థాయిలో ఉండాలంటే శాస్త్రీయ విద్యే కీలకమని ప్రజాస్వామిక,లౌకిక విలువలు కలిగి ఉండే విధంగా విద్యావిధానం ఉండాలని, అంతరాలను పెంచేవిధంగా ఉండకూడదని కానీ ప్రస్తుతం అమలులోకి వచ్చిన నూతన జాతీయ విద్యావిధానం- 2020 వీటికి తిలోదకాలు ఇచ్చిందని అన్నారు.జాతీయ విద్యా విధానం రూపకల్పనలో

నిపుణుల అభిప్రాయాలను తీసుకోకుండా ప్రస్తుతం అమలులోకి పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండా వచ్చిన సూచనలను సైతం ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా అమలుకు పూనుకోవడం సరైంది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జయంతి, హేమంత్ కుమార్‌లు పాల్గొన్నారు.

**వికారాబాద్:**

విద్యలో ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ, కార్పొరేటీకరణలకు వంతపాడుతున్న నూతన విద్యావిధానంలో రాజ్యాంగ విలువలకు అనుగుణంగా సమూల మార్పులు తక్షణమే చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బందెప్ప డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో టియస్‌యుటిఎఫ్ కార్యాలయంలో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిల్లా కోశాధికారి పవన్‌కుమార్, కార్యదర్శి బాబురావులు నాయకులు పరమేష్, వినోద్, రాములు, శ్రీనివాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండ:**

**నూతన జాతీయ విద్యావిధానంలోని లోపాలను సవరించి అమలు చేయాలి-ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 21వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ 2019 నూతన జాతీయ విద్యావిధానంలో కొన్ని విషయాలను కేంద్ర ప్రభుత్వ పున:సమిక్షించాలని, సవరణకోసం అనేక ప్రతిపాదనలు పెట్టినప్పటికీ ఏకపక్షంగా అమలుకోసం పూనుకొన్నదని, ప్రభుత్వ విద్యారంగం బలోపేతంకోసం జిడిపిలో బడ్జెట్ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కరోనా వలన ఉపాధి కోల్పొయి కనీస అవసరాలకు ఇబ్బంది పడుతున్న ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు నిత్యావసర వస్తువులను అందచేశారు. ఎమ్మెల్సీ అందజేశారు. ప్రైవేటు పాఠశాలల సమస్యలపై ముఖ్యమంత్రి కి ప్రాతినిధ్యము చేసినట్లు తెలిపారు. కార్యక్రమములో పాల్గొన్న జిల్లా విద్యాశాఖాధికారి బి. బిక్షపతి మాట్లాడుతూ సామాజిక అవగాహనతో ఇబ్బంది పడుతున్న ప్రైవేటు ఉపాధ్యాయులకు సహాయం చేయటం చాలా అభినందనీయమని ప్రైవేటు యాజమాన్యాల నుండి ప్రైవేటు టీచర్స్‌కు రావలసిన వేతన బకాయిలు ఇప్పిస్తామని తెలిపారు. అంతకుముందు యస్‌టిఎఫ్ఐ పతాకాన్ని సీనియర్ నాయకులు పి. విద్యాసాగర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శులు యం. రాజశేఖర్‌రెడ్డి, జి. నాగమణి జిల్లా ప్రధానకార్యదర్శి ఎడ్ల సైదులు కోశాధికారి పి. వెంకటేశం ప్రైవేటు టీచర్స్ సంఘం బాధ్యులు పి. సోమయ్య జిల్లా కార్యదర్శులు సిహెచ్. రామలింగయ్య, మురళయ్య, గేర నరసింహా, నర్రశేఖర్‌రెడ్డి జిల్లా కార్యదర్శులు మల్లేశం, నాగిరెడ్డి, సిహెచ్ రవీందర్ ఆర్. రవిందర్, పి. సైదులు, బి. నాగయ్య, ఏ. నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి:**

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 21 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో యస్‌టిఎఫ్ఐ పతాకావిష్కరణ జరిగింది. అనంతరం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి టి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ న్యూ ఎడ్యుకేషన్ పాలసీలో మార్పులు చేయాలని, "విద్య కేంద్రీకరణ- వ్యాపారీకరణ- కార్పొరేటీకరణ- కాషాయీకరణ" దిశగా వెలుందని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, జిల్లా కార్యదర్శి బి. సాయితేజ, జే. వీరారెడ్డి, నాయకులు విజయానంద్, సింహాచలం, సురేష్, అంజయ్య, కృష్ణ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఆన్‌లైన్ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలి-ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**

కోవిడ్-19 మహమ్మారి కారణంగా 158 రోజులుగా విద్యార్థులు బడికి దూరమయ్యారని ఈ నేపథ్యంలో ఆన్‌లైన్‌లో కొందరు విద్యార్థులు ఆన్‌లైన్ లేని విధ్యారులు ఎందరో... కావున గ్రౌండ్ రియాలిటీ కొరకు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖాముఖి కార్యక్రమం స్థానిక బాల్‌వాడి పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. తమకున్న ఇబ్బందులు, ఆన్‌లైన్‌వలన కలిగే ప్రయోజనాలు, నష్టాలను ఎమ్మెల్సీగారితో చర్చించినారు. ప్రభుత్వమే తమ అందరికీ స్మార్ట్ ఫోన్స్ సౌకర్యం కల్పించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ఈ మహమ్మారి ఇప్పట్లో అంతం అయ్యే సూచనలు కనిపించడం లేదని, ఎక్కువ కాలం విద్యార్థులు చదువుకు దూరమవ్వడం మంచిదికాదన్నారు. అలాగే ఆన్‌లైన్‌లోని ప్రత్యామ్నాయాలను మనం వినియోగించుకోవాలన్నారు. టి-శాట్ ద్వారా పాఠ్యాంశ బోధనను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు కూడ నూతన మార్గాలను అన్వేశించి మెరుగైన పద్దతులను అవలంభించి ఆన్‌లైన్ విద్యకు సహకరించాలని, విద్యార్థుల సందేహాలను ఫోన్ ద్వారా నివృత్తి చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడ మన బడి మూసివుండవద్దని, బడిని తెరవడం ద్వారా తల్లిదండ్రులకు మనం భరోసా ఇవ్వవచ్చు అన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 'పెన్షన్ విద్రోహదినం'
# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలంటూ నిరసనలు

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండుతో నిర్వహిస్తున్న 'పెన్షన్ విద్రోహదినం' నిరసనలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడ్డాయి. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పాఠశాలలు, మండలకేంద్రాలవద్ద ఉద్యోగులు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రదర్శనలు నిర్వహించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షన్ పబ్లిక్‌సెక్టర్ & కాంట్రాక్టు ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపు మేరకు యుయస్‌పిసి, జాక్టో ఇతర ఉద్యోగ సంఘాలనేతలు వారివారి కార్యాలయాల వద్ద భోజన విరామసమయంలో ప్రదర్శనలు నిర్వహించారు. రాష్ట్ర కేంద్రం హైద్రాబాద్‌లో ఐక్యవేదిక రాష్ట్ర స్టీరింగ్ కమిటీనాయకులు కె. జంగయ్య, చావరవి, సంపత్‌కుమార్, జి. సదానంద్‌గౌడ్, కె. భూపాల్,కృష్ణుడు పాల్గొన్నారు.

**సిపిఎస్ రద్దయ్యేదాకా పోరాడుతాం – ఐక్యవేదిక నాయకులు**

సిపిఎస్ రద్దుకోసం విశాల ఐక్య ఉద్యమాన్ని నిర్మించి పోరాడుతామని ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు పబ్లిక్& కాంట్రాక్టు ఉద్యోగుల ఐక్య వేదిక నాయకులు స్పష్టం చేశారు. సిపిఎస్ రద్దు కోరుతూ మంగళవారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ విద్రోహదినం పాటించారు. నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించి జిల్లా కలెక్టర్లు, ఆర్డీఓ/ తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించారు. హైదరాబాద్ లో ప్రజారోగ్య శాఖ డైరెక్టరేట్ వద్ద, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శనలు జరిగాయి. సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదికగా ఆన్లైన్ బహిరంగ సభను నిర్వహించారు. ఐక్యవేదిక స్టీరింగ్ కమిటీ సభ్యులు సంపత్ కుమార్ స్వామి, సదానందంగౌడ్, జంగయ్య, సుభాకరరావులు అధ్యక్షవర్గంగా వ్యవహరించగా ఇతర స్టీరింగ్ కమిటీ సభ్యులు నలభై మంది వివిధ ప్రాంతాలనుండి మాట్లాడారు. సుమారు యాభై వేలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్టు ఉద్యోగులు ఫేస్బుక్ యూట్యూబ్ ల్లో లైవ్ లో వీక్షించారు. ఈ సభలో వక్తలు మాట్లాడుతూ సిపిఎస్ పాపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమాన వాటా ఉందన్నారు. ప్రభుత్వ పెన్షన్ ఉద్యోగుల హక్కని అది ఎవరి దయా దాక్షిణ్యాలతో ఇచ్చేది కాదని స్పష్టంచేశారు. ఉద్యోగుల కుటుంబాల సామాజిక భద్రతకు గొడ్డలి పెట్టుగా ఉన్న సిపిఎస్ అంతంకోసం జరిగే పోరాటంలో అన్ని సంఘాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ ఐక్యత సిపిఎస్ రద్దుతో పాటు పెండింగ్ లో ఉన్న పిఆర్సీ, డిఎ, పదోన్నతులు, బదిలీలు, కనీస వేతనాలు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ వంటి సమస్యల సాధన కోసం కొనసాగుతుందని తెలిపారు.

**సిద్దిపేట:**

రాష్ట్ర వ్యాప్తంగా లక్షా నలభై వేల మంది ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని(సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్ తో సెప్టెంబర్1న కలెక్టర్ కార్యాలయం ఎదుట ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టరేట్ అధికారులు ఏవో కె. విజయ ప్రకాష్ రావుకు మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్యవేదిక జిల్లా నాయకులు జి.తిరుపతి రెడ్డి , టీ.యాదగిరి, టీ.రాజిరెడ్డి, బి.చంద్రభాను, కె.రామస్వామిలు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పాత పెన్షన్ విధానాన్ని ఉద్యోగులందరికీ అమలుచేస్తామని కెసిఆర్ గతంలో ఇచ్చిన హామీని మరచిపోయారని అన్నారు.

**పెద్దపల్లి:**

పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, పబ్లిక్ సెక్టార్ & కాంట్రాక్టు ఉద్యోగుల ఐక్యవేదిక. ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన తర్వాత జిల్లా రెవెన్యూ అధికారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. సిపియస్ రద్దు చేసి ఓపియస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు గోల్కొండ శ్రీధర్, సంతోష్ కుమార్, డాక్టర్ టి శ్రీనివాస్, పోరెడ్డి దామోదర్ రెడ్డి, పాకాల అశోక్ రెడ్డి, మెరుగు సతీష్ కుమార్, ఎ. శ్రీనివాస్, ఏ .తిరుపతి , సి హెచ్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**రంగారెడ్డి:**

ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గాలయ్య మాట్లాడుతూ అన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు సంఘటితంగా పోరాటం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. క్రియాశీల ఉద్యమాల ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు. అనంతరం ఆర్‌డిఓకు వినతి పత్రం సమర్పించారుఈ కార్యక్రమంలో బి. రాములయ్య, రాజమణి, మహిపాల్, ప్రభాకర్, శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**జోగులాంబ గద్వాల:**

తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు మరియు కాంట్రాక్ట్ ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపునుసరించి పెన్షన్ విద్రోహదినం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపియస్ రద్దు కోసం 16 సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటం చేస్తున్నప్పటికి పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. ముఖ్యమంత్రి 2018 నవంబర్ 26న ఉద్యోగులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, 2018 జులై నుండి పిఆర్‌సిని అమలు చేయాలని, సర్వీస్ రూల్స్ అమలు చేసి పదోన్నతులు కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో గోపాల్, చెన్నకేశవ్, యండి. యునుష్‌పాషా, కె. ప్రకాశం, యస్. చక్రధర్, యు. రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట:**

పెన్షన్ విద్రోహ దినంగా 2004 సెప్టెంబర్ 1 నుంచి అమలు అవుతున్న సిపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ జరుపుకుంటున్న కార్యక్రమాన్ని పురస్కరించుకొని సిహెచ్ రాములు రాష్ట్ర కార్యదర్శి నేతృత్వంలో సూర్యాపేటలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన నిర్వహించారు. సిపిఎస్ రద్దు చేసే వరకు ఉపాధ్యాయులు విశ్రమించ కుండా ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని తెలియజేశారు.

**యాదాద్రిభువనగిరి:**

ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల & కాంట్రాక్టు ఉద్యోగుల ఐక్యవేదిక రాష్ట్రకమిటీ పిలుపు మేరకు సిపియస్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పిఆర్‌సి ప్రకటించాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలనే డిమాండ్లతో ఆర్‌డిఓ కార్యాలయం ముందు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమములో ఐక్యవేదిక జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మెతుకు సైదులు, ముక్కెర్ల యాదయ్య, పి. సత్తయ్య, యం. సత్తయ్య నాయకులు గుజ్జబాలయ్య, మామిడి ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

### సంఘబాధ్యతలు సంతృప్తినిచ్చాయి రాష్ట్ర కార్యదర్శి యం. అంజనేయులు

విద్యారంగ వికాసం, ఉపాధ్యాయ సంక్షేమం కోసం జరుగుతున్న కృషిలో భాగస్వామిని కావడం, వృత్తి ధర్మాన్ని, సంఘ బాధ్యతలను రెండింటినీ బ్యాలెన్స్ చేసుకొని నిజాయితీగా పని చేసే తత్వాన్ని నూరిపోసిన టియస్‌యుటిఎఫ్ సూత్రబద్ధవైఖరి, దిశానిర్దేశము జీవితంలో మరచిపోలేనివని రాష్ట్ర కార్యదర్శి యం. అంజనేయులు అన్నారు. తానుపదవీవిరమణ పొందుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాప్రాలో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి బాలమణి అధ్యక్షతన జరిగిన అభినందన సభలో చేసిన సత్కారానికి కృతజ్ఞతాభి వందనాలు తెలియజేస్తూ ప్రసంగించారు. జీవితంలో నిజాయితీతో ప్రశ్నించే తత్వం ఎంతటి శక్తివంతమైనదో ప్రాక్టికల్‌గా ఉన్నతాధికారులను అవకతవకలపై నిలదీసి ప్రశ్నిస్తున్నప్పుడు అర్థమైందని అన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వాయిస్‌ఆఫ్ తెలంగాణ టీచర్ ప్రధాన సంపాదకులు పి. మాణిక్‌రెడ్డి ప్రసంగిస్తూ సంఘబాధ్యతల్లో అంజనేయులు ప్రతి సందర్భంలోనూ ఉపాధ్యాయ ఉద్యమానికి ప్రాధాన్యతనిస్తూ తనకున్న హోదాను ఒక ప్రత్యేక బాధ్యతగా తీసుకున్నాడని అన్నారు. కార్యకర్తలందరికీ ఆత్మీయుడిగా, మార్గదర్శిగా నిరంతర కృషి ద్వారా కొత్త ఉత్సాహాన్ని నింపుకుని పనిచేసేవారని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమనిర్మాణంలో క్లిష్ట పరిస్థితులలో స్వార్థంతో కాకుండా విశాల దృక్పథంతో నిలబడ్డ నిఖార్సైన వైఖరికలిగిన నాయకుడని అన్నారు. ఈ తరుణంలో కుటుంబ సభ్యులకు ఉద్యమభాగస్వామిగా రెండున్నర దశాబ్దాలకాలం తోడ్పాటు నందించినందుకు గాను వ్యక్తిగతంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి బాలమణి మాట్లాడుతూ అంజనేయులు పాఠశాలలో ఏనాడు లీడర్‌ననే వైఖరి ప్రదర్శించేవాడు కాదని అందరితోపాటు తాను ఉపాధ్యాయుడినే నంటూ విధి నిర్వహణలో ఏమాత్రం తేడా రానిచ్చేవాడు కాదని అన్నారు. ఈ కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి జయసింహారెడ్డి, ఉపాధ్యక్షులు జి. వందన, పి. రమేశ్‌కుమార్, కార్యదర్శులు యస్. రాజశేఖర్, పి. జగన్నాథ్, పి.మహిపాల్‌రెడ్డి, డియల్ ప్రసన్నకుమారి, జనార్ధన్, శ్రీశైలం, కాప్ర, కీసర, మల్కాజ్‌గిరి మండల బాధ్యులు పాల్గొన్నారు. అంజనేయులు, మంజుల వాణిదంపతులను పాఠశాల పక్షాన ఘనంగా సత్కరించారు.

### ఆన్లైన్‌లో టిఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) 2020-21 సంవత్సరానికి ఆన్లైన్ సభ్యత్వ నమోదును గురువారం టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎ నర్సిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. కోవిడ్ కారణంగా పాఠశాలలు ప్రారంభం కాకపోవటం, ఉపాధ్యాయులను ప్రత్యక్షంగా కలుసుకునే అవకాశం లేకపోవడంతో ఆన్లైన్ ద్వారా ఉపాధ్యాయుల సభ్యత్వం సేకరించటానికి టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ ఏర్పాట్లు చేసింది.

ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి నిర్మాణాత్మక కృషి చేస్తున్న టిఎస్ యుటిఎఫ్ సంఘంలో సభ్యులుగా చేరి బలోపేతం చేయాలని కోరారు. అభివృద్ధి చెందిన

సాంకేతికతను వినియోగించుకోవటంలో ముందుంటున్నందుకు రాష్ట్ర కమిటీని అభినందించారు. ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారి సృష్టించిన అననుకూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకుంటున్నామన్నారు. సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు, సంఘ సమావేశాలు ఆన్లైన్ లో నిర్వహిస్తున్నామన్నారు. మండల శాఖల ద్వారా అన్ని జిల్లాల్లో సెప్టెంబర్ నెలాఖరువరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందని, ఉపాధ్యాయులందరూ టిఎస్ యుటిఎఫ్ లో సభ్యులుగా చేరాలని, సంఘ కార్యక్రమాల నిర్వహణ కోసం ఆర్థిక సహకారాన్ని అందించి ఆదరించాలని కోరారు. వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక ప్రధాన సంపాదకులు పి మాణిక్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు ఎంఎకె దత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య మహబూబ్ నగర్ నుండి తొలుత ఆన్లైన్ లో తన సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు.

**అన్‌లాక్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉత్తర్వులు సవరించాలి**

**విద్యామంత్రికి జాక్టో, యుయస్పీసీ ప్రాతినిధ్యం.**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లాక్ డౌన్ 4 మార్గదర్శకాల ప్రకారం ఈనెలాఖరు వరకు పాఠశాలలు ప్రారంభించడానికి అనుమతి లేదని, సెప్టెంబర్ 21 తర్వాత ప్రతిరోజూ 50 శాతం ఉపాధ్యాయులు మాత్రమే పాఠశాలలకు హాజరయ్యేందుకు అనుమతించాలని ఉన్నందున సదరు ఆదేశాలను విద్యాశాఖ అమలు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి(జాక్టో), ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుయస్పీసీ) పక్షాన జి సదానందంగౌడ్, చావ రవి బుధవారం నాడు విద్యామంత్రి సబితా ఇంద్రారెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆగస్టు 27 నుండి ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరై పిల్లలను డిజిటల్ క్లాసులు వినటానికి సిద్ధం చేశారు.. సెప్టెంబర్1 నుండి డిజిటల్ క్లాసులు కూడా విజయవంతంగా ప్రారంభమైనాయి. ఇకనుండి ఉపాధ్యాయులు ఇంటివద్దనుండైనా విద్యార్థులను పర్యవేక్షణ చేయగలుగుతారు. ఈ వారం రోజుల్లోనే పాఠశాలలకు హాజరైన ఉపాధ్యాయులు పలువురికి కోవిడ్ సోకడంతో ఇతర ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. కనుక జిఓ 120 లోని నిబంధనలు అమలు చేయాలని చేసిన ప్రాతినిధ్యానికి విద్యామంత్రి సబితా ఇంద్రారెడ్డి సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ గత వారం రోజులుగా ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరై చేసిన కృషి ఫలితంగా డిజిటల్ క్లాసులు విజయవంతంగా ప్రారంభమైనాయని, అందుకు ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రెండు మూడు రోజుల్లో డిజిటల్ క్లాసులు గాడిన పడతాయని, తదుపరి రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఉర్దూ, ఇంగ్లీషు మీడియం క్లాసుల నిర్వహణ, వర్క్ షీట్ల తయారీ పై ఈరోజు విద్యాశాఖ అధికారులతో జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకుంటామన్నారు.

**ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి**

ఐదేళ్ళుగా నిలిచిపోయిన ఉపాధ్యాయుల పదోన్నతులు, ఎనిమిదేళ్ళుగా ఎదురు చూస్తున్న అంతర్జిల్లా బదిలీలను పాఠశాలల ప్రారంభానికి ముందే చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశం కె జంగయ్య అధ్యక్షతన దృశ్య మాధ్యమ పద్దతిలో ఆగస్టు 29న జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన జాతీయ విద్యా విధానం నైపుణ్యం కలిగిన కార్మికులను కార్పోరేట్ కంపెనీలకు చౌకగా అందించటానికి మాత్రమే ఉపయోగపడుతుందన్నారు. మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకునే విద్యావిధానానికి బదులు ప్రాచీన భాషలు, సంస్కృతి పేరిట తిరోగమన విద్యను నేర్పే ఆలోచన సమంజసం కాదన్నారు. ఐఆర్, పిఆర్సీలపై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుస్తారని ప్రశ్నించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఐక్యంగా ఉద్యమించినప్పుడే పాలకులు దిగివస్తారని అన్నారు. ఎస్టీఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు ఎం సంయుక్త సందేశం ఇస్తూ రైల్వే రూట్లు, విమానాశ్రయాలు ప్రైవేటుకు అప్పగింత చూస్తుంటే కేంద్ర ప్రభుత్వం కరోనా కట్టడి కంటే ప్రజల సంపదను కార్పోరేట్ కంపెనీలకు దారాదత్తం చేయుటానికే ఉత్సాహం చూపుతున్నట్లుందన్నారు. ప్రధాన కార్యదర్శి చావ రవి కరోనా లాక్డౌన్ కాలంలో సంఘం నిర్వహించిన సహాయ కార్యక్రమాలు, సర్వే, ఐక్య ఉద్యమాలు తదితర కార్యక్రమాలను వివరించారు. ప్రధాన సంపాదకులు పి మాణిక్ రెడ్డి పత్రిక నివేదికను, కోశాధికారి కిష్టయ్య ఆర్థిక నివేదికను వివరించారు. 33 జిల్లాల ప్రతినిధులు సమావేశంలో మాట్లాడారు.

**ఆమోదించిన తీర్మానాలు:**

రాష్ట్రాల హక్కులను హరించే కేంద్రీకరణ, వ్యాపారీకరణను, కాషాయీకరణను ప్రోత్సహించే కేంద్ర ప్రభుత్వ జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలి.

పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని 1.07.2018 నుండి నూతన వేతనాలు అమలు చేయాలి. వాయిదా వేసిన మూడు నెలల వేతనాలు, పెన్షన్ల బకాయిలు వెంటనే నగదు రూపంలో చెల్లించాలి.

జులై 2019, జనవరి 2020 డిఎ వాయిదాలను విడుదల చేయాలి.

పండితులు, పిఈటి పోస్టుల అప్గ్రేడేషన్ తో సహా ఉపాధ్యాయుల పదోన్నతులను వెంటనే చేపట్టాలి. ఉపాధ్యాయుల అంతర్జిల్లా మరియు సాధారణ బదిలీలు నిర్వహించాలి. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్దరించాలని, సెప్టెంబర్1 న ఐక్య వేదిక పిలుపు మేరకు పెన్షన్ విద్రోహదినంగా పాటించాలి. అదేరోజు సాయంత్రం ఆన్లైన్ బహిరంగ సభలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలి.

స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు పూర్తి అధికారాలు ఇవ్వాలి.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అందరూడిజిటల్ క్లాసులు వినేటట్లు సౌకర్యాలు కల్పించాలి. వర్క్ షీట్లను ప్రభుత్వమే ప్రింట్ చేసి విద్యార్థులకు సరఫరాచేయాలి. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకులోబడి 50% ఉపాధ్యాయులనే పాఠశాలలకు అనుమతించాలి. దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న కెజిబివి, మోడల్ స్కూల్, గురుకుల, ఎయిడెడ్ తదితర ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి.

**జాతీయ విద్యావిధానాన్ని తిరస్కరించండి యస్టిఎఫ్ఐ సిఈసి పిలుపు**

విద్యారంగంలో కేంద్రీకరణ, వ్యాపారీకరణ, కాషాయీకరణలను పెంపొందించి సామాజిక అసమానతలను మరింతగా పెంపొందించే కేంద్ర ప్రభుత్వ నూతన జాతీయ విద్యావిధానాన్ని తిరస్కరించాలని యస్టిఎఫ్ఐ కేంద్ర కార్యవర్గ సమావేశం పిలుపునిచ్చింది.

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(యస్టిఎఫ్ఐ) కేంద్ర కార్యవర్గ సమావేశం ఆగస్టు 23న ఆన్లైన్లో జరిగింది. యస్టిఎఫ్ఐ అధ్యక్షులు అభిజిత్ ముఖర్జీ అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి సిఎన్ భార్తీ సమావేశాన్ని ప్రారంభించి నిర్వహించారు. జాతీయ విద్యావిధానం, సిబిఎస్ఈ సిలబస్లో తొలగించిన పాఠ్యాంశాలు కేంద్రప్రభుత్వ నిజస్వరూపానికి నిదర్శనంగా ఉన్నాయని భార్తీ అన్నారు. దేశంలోని అభ్యుదయ వాదులు, విద్యావేత్తలు యన్ఈపిపైన ఆందోళన చెందుతున్నారని, పలు అభ్యుదయ, సామాజిక సంస్థలు "రిజక్ట్ యన్ఈపి" క్యాంపైన్ నిర్వహిస్తున్నాయన్నారు. యస్టిఎఫ్ఐ ఆధ్వర్యంలో సైతం "రిజక్ట్ యన్ఈపి" క్యాంపైన్ నిర్వహించాలని ప్రతిపాదించారు. యన్ఈపిపై సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. సెప్టెంబర్ 1 నుండి 20 వరకు "రిజక్ట్ యన్ఈపి" ఆన్లైన్ సిగ్నేచర్ క్యాంపైన్ నిర్వహించి లక్ష సంతకాలు సేకరించాలని, సెప్టెంబర్ 5న యన్ఈపిలో ప్రజావ్యతిరేక అంశాలపై భారత రాష్ట్రపతికి మెమోరాండమ్ సమర్పించాలని, అదే మెమోరాండమ్ను రాష్ట్ర, జిల్లాశాఖలు స్థానిక అధికారుల ద్వారా రాష్ట్ర పతికి వినతి పత్రాలు పంపించాలని సమావేశం కోరింది.

యన్ఈపిలోని ప్రతికూల అంశాలపై మెమోరాండమ్ రూపొందించటానికి యస్టిఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు జాయింట్ జనరల్ సెక్రటరీ కె.సి. హరికృష్ణన్, కోశాధికారి ప్రకాశ్ మహంతి, ఉపాధ్యక్షులు కె. రాజేంద్రన్, మహవీర్ సిహాగ్, చావరవి సభ్యులుగా సబ్కమిటీ ఏర్పాటైంది. ఈ సబ్కమిటీ 27న సమావేశమై చర్చించి మెమోరాండమ్ రూపొందించాలని నిర్ణయమైంది. ఈ సమావేశంలో రాష్ట్రం నుండి యం. సంయుక్త, చావరవిలతోపాటు 18 రాష్ట్రాల నుండి 25 ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**కెజిబివి, యుఆర్యస్ సిబ్బందిని క్రమబద్దీకరించాలి.**

కెజిబివి, యుఆర్యస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై ఆగస్టు 16న టియస్యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వెంటనే సిబ్బందిని క్రమబద్దీకరించాలని డిమాండ్ చేసింది. వెబినార్ టియస్యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్. దుర్గాభవాని అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్షులు జంగయ్యగారు ప్రారంభించారు. ఈ వెబినార్కు ముఖ్యఅతిథిగా హాజరైన అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతమున్న ఆర్థిక సంక్షోభం నుండి బయటపడాలంటే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పూర్తిస్థాయి వేతనాలు చెల్లించినట్లయితే కొనుగోలుశక్తి పెరిగి జీవన ప్రమణాలు మెరుగు పడతాయని, ప్రభుత్వాలు ఉద్యోగవ్యతిరేక విధానాలు మానుకోవాలని కెజిబివి, యుఆర్యస్ సిబ్బందిని క్రమబద్దీకరించాలని అన్నారు. అధ్యక్షులు కె. జంగయ్య మాట్లాడుతూ కెజిబివి, యుఆర్యస్లలో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది తీవ్రమైన శ్రమదోపిడికి, ఒత్తిడికి గురవుతున్నారని, సమాన పనికి సమాన వేతనం అని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఇప్పటివరకు ఆచరణకు నోచుకోలేదు. తెలంగాణలో టిఆర్యస్ అధికారంలోకి వస్తే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వ్యవస్తే ఉండదని ప్రకటించిన కెసిఆర్ అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తకపోవడం శోచనీయమని అన్నారు.

కెజిబివి, యుఆర్యస్లు రెసిడెన్షియల్ సిస్టమ్లో పనిచేయడం వలన అదనపు శ్రమ ఉన్నా హక్కులు, వేతనాల విషయంలో ప్రధానంగా కెజిబివిలలో పనిచేస్తున్న వారంతా 100% మహిళలే కావడం వలన వారికున్న సమస్యల కనుగుణంగా ప్రత్యేక సెలవులు, ప్రసూతి సెలవులు ఇతర సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులంటూ చిన్నచూపు చూస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ స్కీముగా ఉన్న కెజిబివిలలో ఇతర రాష్ట్రాలలో ఇస్తున్న వేతనాలలో సగం

కూడా ఇవ్వకుండా, స్కీమ్‌లో నిర్దేశించిన దానికంటే రెట్టింపు పని చేయించుకుంటూ శ్రమదోపిడికి పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. కెజిబివి, యుఆర్‌యస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై టియస్‌యుటిఎఫ్ రాజీలేని పోరాటాలను నిర్వహిస్తున్నదని దాని ఫలితంగానే ఆటోమేటిక్ రెన్యువల్, ఆదివారం పండుగ రోజులలో పనిచేసినందుకు గాను వీక్లీ ఆఫ్, సాధించుకున్నామని అన్నారు. 2018 సెప్టెంబర్ 4 డియస్‌ఈ ముట్టడి, అరెస్టుల ఫలితంగా సాధించిన 12 నెలల శాలరీ ముఖ్యమైనవి. ఈ 12 నెలల జీతంను సాధించుకోక పోయినట్లయితే ఇప్పుడున్న కరోనా నేపథ్యంలో జీతాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురికావాల్సి వచ్చేది. ఈ విజయాల వెనుక ఉన్న ఏకైక సంఘం టియస్‌యుటిఎఫ్ మాత్రమే అని మనం గర్వంగా చెప్పుకోవచ్చని అన్నారు. టియస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావరవి మాట్లాడుతూ కెజిబివి, యుఆర్‌యస్‌లలో పనిచేస్తున్న సిబ్బంది వేతనాలలో అసమానతలు చూపిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం కరోనా నేపథ్యంలో ప్రత్యేక్ష పోరాటాలకు అవకాశం లేనందున, ప్రత్యామ్నాయ పోరాటాల ద్వారా మన సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో 33 జిల్లాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సాన అంజయ్య మృతి



కరీంనగర్ జిల్లా యుటిఎఫ్ ఉద్యమ ప్రారంభకుల్లో ఒకరు సాన అంజయ్య (86) ఆగస్టు 28న మరణించారు. రిటైర్ అనంతరం అడ్వకేట్‌గా పనిచేస్తున్న సాంబయ్య రాజకీయ అర్థశాస్త్రం తదితర ఉద్యమతరగతులు సులువుగా సాధారణ సభ్యులు, శ్రేణులకు అర్థమయ్యే విధంగా బోధించేవారని, వారి మరణం తీరని లోటని అన్నారు.

కరీంనగర్ జిల్లా యుటియఫ్ ప్రారంభ సమయంలో జిల్లా కమిటి సభ్యులుగా 1978 నుండి 1986 వరకు జిల్లా ప్రధాన బాధ్యులుగా, ఉపాధ్యాయ రంగానికి, విద్యారంగానికి ఎన్నో సేవలందించిన సాన అంజయ్య మరణించడం ఉద్యమానికి పెద్దలోటు వారి కుటుంబానికి టియస్ యుటియఫ్ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

## ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులు చింతల పిచ్చిరెడ్డి మృతి

ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యమ వ్యవస్థాపకుల్లో ఒకరైన చింతల పిచ్చిరెడ్డి (74) ఆగస్టు 8న ఆకస్మిక మృతి చెందారు. ప్రస్తుతం యాదాద్రి జిల్లా మోతుకూరు మండలం జిల్లాపురం



పిచ్చిరెడ్డి స్వగ్రామం. 1975లో జరిగిన ఖాజీపేట సదస్సు తర్వాత మోతుకూరి నరహరి సహకారంతో పిచ్చిరెడ్డి అప్పటి మోతుకూరు సమితిలో యుటిఎఫ్‌ను స్థాపించుటలో విశ్లేషకృషి చేశారు. 2004లో ఉద్యోగ విరమణ చేసేదాకా సంఘ క్రియాశీల నిర్మాణంలో ప్రధాన భాగస్వామి అయినారు. పిచ్చిరెడ్డి యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యదర్శిగా, 'యునైటెడ్ టీచర్స్ హౌజింగ్ సొసైటీ'కి ఉపాధ్యక్షులుగా పనిచేశారు. మోతుకూరులో యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయ నిర్మాణానికి ఆయన కృషి చేశారు. 1991-93లో అక్షరాస్యతా ఉద్యమం "చదువు-వెలుగు" నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్‌గా ఆన్ డ్యూటీ సౌకర్యం ఉన్న సమయంలో కూడ వీలు కల్పించుకొని పాఠశాల విధులకు హాజరై ఆదర్శ ఉపాధ్యాయుడుగా నిలిచారు. గ్రామ అభివృద్ధికోసం యువకుల వెన్నుతట్టి నడిపించేవారు. పిచ్చి రెడ్డిగారి తండ్రి లక్ష్మారెడ్డి 1955 ప్రాంతంలోనే తన కుమార్తెకు 'దండల పెండ్లి' జరిపించిన అభ్యుదయ కాముకుడు. పిచ్చిరెడ్డికి భార్య, కుమారులు, కుమార్తె ఉన్నారు. టియస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నది.

## సుందరయ్యగారికి నివాళి

వరంగల్ జిల్లా యుటిఎఫ్ మొదటి తరం నాయకులలో ఒకరైనా సుందరయ్య వరంగల్ జిల్లా మందపెల్లి



సుందరయ్య పెంచికలపేటలో 1941 అక్టోబర్ 23న జన్మించారు. 1975 లో కాజీపేటలో జరిగిన సదస్సు నుండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో యుటిఎఫ్ నిర్మాణంలో చురుకుగా పాల్గొన్నారు. నర్సంపేట సమితి యుటిఎఫ్ ప్రధానకార్యదర్శిగా, జిల్లా ప్రధానకార్యదర్శిగా సేవలందించారు. మండలస్థాయిలో సైకిల్ పై తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించేవారు. నిబద్ధత కలిగిన కార్యకర్తగా పనిచేశారు. పదవీవిరమణ పొందిన తర్వాత పెన్షనర్ల సంఘంలో కూడా చురుకుగా పాల్గొన్నారు. వీరు ఆగస్టు 18న మృతి చెందారు. వీరి మరణం పట్ల టియస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రకటించింది.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**Department of School Education & Literacy**
**Ministry of Education**
**Government of India**

**Anita Karwal, IAS**
**Secretary**

D.O. No.210820/Secy(SE&I)/2 Dated:21 08 2020

Dear School Education Secretary

The Department of School Education and Literacy has decided to call for suggestions from school teachers and Principals from all over the country on how to take the implementation process of the National Education Policy, 2020 forward.

To simplify the process for the teachers, the suggestions are being called on each theme of the NEP related to school education (List attached), through a question answer process. The questions are framed in such a manner that teachers can relate to them from their experience as teachers and classroom transactions. Each question also gives reference to the paragraph of NEP to which refers to, to enable the teacher to read the same for better understanding of the policy, before uploading suggestions.

All suggestions received shall be examined by a team of experts from NCERT. Though suggestions are being called in a limited words format, however, for gathering further information, if required, teachers whose suggestions are found useful for incorporating in National Curriculum framework or in the Implementation Plan, shall be individually contacted.

Teachers and Principals can go to the link http:// innovateindia. mygovin/nep2020 and register their details first. After that, they may browse through the chapter wise questions, and give suggestions on as many areas as they deem fit. We hope that teachers will give suggestions based on their own experiences and learnings. This will add value and richness to this whole exercise.

States/UTs are requested to disseminate this widely amongst all teachers in the state - whether belonging to government schools, private schools, or affiliated to different secondary school boards. States/UTs may hold video conferences on priority, send to teachers WhatsApp groups being maintained at various levels, or use the route of SCERTs/DIETs/DEOs/BRCs/CRCs, etc. for ensuring wide dissemination of this process.

The dates for uploading suggestions by teachers are 24" August to 31* August. We look forward to wide participation from your State/ UT.

**Yours sincercly,**
**Sd/-**
**(Anita Karwat)**
**Director, NCERT**

***

**GOVERNMENT OF TELANGANA**
**SCHOOL EDUCATION (PROG.II) DEPARTMENT**

Memo. No.3552/SE.Prog.II/A1/2020 Dated 24.08.2020 .

Sub: School Education Dept- COVID-19 pandemic- Academic Year, 2020-21 -Commencement of online classes in schools-Instructions- Reg.

Ref: 1. G.O.Ms.No.93, General Administration Department, dated 30.06.2020.
2. G.O.Ms.No.99, General Administration Department, dated 31.07.2020.

* * *

In the references 1st & 2nd cited, Government issued orders for extension of lockdown in containment zones till 31st August, 2020 alongwith guidelines to be followed to re-open prohibited activities in a phased manner in areas outside containment zones. The guidelines, inter alia, state that the schools, colleges, educational and coaching institutions will remain closed till 31st August,2020.

2. In the Meeting of Council of Ministers held on 05.08.2020, the Council of Ministers have approved for a) commencement of admissions and b) approved for starting of Distance education & e-learning for school education.

3. Government, after careful examination, hereby permit as part of e-learning and distance education, online classes on various digital/TV/T-SAT platforms from 1* September,2020 in all schools. All teachers shall attend schools regularly from 27.08.2020 onwards and shall prepare e-content,
lesson plans etc. With regard to reopening of schools and commencement of regular classes, separate instructions will be issued as per Government of India guidelines. Until then, all schools etc., shall remain physically closed for students.

4. The Director of School Education, Telangana, Hyderabad is requested to follow alternative calendar prepared by SCERT and to issue detailed operational guidelines in this regard.

**CHITRA RAMCHANDRAN**
**SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT**

***

**GUIDELINES FOR ONLINE CLASSES ON VARIOUS DIGITAL PLATFORMS TO ALL SCHOOLS**
**(As per Government of Telangana, School Education (Prog.IT)**
**Department Memo. No. 3552/SE.Prog.II/A1/2020, Dt.24-08-2020)**

**1. General Instructions:**

* All Government, Aided and Private Un-Aided Schools in the state shall follow 'PRAGYATA -Guidelines for Digital Education, of the National Council for Educational Research and Training (NCERT), Government of India, as relevant to the model of digital education adopted, while conforming to the following prescribed format and hours of

e-learning.

| Classes | Online / Digital Learning | Maximum screen time per day |
|---|---|---|
| Kindergarten, Nursery, Play School, Pre-School | Only 45 minutes per day: not more than 3 days in a week, in the presence of parent / adult supervisor. | 45 minutes |
| Classes 1 to 12 | Follow Alternative Academic Calendar of SCERT | |
| 1 to 5 | Not more than two sessions of 30-45 minutes each per day; not more than 5 days in a week; preferably in the presence of parent / adult supervisor | 1.5 hour |
| 6 to 8 | Not more than three sessions of 30-45 minutes each per day not more than 5 days in a week | 2 Hours |
| 9 to 12 | Not more than four sessions of 30-45 minutes per day; not more than 5 days in a week. | 3 Hours |

* The Telugu version of PRAGYATA - Guidelines issued by Government of India, is available on the SCERT Website http://www.scert.telangana.gov.in

**2. Specific Instructions:**

The following specific instructions are issued to delineate the roles of the various stake holders in Government and Government Aided schools, to follow the Alternate Academic Calendar prepared by SCERT, and to implement online / digital education as indicated against the roles of the following stakeholders:

**2.1 Role of Head Masters (HMs) and Teachers:**

* All the Head Masters and Staff shall attend school, daily, from 27" August, 2020 onwards duly following the COVID-19 Protocol.

* At the village level, with particular focus on backward areas, the HMs and Teachers shall plan, depending on_ local conditions, to reach out to all students, using various platforms and modes of e-learning, through existing communication networks.

* All students shall be categorised the following basis and student specific transactional plans shall be prepared to reach out to ALL students.

I. Students having access to T-SAT/ Doordarshan Channels.
II. Students with access to smartphones / mobiles / laptops / computers, with or without internet connection.
III. Students who do not have access to T-SAT / Doordarshan channel or smartphones / mobiles / laptops / computers.

* In case of students who do not have access to television, HMs may take the support of Gram Panchayat or any other local government institution, or also the support of the students who have access to television, and pair students and resources, duly following COVID-19 norms.

* HMs and teachers can identify locally available educated youth and avail their services if they come forward voluntarily.

* Head Masters shall ensure that Text Books and worksheets reach all students. Worksheets are based on Alternative Academic Calendar developed by SCERT and they have been developed for all classes in all the subjects for two levels:

**Level 1** - Based on the Learning Outcomes of preceding classes (remedial).

**Level 2** - Worksheets are based on the Learning Outcomes of the new class (2020-21) syllabus.

From the fifth week schools / teachers shall prepare worksheets at their level and make them available to students.

* Steps shall be taken for school readiness, in coordination with Grampanchayats (cleanliness and sanitation, maintenance of toilets and drinking water facilities etc.,)

**2.2 Teacher preparedness:**

* Teachers shall assess the infrastructure facilities for digital education available with the students of their respective classes and prepare, a resource mapping plan and an appropriate outreach plan, for different categories of students, as detailed at 2.1 above.

* Communicate the schedule pertaining to the classes to be transmitted through T-SAT/ Doordarshan, to the parents and students, well in advance, to ensure optimal utilisation.

* Ensure that students work on the corresponding worksheets, after every class.

* Connect to students through various interactive modes, (social media, telephone etc,) and be available to clarify their doubts on the lessons taught.

* Assign Homework to students, in the form of outcome oriented, activities, assignments and projects.

**2.3 Role of School:**

* Every teacher shall prepare his or her own plan of outreach and appropriate teaching resources, which the Head Master shall consolidate, to make a school plan. The entire programme shall be monitored by the Head Master, to ensure no student is left out.

**2.4 Role of Parents:**

* Alert and motivate their children to watch the lessons telecast for their respective classes, on T-SAT/ Doordarshan, as per schedule.

* In case of students using smartphones / computers with internet, relevant cyber safety precautions shall be ensured.

* Presence of parents / guardian is to be ensured whenever required since parents are important stakeholders. Proper sitting posture also shall be ensured.

**2.5 Role of District Educational Officers (DEQs):**

* The DEQs shall contact concerned cable operators to provide transmission without any interruption and also the Direct To Home (DTH) service providers and ensure that they provide T-SAT/ Doordarshan connectivity, wherever such access is still not available.

* DEQs/Mandal Educational Officers (MEOs) should ensure that transmission of lessons shall continue unhindered, by coordinating with the local operators, as well as TRANSCO authorities, for uninterrupted power supply. In case any interruption is noticed, they shall resolve it immediately, by coordinating with the respective agencies.

* Steps shall be taken to ensure that the worksheets developed for four weeks by SCERT, reach every student who does not have access to any mode of e-learning. Continuous personal monitoring shall also be ensured in such cases.

* From the fifth week Schools / teachers shall prepare worksheets at their level and make them available to students. DEOs shall issue guidelines and provide necessary

support.
* Weekly review shall be conducted by MEOs and remedial action taken wherever found necessary.
* The DEQs_ shall monitor the work of all stakeholders concerned, regularly.

**2.6 Schedule for conduct of classes through T-SAT/ Doordarshan:**

* The following is the basic schedule for transmission of lessons for classes ITI to X through T-SAT/Doordarshan.

| Sl.No. | Classes | Screen time | Commencement |
|---|---|---|---|
| 1. | III to V | 1 ½ Hours /day | **1st September, 2020** |
| 2. | VI to VIII | 2 Hours/day | **1st September, 2020** |
| 3. | IX to X | 3 Hours / Day | **1st September, 2020** |

* Detailed, day wise schedule, with topics to be covered each day, will be issued periodically.

**2.7 Admissions:**

* The process of Admissions for classes I to VI can be started for the Academic Year, 2020-21.
* During admissions, care shall be taken to follow Covid-19 related norms of hygiene and physical distancing.
* It shall be ensured that all students who have completed previous classes i.e., 1% to 9°, are promoted to the next higher class, as already decided by government and continuity of study shall also be ensured.
* Children need not attend school physically, for the process of admission.
* Qut-of-school children shall be identified and steps taken for their admission into their age-appropriate classes.
* Special efforts shall be made to identify and admit children of migrant labour and ensure their continued access to learning.
* Children With Special Needs (CWSN) shall also be identified and enrolled in schools.
* All Admissions shall be registered in 'Child Info application' in the Samagra Shiksha Website from time to time.

**DIRECTOR, SCHOOL EDUCATION**

* **

**PROCEEDINGS OF THE DIRECTOR, STATE COUNCIL EDUCATIONAL RESEARCH AND TRAINING, TELANGANA, HYDERABAD.**

Re. No. 146/LD/SCERT/2019 Dated: 26.08-2020

Sub: SCERT, Telangana — English Language Enrichment Course (Online) for Teachers of Government Schools in the state of Telangana in collaboration with Azim Premji University (APU) — Conduct of ELEC batch IV exclusive online course- permission to treat the absence of the coordinators, mentors and mentees in the course as on duty at school - Request — Reg.

Ref: 1. Note approval dated 07-08-2020.
2. Govt. Memo No.6705/SE-Progs.II/A 1/2019, dated: 19-10-2019
3. Press release on 11-06-2020.

***

All the District Educational Officers in the state are here by informed that in accordance with the orders of the Government at the reference 2 above. English Language Enrichment Course (ELEC) (Online), level 1 was launched.

The ELEC Level 1 phase — IV has been initiated from 24"' August 2020 with 1170 mentees, 90 mentors and 16 coordinators from 33 districts. These participants will attend the webinars in different sessions on the following dates in the 9 weeks scheduled programme and this course will be completed by 23-10-2020.

| Name of the activity | Face to Face training Webinars Dates | No. of Days |
|---|---|---|
| ELEC-IV | 24-08-2020 to 28-08-2020 | 5 days |
| | 07-09-2020<br>14-09-2020<br>21-09-2020<br>28-09-2020<br>05-10-2020<br>12-10-2020 | 6 days (weekly one day) |
| | 19-10-2020 to 23-10-2020 | 5 days |

Therefore permission may be accorded for the coordinators, mentors and mentees, shown in the annexures to attend the online virtual webinars on the above said dates and treat their absence at their schools as on duty.

**DIRECTOR**
**SCERT, Telangana**

***

**PROCEEDINGS OF THE STATE PROJECT DIRECTOR, SAMAGRA SHIKSHA, TELANGANA STATE, HYDERABAD**

**Present: Smt. A. Sridevasena, IAS,**

Proc. Rc. No, 1629/TSS/T6/Pdg/2020-1 Dated: 26.08.2020

Sub: Samagra Shiksha, Telangana State, Hyderabad - NEP 2020 - Organizing on Online Competition for Teachers on "Preparation of communication material" on relating to NEP 2020 themes - Reg.

Ref: D.O. Ltr. Rc. No. 210820/Secy(SE&L)/3, dated: 21.08.2020 of Secretary, Dept of SE&L, MHRD, Shastri Bhavan, GOI, New Delhi.

***

. All the District Educational Officers and Ex-officio Project Officers of Samagra Shiksha in the State are informed that Ministry of Education, Govt. of India, New Delhi in partnership -with "MyGov" is organizing an online competition for teachers on "preparation of communication material" relating to National Education Policy - 2020 (NEP 2020). The participating teachers from States will have to prepare communication material on different themes of NEP 2020 related to School Education.

A copy of the above D.O letter is communicated to all the DEOs in the State with a request to issue necessary instructions to all the MEOs and all the Head Master of schools all managements under their jurisdiction and encourage the participation of more number of teachers in the competition. They are also requested to give wide publicity among the schools / teachers about the event and
see that more number of teachers participates in the competition.

At district level, the DEOs are requested to nominate one Gazzeted Officer as Nodal Officer for this purpose.

The DEOs are also requested to constitute a selection committee for assessing the entries received at district level. After assessment the top 10 best entries may be submitted to this office by 20" October, 2020

This has got the approval of the State Project Director, TSS, Hyderabad.

**Sd/-PV Sriharl**
**For State Project Director, TSS.**

****

**PROCEEDINGS OF THE DIRECTOR SCHOOL EDUCATION**
**EX-OFFICIO STATE PROJECT DIRECTOR: SAMAGRA SHIKSHA, TELANGANA, HYDERABAD**
**Present: Smt. A. Sridevasena, I.A.S**

Rc.No. 1540/SS/T6/2020. Dt: 26-08-2020

Sub:- TSS -Transmission of T-SAT channels by Local Cable Operators certain instructions- issued-Reg.

Read:- 1. Govt. Memo. No. 3552/SE.Prog.II/A 1/2020 dt 24-08-2020

2. DSE Pr. Re. No. 100/Genl/2020 dt. 24-08-2020 | |

***

All the DEOs in the state are informed that Govt. in the references read above, have issued instructions for online classes in schools during the Academic year 2020-21 on various digital / TV / T-SAT Platforms from 01-09-2020 in all schools and requested to follow alternative calendar prepared by SCERT.

Further it has come to the notice of the undersigned that the Digital Lessons for School Children through T-SAT Channels (Nipuna & Vidya) and DD Yadagiri channels are not being transmitted by some Local Cable Operators.

Therefore, all the DEQOs in the state are requested to meet the District Collectors immediately for issue of instructions to the Local Cable Operators in the district for compulsory transmission of TSAT Channels and DD Yadagiri channels, so that the students can watch the digital lessons at their home.

This should be treated as TOP PRIORITY and report compliance in the -matter.

**Sd/- Smt. A. Sridevasena, I.A.S**
**Director, School Education**
**& Ex Officio State Project Director**

****

**PROCEEEDINGS OF THE STATE PROJECT DIRECTOR, SAMAGRA SHIKSHA, TELANGANA, HYDERABAD**
**Present: Smt.Sridevasena, I.A.S.,**
**Proc.Rc.No.Spl/Ruralsanitation/Plg/T7/TSS/2020**
**Dt.28.08.2020**

Sub:- TSS, Hyderabad-Rural sanitation in Public Institutions-Certain instructions -Sanita tion in schools - Issued - Reg.

Ref:- Memo No.2026/CPR&RE/C 3/2020, dt.21.08.2020 of the Commissioner, PR&RE, Urdu Hall Lane, Himayathnagar, Hyderabad-29.

**@@@@**

A copy of the reference cited is sent herewith to the District Educational Officers in the State. They are informed that the Commissioner, Panchayath Raj and Rural Employment, Hyderabad has stated that as per Telangana Panchayath Raj Act 2018, the Panchayath Secretaries shall maintain sanitation and cleanliness of the school premises and toilets. He has requested the District Panchayath Officers to issue instructions to the Panchayath Secretaries for cleaning of school premises and toilets every day.

Therefore, all the District Educational Officers in the state are requested to issue instructions to Mandal Educational Officers/Headmasters of the schools to co-ordinate with the concerned Panchayath Secretaries in the Grama Panchayaths to maintain sanitation and cleanliness of the school premises and toilets.

**Sd/- P.V.Srihari**
**For State Project Director,**
**Samagra Shiksha, Telangana**

***

**GOVERNMENT OF TELANGANA**
**ABSTRACT**

School Education – Mid Day Meal Programme – Revision of Cooking Cost w.e.f. 01.04.2020 – Further Orders – Issued.

**SCHOOL EDUCATION (PROG.II) DEPARTMENT**

G.O.Rt.No. 75 Dated: 29-08-2020

Read the following:-

1 G.O.Rt.No.8, School Education (Prog. II) Dept, dated 28.01.2020.

2 From the Director(MDM), Govt.of India, MHRD, Dept of School Education & Literacy (MDM Division), ShastriBhavan, New Delhi, F.No.1-2/2018-Desk (MDM), dated 14.04.2020.

3. From the Commissioner of School Education, Telangana, Hyderabad, Lr.Rc.No. 01/MDM/2020, dated 12.05.2020 & 30.07.2020

****

O R D E R:-

Government of India vide letter 2nd read above increased cooking cost @ 10.99% over and above the existing cooking cost during 2020-21 for Primary and Upper Primary classes under National Programme of Mid Day Meal in Schools (NP-MDMS), as indicated below

| Stage | Revised Cooking cost per child per day | Non-NER States & UTs with Legislature (Except J & K) (60:40) | | NER states, UT with legislature (J&K) and 2 Himalayan States (90:10) | | UTs without legislature (100%) |
|---|---|---|---|---|---|---|
| | | Centre | State | Centre | State | Centre |
| Primary | Rs. 4.97 | Rs. 2.98 | Rs. 1.99 | Rs. 4.47 | Rs. 0.50 | Rs. 4.97 |
| Upper Primary | Rs. 7.45 | Rs. 4.47 | Rs. 2.98 | Rs. 6.70 | Rs. 0.75 | Rs. 7.45 |

2. In the reference read above, the Commissioner of School Education, Telangana, Hyderabad requested the Government to issue orders for enhancement of cooking cost under National Programme of Mid Day Meal for Primary schools from Rs.4.48/- to Rs.4.97/- (excluding egg cost) and for Upper Primary schools from Rs. 6.71/- to Rs. 7.45/- (excluding egg cost) and for Classes IX & X from Rs.6.71/- to Rs.7.45/- on par with Upper Primary sections + Rs.2/- (Cost of egg per day) w.e.f. 01.04.2020, as per Govt. of India norms.

3. After careful examination of the proposal, Government hereby enhance the Cooking Cost under National Programme of Mid Day Meal w.e.f. 01.04.2020 as per Government of India norms, as indicated below:-

(a) for Primary Schools from Rs.4.48/- to Rs.4.97/- (excluding egg cost)

(b) for Upper Primary schools from Rs.6.71/- to Rs.7.45/- (excluding egg cost) and

(c) for Classes IX & X from Rs.6.71/- to Rs.7.45/- on par with Upper Primary sections + Rs.2/- (cost of egg per day).

4. This order issues with the concurrence of the Finance (EBS.IV) Department vide their U.O.No.2966-F/54/A1/EB.IV/S.E/2020, dt. 06.07.2020.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)**

**CHITRA RAMCHANDRAN**
**SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT**

***

**GOVERNMENT OF TELANGANA**
**ABSTRACT**

COVID 19 - Disaster Management Act, 2005 - Unlock 4 - Orders - Issued

**GENERAL ADMINISTRATION DEPARTMENT**

G.O.Ms.No.120 Dated:31.08.2020

Read the following

1. G.O.Ms.No.99, General Administration Department, Dt:31.07.2020.
2. From the Ministry of Home Affairs, Govt. of India, New Delhi, Order No.40-3/2020-DM-I(A), dt:29.08.2020.

****

ORDER

In reference 1% read above orders were issued extending the lockdown till 31* August, 2020 alongwith re-opening of activities in a calibrated manner in areas outside containment zones.

2. In reference 2" read above, the MHA has issued orders on guidelines regarding Unlock-4 and Lockdown in containment zones till 30° September, 2020 alongwith re-opening of activities in a calibrated manner in areas outside containment zones.

3. With a view to reopen prohibited activities in a phased manner in areas outside containment zones and to consolidate the measures related to lockdown in the State, the following guidelines are hereby issued in line with those issued by MHA in reference 2™ read above.

4. The activities below shall remain prohibited throughout the State: i. Schools, colleges, educational and coaching institutions.

ii. | Cinema halls, swimming pools, entertainment parks, theatres and similar places.

5. In areas outside containment zones, all activities permitted prior to introduction of lockdown measures will be allowed except those in para (4) above. However, the following activities shall be allowed to function with the stipulation of following Standard Operating Procedures (SOPs) as prescribed by Government from time to time.

(i) (a) Online / distance learning shall continue to be permitted and shall be encouraged.

(b) A maximum of 50% of teaching and non-teaching staff are permitted to be called to the schools at a time for online teaching / tele-counselling and related work, in areas outside the Containment Zones only, with effect from 21% September, 2020.

(c) Students of classes 9 to 12 are permitted to visit their schools, in areas outside the Containment Zones only, on voluntary basis, for taking guidance from their teachers. This will be subject to written consent of their parents / guardians and will be permitted with effect from 21% September, 2020.

(d) Skill or Entrepreneurship training will be permitted in Industrial Training Institutes (ITIs), Short term training centers registered with State Skill Development Missions or other Ministries of State Governments. These will be permitted with effect from 21% September, 2020.

(e) Higher Education Institutions only for research scholars (Ph.D) and post- graduate students of technical and professional programmes requiring laboratory / experimental works.

(ii) Social / academic / sports / entertainment / cultural / religious / political functions and other congregations with a ceiling of 100 persons and by following health protocol, will be permitted with effect from 21% September, 2020, with mandatory wearing of face masks, social distancing, provision for thermal scanning and hand wash or sanitizer. However, marriage related gatherings shall be permitted with a maximum of 50 participants. Funeral/last rites related gatherings with number of persons
not exceeding 20 will continue to be allowed upto 20" September, 2020 and from 21% September, 2020 the ceiling of 100 persons will apply.

(iii) Open air theatres will be permitted to open with effect from 21%* September, 2020.

(iv) Metro Rail is permitted to operate from 7‘ September, 2020 in a graded manner.

6. Bars and Clubs shall remain closed and separate orders will be issued for their opening.

7. Persons above the age of 65 years, persons with co-morbidities, pregnant women, and children below the age of 10 years are advised to stay at home, except for essential and health purposes.

8. In respect of Containment Zones, strict lockdown shall be in force till 30th September, 2020. Only essential activities shall be permitted. There shall be strict perimeter control to ensure that there is no movement of people in or out of these zones, except for medical emergencies and for maintaining supply of essential goods and services. In the Containment Zones, there shall be intensive contact tracing,house to house surveillance, and other clinical interventions, as required. Buffer Zones shall be identified outside the Containment Zones, where new cases are more likely to occur. Within the buffer zones, restrictions as considered necessary may be put in place by the District authorities.

9. In exercise of powers conferred under the Disaster Management Act 2005, the undersigned, in his capacity as Chairperson, State Executive Committee hereby issues directions to all Departments of Government of Telangana, Collectors & District Magistrates and Commissioners / Superintendents of Police in the State to strictly implement the above orders with immediate effect till 30°" September 2020.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)**

**SOMESH KUMAR**
**CHIEF SECRETARY TO GOVERNMENT**

***

# స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవ పతాక ఆవిష్కరణలు



రాష్ట్ర కేంద్ర టిఎస్‌యుటిఎఫ్ కార్యాలయం, హైదరాబాద్




నల్లగొండ



సూర్యాపేట



ఖమ్మం



మహబూబ్‌నగర్



సిద్దిపేట



వనపర్తి




వరంగల్ అర్బన్




జోగులాంబ గద్వాల



మంచిర్యాల



ఉద్యోగ విరమణ రోజున టిఎస్‌యుటిఎఫ్ ఆన్‌లైన్ సభ్యత్వం స్వీకరిస్తున్న సీనియర్ నాయకులు జి.రాజశేఖర్, జిహెచ్ఎం, జెడ్పిహెచ్ఎస్, తనికెళ్ళ, కొణిజర్ల మం॥, ఖమ్మం జిల్లా.



రాష్ట్ర కార్యదర్శి ఎం.ఆంజనేయులు పదవీ విరమణ- జెడ్పీహెచ్ఎస్ కాప్ర



గారపాటి విజయభారతి, ఎస్‌జిటి, ఎంపియుపిఎస్ రాగుండ్ల తాండ, నల్లగొండ జిల్లా. పదవీ విరమణ విరాళం రూ.1,000/-


కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉపాధ్యాయుల హాజరుపై ఉత్తర్వులకై విద్యాశాఖా మంత్రికి యుఎస్‌పిసి & జాక్టో ప్రాతినిధ్యం


టిఎస్‌యుటిఎఫ్ ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి



జాతీయ విద్యావిధానంపై టిఎస్‌యుటిఎఫ్ వర్చ్యువల్ రౌండ్ టేబుల్


ఆన్‌లైన్ బోధనపై ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖాముఖి - మిర్యాలగూడ


"పెన్షన్ విద్రోహదినం" బహిరంగ సభ వేదిక వద్ద ఐక్యవేదిక నాయకత్వం


పెన్షన్ విద్రోహ దినం నిరసన - హైదరాబాద్

## పెన్షన్ విద్రోహ దినం నిరసనలు - మెమోరాండంల సమర్పణ



రంగారెడ్డి జిల్లా


సిద్దిపేట


సూర్యాపేట


యాదాద్రి భువనగిరి


పెద్దపల్లి


ములుగు

Printed & Published by Chava Ravi on behalf of Telangana State United Teachers' Federation and Printed at Navatelangana Printers Pvt Ltd, Hyderabad and Published from H.No. 1-2-288/8, Chennupati Bhavan, Gaganmahal Road No.7, Domalguda, Hyderabad -29. Editor : Papannagari Manik Reddy

To, ____________________

____________________

____________________